www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
దినపత్రిక
ప్రజల గొంతుక...


ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 15 సంచిక : 128 సోమవారం, ఫిబ్రవరి 02, 2026 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad





- సంపన్నుల కోసం హైస్పీడ్ సంస్కరణలు నిస్సారంగా..నిస్తేజంగా కేంద్ర బడ్జెట్
- రూ.53,47,315 కోట్లతో ప్రతిపాదన
- నిరుత్సాహపర్చిన నిర్మలమ్మ పద్దు
- వేతనజీవులకు దక్కని ఊరట
- వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, ఉపాధి సహా కీలక రంగాలన్నింటికీ నిధుల కోత

# సామాన్యులకు సున్నా

నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మరోసారి సామాన్యులను వంచించింది. ఒకదాని తరువాత ఒకటిగా చోటుచేసుకుంటున్న అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలంటూ ఆర్థిక సర్వే చేసిన హెచ్చరికలను సైతం బేఖాతరు చేసింది. కొద్దిమంది శత కోటీశ్వరుల కోసం యావత్తు దేశ ప్రయోజనాలను బలిపెట్టే ఉదారవాద ఆర్థిక సంస్కరణలను కొనసాగించింది. వరుసగా తొమ్మిదవసారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తన ప్రసంగంలో ఘనంగా చెప్పిన 'సంస్కరణల ఎక్స్‌ప్రెస్' నిర్దాక్షిణ్యంగా సగటుజీవి పైనుండి దూసుకెళ్ళింది. ఫలితం రూ.53,47,315 కోట్ల బడ్జెట్ సామాన్యులకు 'సున్నా' చుట్టింది. కార్పొరేట్లకు, శత కోటీశ్వరులకు రాయితీలు, వరాల వర్షం కురిపించినప్పుడు గుర్తురాని ఆర్థిక క్రమశిక్షణ కార్మికులకు, రైతులకు, వ్యవసాయ కూలీలకు, మధ్య తరగతి ప్రజానీకానికి, వెరసి దేశంలోని అసంఖ్యాక ప్రజానీకానికి ప్రయోజనాలు సమకూర్చాల్సి వచ్చినప్పుడు గుర్తుకు రావడం విచిత్రం! ఫలితంగా సామాన్యుడు కేంద్రంగా ఉన్న అన్ని రంగాల పథకాల్లోనూ ఆర్థిక కోతలు పడ్డాయి. చివరికి, మహిళా సంక్షేమం, అభివృద్ధి కోసం కేటాయించే 'జెండర్ బడ్జెట్'కూ నిధుల కోత పెట్టడం మోడీ సర్కారు తీరుకు నిదర్శనం. దీంతో రానున్న రోజుల్లోనూ నిరుద్యోగం, అధికధరలు, జీవన వ్యయాలు పెరగడం, ఉపాధి కోత వంటి కష్టాలు తప్పవన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి. అలాగే తెలంగాణ రాష్ట్రానికి మళ్లీ నిరాశ తప్పలేదు. ఎన్నిమార్లు కేంద్రమంత్రులు, ప్రధానిని కలిసి ప్రాజెక్టులు ఇవ్వాలని ప్రాధేయపడి, విజ్ఞప్తులు చేసినా ఉపయోగం లేకుండా పోయింది.

2లో

## స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబుకు ఇడి క్లీన్‌చిట్



**అమరావతి , ఫిబ్రవరి 01:** స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఎపి సిఎం చంద్రబాబుకి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) క్లీన్ చిట్ ఇచ్చింది. రెండు రోజుల కిందట విశాఖపట్నంలోని పిఎంఎల్ఎ ప్రత్యేక కోర్టులో దాఖలు చేసిన సప్లిమెంటరీ చార్జిషీటులో నిధుల మళ్లింపు, నేరపూరిత కార్యకలాపాల్లో చంద్రబాబు ప్రమేయం ఉన్నట్లు ఎటువంటి ఆధారాలు లభించలేదని ఇడి స్పష్టంగా పేర్కొంది. ఇడి దర్యాప్తులో భాగంగా మిగతా2లో...

## రాష్ట్రపతి భవన్‌లో అమృత్ ఉద్యాన్..

● ఈ నెల 3 నుంచి ప్రజలకు అందుబాటులో...

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 01:** ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్.. ప్రకృతి అందానికి కూడా పేరెన్నికగన్నది. ముఖ్యంగా ఇక్కడి మొఘల్ గార్డెన్స్, అందులోని పూల మొక్కలు, వాటి పూలు.. ఎంతగానో ఆకట్టుకుంటాయి. అయితే, అంత అందమైన ఇక్కడి ప్రకృతిని ఎప్పుడు పడితే అప్పుడు చూసేయడం కుదరదు. కానీ, ప్రతి ఏడాది కొంతకాలం పాటు సాధారణ ప్రజలకు సందర్శనకు అనుమతిస్తారు. ఈ ఏడాది కూడా అమృత్ ఉద్యాన్ పేరుతో సందర్శనకు అనుమతించనున్నారు. ఈ నెల 3 మంగళవారం నుంచి మార్చి 31 వరకు సందర్శకుల్ని గార్డెన్



లోపలికి అనుమతిస్తారు. ఢిల్లీలో కాలుష్యం ఎక్కువనే సంగతి తెలిసిందే. ఎప్పుడూ కాలుష్యంతో ఇబ్బందిపడే ప్రజలు.. రాష్ట్రపతి భవన్లో ఉన్న మొఘల్ గార్డెన్ పచ్చదనాన్ని, ప్రకృతిని చూసి పరవశించవచ్చు. మిగతా2లో...



## అంబటిపై దాడి.. ఏపీ హైకోర్టు సీరియస్

**అమరావతి ఫిబ్రవరి 01:** వైసీపీ మాజీ మంత్రి అంబటి రాంబాబుపై టీడీపీ నాయకుల దాడి పట్ల ఏపీ హైకోర్టు సీరియస్ అయ్యింది . అంబటి రాంబాబు భార్య విజయలక్ష్మి హైకోర్టులో వేసిన హౌస్ మోషన్ పిటిషన్‌ను కోర్టు విచారించింది. శాంతి భద్రతలు అదుపులోకి మిగతా2లో...

## కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణపై చిన్నచూపు: డిప్యూటీ సీఎం భట్టి



**హైదరాబాద్ ఫిబ్రవరి 01:** ఎలక్ట్రానిక్స్ అంటే హైదరాబాద్.. అయినా నగరాన్ని విస్మరించారని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. కేంద్ర బడ్జెట్‌పై ఆయన మీడియాతో మాట్లాడారు. " ఫార్మా రంగానికి హైదరాబాద్ ప్రసిద్ధి. కొవిడ్ సమయంలో కీలక ఔషధాలను ప్రపంచవ్యాప్తంగా హైదరాబాద్ ఎగుమతి చేసింది. ఆడియో, వీడియో, గేమింగ్, మిగతా2లో...



## 12వ బడ్జెట్‌లోనూ తెలంగాణకు గుండు సున్నానే...

8 మంది బీజేపీ ఎంపీలను గెలిపించినా..

తెలంగాణకు తీరని అన్యాయం: కల్వకుంట్ల కవిత

**హైదరాబాద్ ఫిబ్రవరి 01:** కేంద్రంలోని బీజేపీ సర్కారుతో తెలంగాణకు గుండు సున్నానే దక్కిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆదివారం కేంద్ర బడ్జెట్‌పై ఎక్స్ వేదికలో స్పందించారు. పన్నెండేండ్లుగా తెలంగాణను మోసం చేయటం బీజేపీకి అలవాటుగా మారిందని పేర్కొన్నారు. కో-ఆపరేటివ్ ఫెడరలిజం మిగతా2లో...

## సుప్రీం అంటే మీరేనా?

- మీ ఆదేశాలతోనే ఫోన్ ట్యాపింగ్ జరిగిందా?
- నందినగర్‌లోని నివాసంలో కేసీఆర్‌ను నాలుగున్నర గంటలపాటు విచారించిన సిట్
- ప్రశ్నలు సంధించిన ఆరుగురు అధికారులు
- సిట్ సేకరించిన ఆధారాలతో ప్రశ్నలు.. ఎదురు ప్రశ్నించిన కేసీఆర్
- విచారణ సమయంలో ఇంటిబయట ఉద్రిక్తత, కార్యకర్తల నిరసనలు



**హైదరాబాద్ ఫిబ్రవరి 01:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్‌ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావును సిట్ అధికారులు విచారించారు. ఆదివారం హైదరాబాద్‌లోని నందినగర్‌లో తన సొంత నివాసంలో ఆయన్ను నాలుగున్నర గంటల పాటు ప్రశ్నించారు. ఈ సమయంలో ఇంటి బయట వేలాది మంది కార్యకర్తల నిరసనలు, మిగతా2లో...



## ఏపీలో మాజీ మంత్రి జోగి రమేశ్ ఇంటిపై దాడి

**హైదరాబాద్ ఫిబ్రవరి 01:** ఏపీలోని ఇబ్రహీంపట్నంలో ఉద్రిక్తత చోటుచేసుకున్నది. అంబటి రాంబాబు ఇంటిపై దాడి మరువకముందే తాజాగా ఇబ్రహీంపట్నంలో జోగి రమేశ్ ఇంటిపై దాడికి ప్రయత్నించారు. మిగతా2లో...

## రాష్ట్రంలో కుప్పకూలిన శాంతిభద్రతలు : వైఎస్ జగన్ మండిపాటు



**అమరావతి ఫిబ్రవరి 01:** ఏపీలో శాంతి భద్రతలు కుప్పకూలయ్యాయని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మండిపడ్డారు. టీడీపీ మూకల దాడికి గురైన మాజీ మంత్రి విడుదల రజిని, మిగతా2లో...

## బలూచిస్థాన్‌లో దాడులు.. 125 మంది మృతి



2లో

## సిట్ అధికారులు చట్టాన్ని గౌరవించలేదు..

ప్రతి ప్రశ్నకు కేసీఆర్ కుండ బద్దలు కొట్టినట్టు బదులిచ్చారు ..!



**హైదరాబాద్ ఫిబ్రవరి 01:** బీఆర్ఎస్ అధినేత కేసీర్ సిట్ విచారణపై పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. సిట్ అధికారులు చట్టాన్ని గౌరవించలేదని, అయినా సరే కేసీఆర్‌ను మిగతా2లో...

# సామాన్యులకు సున్నా

**న్యూఢిల్లీ,మన జనప్రగతి ఫిబ్రవరి 01:** పోటీతత్వాన్ని పెంచడం ద్వారా ఆర్థికవృద్ధిని వేగవంతం చేయగలమని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ఆకాంక్షలు నెరవేర్చడం, ప్రతి కుటుంబం సమాజం, ప్రాంతం వృద్ధికి వనరులు, అవకాశాలు పొందేలా చూడటం అనే మూడు 'కర్తవ్యాలు', బాధ్యతలతో బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నట్టు చెప్పారు. ఆదివారం పార్లమెంట్‌లో 2026-27 ఆర్థిక సంవత్సర కేంద్ర బడ్జెట్ ఆమె ప్రవేశపెట్టారు. ఆమె బడ్జెట్ ప్రసంగం ప్రారంభించగానే దేశంలోని స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. సెన్సెక్స్ 1,546.84 పాయింట్లకు, నిఫ్టీ 495.20 పాయింట్ల వద్ద పతనం కావడంతో దాదాపు రూ.10 లక్షల కోట్ల మదుపరుల సంపద తుడిచిపెట్టుకుపోయింది. పన్ను రాయితీలు, ప్రామాణిక తగ్గింపు మార్పులను ఆశించిన ఆదాయపు పన్ను చెల్లింపుదారులకు ఎటువంటి ఉపశమనం లభించలేదు. సాంప్రదాయ వైద్య మౌలిక సదుపాయాల బలోపేతానికి ప్రధాన చర్యలు తీసుకుంటున్నట్టు ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఇందులో భాగంగా కొత్తగా మూడు ఆలిండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద సంస్థలు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న ఆయుష్ ఫార్మసీల అప్‌గ్రేడ్‌ను బడ్జెట్ ప్రసంగంలో ప్రతిపాదించారు. ఆయుర్వేద ఆధారిత ఆరోగ్య సంరక్షణ, ఆయుష్ వ్యవస్థ కింద సేవలు మెరుగుపర్చడం, రోగులకు మెరుగైన ఔషధాల లభ్యత వీటి లక్ష్యమని వివరించారు. వైద్యం, పర్యాటకం కోసం ఐదు కేంద్రాలను ఏర్పాటు చేయడంలో రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం మద్దతు ఇస్తుందని తెలిపారు. ప్రపంచ సాంప్రదాయ ఆరోగ్య సంరక్షణ వ్యవస్థల్లో భారతదేశ పాత్రను బలోపేతం చేయడానికి గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో డబ్ల్యూహెచ్‌వో గ్లోబల్ సెంటర్ ఫర్ ట్రెడిషనల్ మెడిసిన్‌ను అప్‌గ్రేడ్ చేస్తామని బడ్జెట్‌లో ప్రతిపాదించారు. ప్రభుత్వ రంగ ఎన్‌బీఎఫ్‌సీలో సామర్థ్యాన్ని మెరుగుపర్చడానికి మొదటి అడుగుగా పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్, రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్‌లను పునర్నిర్మించాలని ప్రతిపాదించారు.

**బడ్జెట్ నిర్ణయాలు** 1. పన్ను చెల్లింపుదారులకు ఎలాంటి ఊరట లభించలేదు. ఏప్రిల్ 1 నుంచి అమలు కానున్న కొత్త పన్నుల్లో ఏవైనా పన్ను మినహాయింపులు, కోతలు ఉండొచ్చని భావించినా.. బడ్జెట్‌లో అలాంటివేమీ ప్రకటించలేదు. అయితే, దేశంలో పెట్టుబడులు పెట్టి, క్లౌడ్ సర్వీసెస్ అందించే డాటా సెంటర్లకు మాత్రం సరళమైన పన్నులు విధించారు. 2. క్యాన్సర్ పేషెంట్లకు ఊరట కలిగిస్తూ, చికిత్స కోసం విదేశాల నుంచి దిగుమతి చేసుకునే అత్యావశ్యక ఔషధాలపై దిగుమతి సుంకాన్ని మినహాయిస్తున్నట్టు ప్రకటించారు. ఈ నిర్ణయంతో 17 రకాల ఔషధాల ధరలు తగ్గుతాయని చెప్పారు. అరుదైన వ్యాధుల చికిత్సకు ఉపయోగించే మరో ఏడు కీలక ఔషధాలపై కూడా దిగుమతి సుంకాలు తగ్గుతాయి. 3. కొత్తగా వచ్చే టెక్నాలజీలపై సమీక్ష జరిపేందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేస్తారు. సెమీ కండక్టర్ల తయారీ సహా, ఇతర సేవారంగాలకు ప్రోత్సాహకంగా ఐదేండ్లలో రూ.40 వేల కోట్లు కేటాయించారు. 4. 2026-27 ఆర్థిక సంవత్సరానికిగానూ సైన్యానికి రూ.2.19 లక్షల కోట్లు కేటాయించారు. ఇది గతేడాది కంటే 21.84 శాతం అదనం. మొత్తం రక్షణ రంగానికి రూ.7.85 లక్షల కోట్లు కేటాయించారు. 5. వేగంగా, స్థిరమైన అభివృద్ధి సాధించేందుకు తయారీ రంగం, ఇతర చిన్న పరిశ్రమలు వంటి ఆరు కీలక రంగాలకు ప్రోత్సాహం అందిస్తారు. ఇండియాను బయో గ్లోబల్ ఫార్మా హబ్‌గా మార్చేందుకు బయో ఫార్మా శక్తి మిషన్ పేరుతో ఐదేండ్లలో రూ.10 వేలకోట్లు కేటాయించారు. 6. మెగా టెక్స్‌టైల్ పార్కులు ఏర్పాటు చేసి వస్త్ర తయారీ రంగాన్ని ప్రోత్సహించారు. ఖాదీ, చేతి కళా ఉత్పత్తుల తయారీని ప్రోత్సహించేందుకు మహాత్మాగాంధీ గ్రామ సమాజ్ పథకాన్ని ప్రకటించారు. 7. బ్యాంకింగ్ రంగాన్ని సమీక్షించేందుకు ఒక ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేస్తారు. విదేశీ మారక వ్యవస్థను ప్రోత్సహించేందుకు, భారతీయ ఈక్విటీల్లో విదేశీయులు పెట్టుబడులు పెట్టేందుకు కూడా కమిటీలను ఏర్పాటు చేస్తారు. 8. దేశవ్యాప్తంగా పలు ప్రధాన నగరాలకు ఏడు హై స్పీడ్ రైల్ నెట్‌వర్క్ ఏర్పాటు చేస్తారు. 9. రేర్ ఎర్త్ మినరల్స్ (అరుదైన ఖనిజాలు) కోసం చైనా వంటి దేశాలపై ఆధారపడకుండా నాలుగు రాష్ట్రాల్లో ప్రత్యేక కారిడార్లు ఏర్పాటు చేస్తారు. తమిళనాడు, ఏపీ, కేరళ, ఒడిశాల్లో ఈ కారిడార్లు ఏర్పాటవుతాయి. 10. మెడికల్ టూరిజంను ప్రోత్సహించేందుకు ప్రత్యేక హబ్స్ ఏర్పాటు చేస్తారు. దీనిలో భాగంగా ఆయుష్ కేంద్రాల పేరుతో ఐదు మెడికల్ హబ్స్ ఏర్పాటు చేస్తారు. 11. కేంద్ర ఎన్నికల సంఘానికి ఈ బడ్జెట్‌లో 25.33 శాతం కేటాయింపులు పెంచారు. 2025-26లో రూ.304.98 కోట్లు కేటాయించగా, ప్రస్తుత బడ్జెట్‌లో రూ.382.22 కోట్లకు పెరిగింది. 12. పట్టణ ప్రాంతాల్లో పేదల ఇండ్ల నిర్మాణానికి సంబంధించిన ప్రధానమంత్రి ఆవాజ్ యోజన పథకానికి 2025-26లో రూ.3,500 కోట్లు కేటాయించగా, ప్రస్తుత బడ్జెట్‌లో రూ.3,000 కోట్లకు తగ్గించారు. 13. స్వచ్ఛ భారత్ మిషన్‌కు 50శాతం నిధుల కోత విధించారు. 2025-26లో రూ.5వేల కోట్లు కేటాయిస్తే, ఇప్పుడు రూ.2,500 కోట్లకు తగ్గించారు. దేశంలో వాతావరణ సంక్షోభం నెలకొన్న పరిస్థితుల్లో కాలుష్య నియంత్రణకు కేటాయింపులు తగ్గించారు. 2025-26లో రూ.1,300 కోట్లు కేటాయించగా, ప్రస్తుత బడ్జెట్‌లో 1,091 కోట్లు కేటాయించారు. పడిపోయిన ప్రభుత్వ ఆదాయం అత్యవసర వ్యయంలోనూ తగ్గుదల కేంద్ర ప్రభుత్వ మూలధనం, రెవెన్యూ వసూళ్లు...రెండూ పడిపోయాయి. గత సంవత్సరపు మూలధనపు వసూళ్లను రూ.16.4 లక్షల కోట్లుగా అంచనా వేయగా సవరించిన అంచనాలలో రూ.16.2 లక్షల కోట్లుగా చూపారు. రెవెన్యూ వసూళ్లు అంతకంటే దారుణంగా పడిపోయాయి. రూ.34.2 లక్షల కోట్లు వస్తాయని అంచనా వేయగా వచ్చింది రూ.33.4 లక్షల కోట్లే. ఇదిలావుండగా ప్రభుత్వ వ్యయం కూడా తగ్గిపోయింది. మూలధనపు వ్యయం రూ.15.5 లక్షల కోట్లు ఉంటుందని అంచనా వేయగా అది రూ.14 లక్షల కోట్లకు తగ్గింది. ఆదాయం, వ్యయం పడిపోతున్నప్పటికీ ప్రభుత్వం మాత్రం ఈ రెండు పద్దుల కింద అధిక మొత్తాన్ని చూపేందుకు వెనుకాడడం లేదు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి ద్రవ్యలోటు 4.4 శాతం ఉంటుందని అంచ నా వేశారు. ఖర్చును తగ్గించి చూపించారు. వనరులను పెంచుకో వడంలో ప్రభుత్వం సమర్ధవంతంగా వ్యవహరించలేకపో వడంతో తాగునీరు, పారిశుధ్యం వంటి ప్రజలకు అత్యవసరమైన ముఖ్యమైన పథకాలకు పెద్దగా ఖర్చు చేయలేకపోయింది.

**రీఫామ్ ఎక్స్‌ప్రెస్‌కు కొత్త శక్తి బడ్జెట్‌పై ప్రధాని మోడీ** కేంద్ర బడ్జెట్ 2026-27 140 కోట్ల మంది ప్రజల ఆకాంక్షలకు ప్రతిబింబం. ఇది సంస్కరణల ప్రయాణాన్ని బలోపేతం చేస్తుంది. మూలధన వ్యయానికి, వృద్ధికి మధ్య కేంద్ర ఆర్థికమంత్రి సమతూకం పాటించారు. వికసిత్ భారత్ నిర్మాణానికి మార్గనిర్దేశనం చేస్తుంది. త్వరలో ఇండియా మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుంది". ప్రభుత్వ సంస్కరణల ఎజెండాకు రీఫామ్ ఎక్స్‌ప్రెస్ ఇది.

**కార్పొరేట్లకు దోచిపెట్టే బడ్జెట్ ప్రజలకు, రాష్ట్రాలకు వ్యతిరేకం : సీపీఐ(ఎం) తీవ్ర విమర్శ** కార్మికులను, సమాజంలో సామాజికంగా అణచివేతకు గురైన వర్గాలను, అలాగే దేశ విస్తృత ఆర్థిక ప్రయోజనాలను పణంగా పెట్టి కొద్దిమంది బడా పారిశ్రామికవేత్తలు, సంపన్నులు, కుబేరుల సంకుచిత ప్రయోజనాలను పెంచి పోషించేందుకు మోడీ ప్రభుత్వం ప్రదర్శిస్తున్న రాజీలేని నిబద్ధతకు స్పష్టమైన నిదర్శనమే ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్ అని సీపీఐ(ఎం) విమర్శించింది. సంక్షోభాల దిద్దుబాటేది ?

**ప్రజల సంక్షేమాన్ని విస్మరించిన బడ్జెట్ : రాహుల్ గాంధీ** దేశం ఎదుర్కొంటున్న సంక్షోభాల దిద్దుబాటును బడ్జెట్ విస్మరించింది. "యువత ఉద్యోగాలు కోల్పోవడం, తయారీ రంగం పడిపోవడం, పెట్టుబడిదారులు మూలధనాన్ని వెనక్కితీసుకోవడం , కుటుంబ పొదుపులు పడిపోవడం, రైతులు ఇబ్బందులు, ప్రపంచదేశాల నుంచి పొంచి వున్న ముప్పు గురించి ప్రస్తావించలేదు.

**ధరలు పెరిగేవి** విలాసవంతమైన వాచ్‌లు, ఆల్కహాల్, సిగరెట్లు, బీడీలు, పాన్ మసాలా, గుట్కా, కాఫీ రోస్టింగ్, వెండింగ్ యంత్రాలు, అమోనియం ఫాస్ఫేట్, అమోనియం నైట్రో ఫాస్ఫేట్, చిత్రీకరణకు వాడే పరికరాలు, కెమెరాలు,
ఆదాయపు వివరాలు సరిగ్గా చూపని వారికి విధించే జరిమానా 100 శాతం పెంపు బహిర్గతం చేయని చరాస్థులపై ఇప్పుడు జరిమానా విధింపు ఫ్యూచర్స్-ఆప్షన్స్ ట్రేడింగ్

**ధరలు తగ్గేవి** క్యాన్సర్ ఔషధాలు, అరుదైన వ్యాధులు , దయాబెటిక్ మందులు, విద్యుత్తు వాహనాల్లో వాడే ఇవి బ్యాటరీలు, సోలార్ ప్యానల్స్, విదేశీ యాత్రలపై పన్ను, మైక్రో ఒవెన్స్, విదేశీ విద్య, చెప్పులు, ఎయిర్‌క్రాఫ్ట్ విడిభాగాలు దేశీయంగా తయారయ్యే మొబైల్స్, ట్యాబ్‌లు , ఎనర్జీ ట్రాన్సిషన్ పరికరాలు క్యాపిటల్ గూ డ్స్,క్రిటికల్ మినరల్స్‌అణు విద్యుత్తు ప్రాజెక్టులకు వాడే పరికరాలు.

# సుప్రీం అంటే మీరేనా?

(మొదటి పేజీ తరువాయి)

నినాదాలు చేశారు. భారీ బందోబస్తు మధ్య ఆరుగురు సిట్ అధికారులు ఆయనపై ప్రశ్నల వర్షం కురిపించారు. విచారణ పర్వం పూర్తిగా వీడియో రికార్డింగ్ చేశారు. అధికారులు అడిగిన పలు ప్రశ్నలకు నేరుగా సమాధానమిచ్చిన కేసీఆర్ మరికొన్నింటికి ఎదురు ప్రశ్నించారు. ఒక సందర్భంలో ఇదంతా సిల్లీ వ్యవహారమనీ, కేవలం రాజకీయ కక్షతోనే సాగిస్తున్న డ్రామా అంటూ ఆయన అసహనం వ్యక్తం చేసినట్టు తెలిసింది. సిట్ ఇచ్చిన నోటీసుల మేరకు... కేసీఆర్ ఆదివారం భారీ కాన్వాయ్ తో ఎర్రవల్లి ఫామ్‌హౌస్ నుంచి మధ్యాహ్నం 12.30గంటల సమయంలో నందినగర్ నివాసానికి చేరుకున్నారు. ఇతరులు అటువైపు రాకుండా కట్టుసీఆర్ నివాస పరిసరాల్లో పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. నగర స్పెషల్ బ్రాంచ్ జాయింట్ కమిషనర్ విజయ్ కుమార్, మహేశ్వరం డీసీపీ నారాయణరెడ్డి, గ్రేహౌండ్స్ కమాండెంట్ రవీందర్ రెడ్డి, కూకట్‌పల్లి డీసీపీ రితురాజ్, శంషాబాద్ అదనపు ఎస్పీ ఎఎస్ రావు, ఏసీపీలు శ్రీధర్ రికార్డింగ్ పరికరాలతో ఆయన నివాసానికి చేరుకున్నారు. రెండో అంతస్తులో వెయిట్‌చేస్తున్న సిట్ అధికారుల వద్దకు న్యాయవాదులతో కలిసి మధ్యాహ్నం 3గంటల ప్రాంతంలో కేసీఆర్ వచ్చారు. విచారణ గదిలోకి న్యాయవాదులను అనుమతించ లేదు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే హరీశ్‌రావు మొదటి అంతస్తులో ఉండి పరిస్థితిని సమీక్షించారు. మధ్యాహ్నం 3.10గంటలకు విచారణ ప్రారంభించారు. ఫోన్ ట్యాపింగ్ జరుగుతున్నట్టు మీకు ముందుగానే తెలుసా..? మీకు అవసరమైన వ్యక్తుల సమాచారం కోసం వారి ఫోన్లు ట్యాపింగ్ చేయమని అప్పటి ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్ రావును ఆదేశించారా? ఈ విషయంలో అప్పటి టాస్క్‌ఫోర్స్ డీసీపీ రాధాకిషన్‌రావును కూడా ఉపయోగించుకున్నారా? అనే ప్రశ్నలతో అధికారులు విచారణను ప్రారంభిం చినట్టు తెలిసింది.అయితే, ఉదయమే ఇంటెలిజెన్స్ అధికారులు సీఎంగా ఉన్న తనను కలిసి శాంతిభద్రతల సమాచారం చెప్పేవారనీ, ఆ సమాచారం ఎలా సేకరించారనే విషయం తనకు అప్రస్తుతమని కట్టుసీఆర్ చెప్పినట్టు తెలిసింది. దేశ భద్రత, ప్రభుత్వ సుస్థిరత, మావోయిస్టుల కదలికలపై ఇంటెలిజెన్స్ అధికారులు ఫోన్ ట్యాపింగ్ చేస్తుంటారు. అది వారి విధుల్లో భాగమని మీకు తెలియదా? అని అడగ్గా కట్టుసీఆర్ సిట్ అధికారులను ఎదురు ప్రశ్నించినట్టు తెలిసింది. సుప్రీం నుంచి వచ్చిన ఆదేశాలతోనే ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడినట్టు గతంలో తాము అరెస్ట్ చేసి విచారించిన అధికారులు తెలిపిన విషయాన్ని వివరిస్తూ ..ఆ సుప్రీం మీరేనా? అని కేసీఆర్‌ను ప్రశ్నించగా దానికి ఆయన నేరుగా సమాధానమివ్వలేదని సమాచారం. కాగా, బీఆర్ఎస్ పార్టీకి రూ.1100కోట్లకుపైగా నిధులు వ్యాపారులను బెదిరించి ఎలక్టోరల్ బాండ్లు వసూలు చేశారన్న ప్రశ్నలకు కూడా ఆయన సమాధానం ఇవ్వలేదు. కాగా, ఫోన్‌ట్యాపింగ్ వ్యవహారమనేది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భద్రతా చర్యల్లో భాగంగా సాధారణంగా నిర్వహించే వ్యవహారమని కేసీఆర్ వాదించినట్టు తెలిసింది. గతంలో సిట్ సేకరించిన సమాచారం, పలు ఆధారాలను కేసీఆర్ ముందుపెట్టి ప్రశ్నించారు. మధ్యలో విరామమిస్తూ రాత్రి 7.45నిమిషాల ప్రాంతంలో విచారణను ముగించి స్టేట్‌మెంట్‌పై కేసీఆర్ సంతకం తీసుకున్నట్టు తెలిసింది. రాత్రి 8గం టల ప్రాంతంలో సిట్ అధికారులు కేసీఆర్ నివాసం నుంచి వెళ్లిపోయారు. కిందికి వచ్చిన కేసీఆర్ అక్కడే ఉన్న కేటీఆర్, హరీశ్‌రావుతో సమావేశమయ్యారు.

## స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబుకు ఇడి క్లీన్‌చిట్

(మొదటి పేజీ తరువాయి)

డిజైన్ టెక్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్, దానికి సంబంధించిన వ్యక్తులు షెల్ కంపెనీల ద్వారా ప్రభుత్వ నిధులను మళ్లించినట్లు గుర్తించింది. వికాస్ ఖన్వేల్కర్, సుమన్ బోస్ , ఇతరులు ఈ నిధులను సొంత ప్రయోజనాల కోసం వాడుకున్నారని ఇడి తేల్చింది. 2024 అక్టోబర్‌లో రూ.23.5 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసింది. 2023 సెప్టెంబర్‌లో వైసిపి ప్రభుత్వ హయాంలో సిఐడి కూడా కేసులు పెట్టింది. ఆయనను అరెస్టు చేసి 53 రోజుల పాటు జైలు లో పెట్టింది.కానీ ఒక్క రూపాయి ఆర్థిక లావాదేవీలను చూపించలేకపోయింది. తప్పుగా నమోదు చేసిన కేసుగా చివరికి గుర్తించి విజయవాడ లోని ఎసిబి కోర్టులో క్లోజర్ రిపోర్టును సమర్పించింది. చంద్రబాబుపై మోపిన ఆరోప ణల్లో ఎటువంటి వాస్తవం లేదని సిఐడి తన నివేదికలో వెల ?లడించింది. ఈ నివేదికను అంగీకరిం చిన కోర్టు, జనవరి 13న చంద్రబాబుతో పాటు మరో 36 మందిపై ఉన్న కేసును అధికారికంగా కొట్టివేసింది. ఈ పరిణామాలు రాజకీయంగా, న్యాయపరంగా చంద్రబాబుకు పెద్ద విజయంగా నిలిచాయి. ప్రభుత్వ నిధులను దారి మళ్లించి స్కామ్ చేశారన్న ఆరోపణలను కేంద్ర దర్యాప్తు సంస్థ, రాష్ట్ర దర్యాప్తు సంస్థ రెండూ తోసిపుచ్చడంతో ఈ సుదీర్ఘ న్యాయ వివాదానికి తెరపడింది. అడ్వకేట్ జనరల్ (ఎజి) దమ్మాలపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ సుదీర్ఘ దర్యా ప్తు తర్వాత చంద్రబాబుతోపాటు పలువురు నేతలకు స్కామ్‌తో ఎలాంటి సంబంధం లేదని కోర్టు నిర్ధారించిందని వెల్లడించారు.

## రాష్ట్రపతి భవన్‌లో అమృత్ ఉద్యాన్..

(మొదటి పేజీ తరువాయి)

ఈ ఏడాది అమృత్ ఉద్యాన్‌ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము లాంఛనంగా ప్రారంభించారు. ఈ ఏడాది సందర్శకుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సాధారణంగా ఇక్కడ ఈ శీతాకాలంలోనే పూల మొక్కలు అందాన్ని సంతరించుకుంటాయి. అందుకే ఈ సమయంలోనే ప్రజల్ని అనుమతిస్తారు. ఈసారి సందర్శకులు 145 రకాల గులాబి మొక్కల్ని చూడొచ్చు. అర్జున, కృష్ణ, అశ్విని వంటి అరుదైన గులాబీలు ఇక్కడ ఉన్నాయి. అలాగే ఇతర 85 రకాల పూల మొక్కలు కనిపిస్తాయి. ప్రతి రోజు ఉదయం పది గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు గార్డెన్ సందర్శించవచ్చు. ఐదు గంటల వరకు ఎంట్రీ ఉంటుంది. హోలీ పండుగ రోజు మాత్రం సెలవు రోజు.

## అంబటిపై దాడి.. ఏపీ హైకోర్టు సీరియస్

(మొదటి పేజీ తరువాయి)

వచ్చేంతవరకు అంబటి కుటుంబానికి 24 గంటలు భద్రత ఇవ్వాలని ఆదేశించింది.తిరుమల లడ్డూలో కల్తీ జరిగిందని పేర్కొంటూ టీడీపీ నాయకులు గుంటూరు జిల్లా కేంద్రంలో ఫ్లెక్సీలు నెలకొ ల్పారు. ఆ ఫ్లెక్సీలను తొలగించాలంటూ అంబటి ఫ్లెక్సీలు ఉన్న చోటుకు కారులో బయలు దేరారు. ఫ్లెక్సీల వద్ద అప్పటికే టీడీపీ నాయకులు కర్రలు చేతపట్టుకుని ఉండడంతో పోలీసులు అంబటిని అక్కడికి రాకుండా అడ్డుకున్నారు. దీంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది.ఈ దశంలో అంబటి చంద్రబాబు కుటుంబంపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ టీడీపీ నాయకులు, కార్యకర్తలు అంబటి నివాసం దాడి చేసి ఇంటి అద్దాలను, కిటికిలను , కార్లను ధ్వంసం చేశారు. ఇంటికి నిప్పం టించారు. టీడీపీ నాయకుల ఫిర్యాదుతో అంబటి రాంబాబుపై కేసు నమోదు చేసి అరెస్టు చేశారు.

## రాష్ట్రంలో కుప్పకూలిన శాంతిభద్రతలు

(మొదటి పేజీ తరువాయి)

మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడుతో జగన్ ఫోన్‌లో పరామర్శించారు.రాష్ట్రంలో జంగిల్ రాజ్ నడుస్తోందని, వైసీపీ నాయకులు ధైర్యంగా ఉండాలని సూచించారు. చంద్రబాబు ఆటవిక పాలనను ఖండించాలని, పోలీసులను అడ్డుపెట్టుకుని చంద్రబాబు దుర్మార్గాలు చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వాన్ని ఎవరూ ప్రశ్నించకుండా దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. పార్టీ శ్రేణులకు అండగా ఉంటుందని పేర్కొన్నారు.

## ఏపీలో మాజీ మంత్రి జోగి రమేశ్ ఇంటిపై దాడి

(మొదటి పేజీ తరువాయి)

పెట్రోల్ బాంబులు, కర్రలు, రాళ్లతో దాడి చేశారు. ఇంటికి నిప్పుపెట్టారు. జోగి రమేశ్ నివాసంలో మంటలు ఎగిసిపడ్డాయి. ఈ సమయంలో జోగి రమేశ్ తండ్రి, ఆయన సతీమణి, పిల్లలు ఇంట్లోనే ఉండటం గమనార్హం.ఘటన సమయంలో జోగి రమేశ్ తిరుపతిలోని మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి నివాసంలో ఉన్నారు. తిరుపతిలో జోగి రమేశ్ స్పందిస్తూ తన కుటుంబం హత్యకు కుట్ర జరుగుతున్నదని ఆవేదన వ్యక్తంచేశారు. దాడి విషయం తెలుసుకున్న మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి ఆయన్ను ఫోన్‌లో పరామర్శించారు. దాడికి గురైన విడదల రజని, బ్రహ్మనాయుడిని సైతం జగన్ ఫోన్‌లో పరామర్శించి ధైర్యం చెప్పారు.

## 12వ బడ్జెట్‌లోనూ తెలంగాణకు గుండు సున్నానే

(మొదటి పేజీ తరువాయి)

అంటూ ప్రధాని మోడీ నిత్యం చెబుతూ ఆచరణలో మాత్రం పూర్తి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. విభజన హామీలు సహా తెలంగాణ ప్రాజెక్టులకు రావాల్సిన నిధులన్నింటినీ పెండింగ్‌లో పెట్టారని విచారం వ్యక్తం చేశారు. స్థిరత్వం, క్రమశిక్షణ, వృద్ధి అంటూ నినాదాలు చెప్పే బీజేపీ పెద్దలు ఎందుకు తెలంగాణ విషయంలో వివక్ష చూపుతున్నారో చెప్పాలని ప్రశ్నించారు.తెలంగాణ నుంచి బీజేపీకి 8 మంది ఎంపీలను ఇస్తే రాష్ట్రానికి మాత్రం గుండు సున్నా ఇచ్చారని కవిత విమర్శించారు. రూ. 34,367 కోట్లతో చేపట్టాల్సిన రీజినల్ రింగ్ రోడ్, హైవేలు, రేడియల్ రోడ్లకు నిధులు నిలిచిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. మెట్రో ఫేజ్ 2 విస్తరణకు ఇవ్వాల్సిన 50 శాతం నిధులు ఇవ్వలేదన్నారు. కొత్త రైల్వే లైన్స్‌కు క్లియరెన్స్‌లు ఇవ్వకపోగా, వరంగల్ కోచ్ ఫ్యాక్టరీని అటకెక్కించారని మండిపడ్డారు. తెలంగాణకు దక్కాల్సిన ఐఐఎం, 16 నవోదయ విద్యాలయాలు, 9 కేంద్రీయ విద్యాలయాలను ఇవ్వటం లేదని గుర్తుచేశారు. విభజన చట్టం హామీలైన బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీని పట్టించుకోవటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## సిట్ అధికారులు చట్టాన్ని గౌరవించలేదు..

(మొదటి పేజీ తరువాయి)

విచారణకు సంపూర్ణంగా సహకరించారని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అడిగించినట్టుగా సిట్ ప్రశ్నలు వేస్తోందని మండిపడిన ఆయన.. ప్రతి పశ్నకు కుండబద్ధలు కొట్టినట్టు కేసీఆర్ బదులిచ్చారని వెల్లడించారు. సిట్ విచారణ ఎర్రవల్లిలోనే జరిపే విషయంపై కోర్టుకు వెళ్తే తమకు అనుకులూంగా తీర్పు వచ్చేదని.. కానీ తాము అలా చేయలేదని కేటీఆర్ చెప్పారు.కేసీఆర్ సిట్ విచారణ పూర్తయ్యాక నందినగర్‌లోని నివాసంలోనే కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ప్రజల్లో అపోహలు, అసత్యాలు సృష్టించేందుకు సిట్ విచారణను కాంగ్రెస్ సర్కార్ కొనసాగిస్తోందని కేటీఆర్ దుయ్యబట్టారు. 'ఈ కేసులో లీకులే తప్ప అధారాలు లేవు. ఫోన్ ట్యాపింగ్ కేసులో డొల్లతనం క్రమంగా బయటపడుతోంది. ఎలాంటి తప్పు జరగలేదని తేలిపోయింది' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పేర్కొన్నారు.

## బలూచిస్థాన్‌లో దాడులు.. 125 మంది మృతి

**హైదరాబాద్ ఫిబ్రవరి 01:** పాక్ అధీనంలోని బలూచిస్థాన్ ప్రావిన్స్‌లో BLA రెబల్స్, ఆర్మీ మధ్య జరిగిన దాడుల్లో 125 మంది చనిపో యారు. 12 ప్రాంతాల్లో BLA దాడులు చేసిందని, అందులో 18 మంది సెక్యూరిటీ సిబ్బంది, 15 మంది పౌరులు చనిపోగా పలువురు గాయపడ్డారని అధికారులు తెలిపారు. మరోవైపు 92 మంది మిలిటెంట్లు చనిపోయినట్లు వెల్లడించారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని భద్రతా వర్గాలు చెప్పాయి. అక్కడ పరిస్థితి పూర్తిగా అదుపులోకి రాలేదని సమాచారం.

## కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణపై చిన్నచూపు: డిప్యూటీ సీఎం భట్టి

(మొదటి పేజీ తరువాయి)

మెడికల్ టూరిజం హబ్‌గా ఉంది. ఆరెంజ్ ఎకానమీలోనూ హైదరాబాద్‌ను చిన్నచూపు చూశారు. మూసీ పునరుజ్జీవన పథకానికీ నిధులు ఇవ్వలేదు" అని భట్టి వ్యాఖ్యానించారు.

# సామాజిక మాధ్యమాల్లో రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెడితే చట్టపరమైన చర్యలు

**మేడ్చల్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ.**





**సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, ఫిబ్రవరి 01, (పీపుల్స్ న్యూస్) :** సామాజిక మాధ్యమా ల్లో రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మేడ్చల్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ అన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఆదివారం సాయంత్రం 5 గంటల నుంచి 6 వరకు యెల్లంపేట్, రావల్కోల్, రాజబొల్లారం తండా మున్సిపాలిటీ పరిధిలో విస్తృత బందోబస్తు ఏర్పాట్లు చేపట్టారు. ఇందులో భాగంగా మేడ్చల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, దుండిగల్ పోలీస్ సిబ్బంది, జోనల్ ఫోర్స్‌తో కలిసి రావల్కోల్ గ్రామ పరిధిలో వాహనాల తనిఖీలు, ఫుట్ ప్యాట్రోలింగ్ నిర్వహించినట్లు తెలిపారు. అనుమానాస్పద కదలికలపై నిఘా ఉంచి వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశామని పేర్కొన్నారు.ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించడంతో పాటు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉండేందుకు విజిబుల్ పోలిసింగ్ చేపట్టినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

# పీజీ హాస్టల్‌లో ల్యాప్‌టాప్ చోరీల గుట్టురట్టు

**ఏడు ల్యాప్‌టాప్‌లు స్వాధీనం.**



**సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, ఫిబ్రవరి 01, (పీపుల్స్ న్యూస్ ) :** పీజీ హాస్టల్‌లో ల్యాప్‌టాప్ చోరీల గుట్టురట్టు అయింది. దుండిగల్ పోలీస స్టేషన్ పరిధిలోని బహదూర్ పల్లి ప్రాంతంలో పీజీ హాస్టళ్లను లక్ష్యంగా చేసుకుని జరిగిన వరుస ల్యాప్‌టాప్ దొంగతనాల కేసును ఛేదించి నట్లు దుండిగల్ ఇన్‌స్పెక్టర్ సతీష్ తెలిపారు. ఈ కేసుకు సంబంధించి ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి, మొత్తం ఏడు ల్యాప్‌టాప్‌లను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన వెల్లడించారు. వివరాల్లోకి వెళ్తే.. బహదూర్‌పల్లి లోని ఓ పీజీ హాస్టల్‌లో జనవరి 24వ తేదీ తెల్లవారు జామున చోరీ జరగగా, రెండు ల్యాప్‌టాప్‌లు అపహరణకు గురయ్యాయి. అదే ప్రాంతంలో జనవరి 26వ తేదీ తెల్లవారుజామున మరోసారి పీజీ హాస్టల్‌లోని వివిధ గదుల నుంచి మొత్తం ఏడు ల్యాప్‌టాప్‌లు దొంగిలించబడ్డాయి. ఈ ఘటనలపై దుండిగల్ పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.దర్యాప్తులో భాగంగా, దుండిగల్ పోలీస్ స్టేషన్ క్రైం టీం ఆదివారం సాయంత్రం 7 గంటల సమయంలో బహదూర్‌పల్లి ఎక్స్‌రోడ్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించగా, అతడే చోరీలకు పాల్పడినట్లు ఒప్పుకున్నాడు. నిందితుడి వద్ద నుంచి రెండు ల్యాప్‌టాప్‌లు, రిసీవర్ వద్ద నుంచి ఐదు ల్యాప్‌టాప్‌లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా గంగనమోని అన్వేష్ కుమార్ (20)ను, రిసీవర్‌గా మయూర్ అశోల్ మేవాడా (46)ను అరెస్ట్ చేసినట్లు పేర్కొన్నారు. స్వాధీనం చేసుకున్న ల్యాప్‌టాప్‌ల మొత్తం విలువ సుమారు రూ. 3.50 లక్షలు ఉంటుందని తెలిపారు

# అసలు రోజుకు ఎన్ని కప్పుల కాఫీ తాగాలి? ఎక్కువైతే ఏం జరుగుతుంది..

చాలా మందికి కాఫీ అంటే కేవలం పానీయం కాదు.. అదొక ఎమోషన్. అందుకే చాలా మందికి ఉదయం నిద్రలేచిన వెంటనే ఘుమఘుమలాడే కప్పు కాఫీ లేకుండా రోజు ప్రారంభం కాదు. కాఫీలోని కెఫిన్ తక్షణ శక్తిని ఇస్తుంది. కానీ ఒక రోజులో ఎన్ని కప్పుల కాఫీ తాగాలి? ఎప్పుడు తాగాలి అనే దాని గురించి చాలా మందికి తెలియదు. దీనివల్ల లేనిపోని చిక్కుల్లో పడుతుంటారు..కాఫీని మితంగా తాగడం వల్ల శరీరానికి ఔషధంలా పనిచేస్తుంది. కాఫీలోని కెఫిన్ మెదడును ఉత్తేజపరుస్తుంది. మగతను దూరంగా ఉంచుతుంది. కాఫీని మితంగా తాగడం వల్ల గుండె జబ్బుల ప్రమాదం తగ్గుతుంది. కాఫీ కాలేయం నుంచి విషాన్ని బయటకు పంపి, కొవ్వు కాలేయ సమస్యను తగ్గిస్తుంది. కాఫీ శరీరంలో జీవక్రియ వేగాన్ని పెంచుతుంది. ఇది కొవ్వును కరిగించడంలో సహాయపడుతుంది. పరిశోధన ప్రకారం బ్లాక్ కాఫీ టైప్ 2 డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం రోజుకు 2 కప్పుల కాఫీ తాగడం సురక్షితం. ఆరోగ్యకరమైన వ్యక్తి రోజుకు 400 మిల్లీగ్రాముల కంటే ఎక్కువ కెఫిన్ తీసుకోకూడదు. ఒక కప్పు కాఫీలో దాదాపు 100 మిల్లీగ్రాముల కెఫిన్ ఉంటుంది. కాబట్టి ఒక రోజులో రెండు నుంచి మూడు కప్పుల కాఫీ తాగవచ్చు.అయితే ఇందుకు భిన్నంగా రోజుకు 4-5 కప్పుల కంటే ఎక్కువ కాఫీ తాగితే అది తీవ్రమైన పరిణామాలను కలిగిస్తుంది. అధికంగా కాఫీ తాగడం వల్ల చేతులు, కాళ్ళు నిరంతరం వణకడం లేదా చిరాకు వంటి సమస్యలను కలిగిస్తుంది. అలాగే కెఫిన్ రక్తపోటులో అకస్మాత్తుగా పెరుగుదలకు కారణమవుతుంది. దానితో పాటు, కాఫీ వల్ల కలిగే అతిపెద్ద సమస్య రాత్రి సమయానికి నిద్రపోలేకపోవడం. అలాగే కాఫీ కడుపు రుగ్మతలకు కారణమవుతుంది. ఎక్కువ కాఫీ పిత్తాన్ని పెంచుతుంది. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల మధ్య కాఫీ తాగడం చాలా ప్రభావవంతంగా ఉంటుంది. కానీ సాయంత్రం 4 గంటల తర్వాత కాఫీ తాగకపోవడమే మంచిది. కాఫీలోని కెఫిన్ శరీరంలో 12 గంటలకు పైగా ఉంటుంది. మీరు ఒకవేళ సాయంత్రం సమయంలో కాఫీ తాగితే, అది రాత్రి నిద్రకు భంగం కలిగిస్తుంది. దీని వల్ల మీకు మరుసటి రోజు మొత్తం అలసిపోయినట్లు అనిపిస్తుంది.

# శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా

**ఫిబ్రవరి 1వ తేదీ నుండి ఫిబ్రవరి 28వ తేదీ వరకు నెల రోజుల పాటు 30, 30(ఎ) పోలీసు యాక్ట్ -- 1861 అమలులో ఉంటుది**

**జిల్లా ఎస్పీ శ్రీ సిరిశెట్టి సంకీర్త్ ఐపీఎస్,**



**భూపాలపల్లి జిల్లా ప్రతినిధి పిబ్రవరి 01(పీపుల్స్ న్యూస్):**ఈ కాలంలో పోలీసుల ముందస్తు అనుమతి లేకుండా ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగులు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా లేదా ప్రజాధనానికి నష్టం కలిగించే ఎలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడకూడదని హెచ్చరించారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడినట్లయితే సంబంధిత వ్యక్తులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.అలాగే భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున, ఇతర వ్యక్తులు లేదా రాజకీయ పార్టీలను కించపరిచే వ్యాఖ్యలు చేసినా, సామాజిక మాధ్యమాలలో అటువంటి పోస్టులు పెట్టినా చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి కఠినంగా అమలు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ శ్రీ సిరిశెట్టి సంకీర్త్ ఐపీఎస్ పేర్కొన్నారు.

# భక్తరామదాసు సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**నేలకొండపల్లి /ఖమ్మం/ఫిబ్రవరి 1/(పీపుల్స్ న్యూస్):**నేలకొండపల్లి భక్త రామదాసు సర్వీస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం స్థానిక గౌతమి స్కూల్లో నిర్వహించారు ఈ కార్యక్రమంలో భక్త రామదాసు సర్వీస్ సొసైటీ అధ్యక్షులు పచ్చ తిరుపతయ్య మాట్లాడుతూ ఈ వైద్య శిబిరం పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించటం తో పాటు ఈసీజీ 2డి ఎకో వంటి పరీక్షలను ఉచితంగా అందించటం జరిగింది మా సర్వీస్ సొసైటీ సేవా కార్యక్రమాలను నిర్వహించడంలో ముందుంటుందని తెలియజేశారు ఈ క్యాంపులో 310 మంది వివిధ రకాల వైద్య పరీక్షలు చేయించుకున్నారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి గల్లా వెంకటరమణ గుప్తా కోశాధికారి దండా రవీంద్రబాబు క్యాంప్ చైర్మన్ మచ్చ రఘుపతి కో చైర్మన్ గల్లా జగన్మోహన్రావు మాజీ చైర్మన్లు ఏటుకూరి వెంకట రామారావు ఎల్లంపల్లి శ్రీనివాసరావు పొన్నగని శ్రీనివాస్ కనపర్తి కోటేశ్వరరావు వెల్లంచట్ల భాస్కరరావు



ఎలమద్ది లెనిన్ ఉపాధ్యక్షుడు తెల్లగొర్లలింగస్వామి దేవి ప్రసాద్ ఎర్ర సైదయ్య మండడి వెంకటేశ్వర్లు కందుల శ్రీనివాసరావు ఒరుగంటి నారాయణ షేక్ ఖాసిం సాహెబ్ వైద్యులు మని శేఖర్



అనిరుద్ లలిత్ మమత శ్రీలత అంచూరి అనిల్ కుమార్ సర్వీస్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు

# మద్యం సేవించి డ్రైవింగ్ చేయటం తీవ్రమైన నేరం

**సైబరాబాద్ లో వీకెండ్--స్పెషల్ డ్రంక్ & డ్రైవ్‌లో 340 మందిపై కేసులు నమోదు.**

**సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, ఫిబ్రవరి 1, (పీపుల్స్ న్యూస్ ) :** మద్యం సేవించి డ్రైవింగ్ చేయటం తీవ్రమైన నేరమని సైబరాబాద్ పోలీసులు పునరుద్ఘాటించారు. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో భాగంగా సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేశారు.ఈ డ్రైవ్‌లో భాగంగా మొత్తం 340 మందిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు. వీరిలో 275 ద్విచక్ర వాహనదారులు, 14 ఆటోలు, 48 కార్లు, 03 హెవీ వాహనదారులపై కేసులు నమోదయ్యాయి. బ్లడ్ ఆల్కహాల్ కాన్సన్ట్రేషన్ (బిఎసి) ఆధారంగా కేసులను వర్గీకరిస్తే --- 273 మంది 35 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 200 ఎం జీ/100 ఎంఎల్ మధ్య, 46 మంది 201 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 300 ఎం జీ/100 ఎంఎల్ మధ్య, 21 మంది 301 ఎం జీ/100



ఎంఎల్ నుంచి 550 ఎం జీ/100 ఎంఎల్ మధ్య ఆల్కహాల్ సేవించి పట్టుబడ్డారు.వీరందరినీ చట్టపరంగా కోర్టుకు హాజరుపర్చనున్నట్లు సంబంధిత పోలీసులు అధికారులు తెలిపారు.మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి



కారణమైతే, భారతీయ న్యాయ సంహిత --2023లోని సెక్షన్ 105 (కల్పబుల్ హోమిసైడ్ నాట్ అమౌంటింగ్ టు మర్డర్) కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ నేరానికి గరిష్ట శిక్ష 10 ఏళ్ల జైలు, జరిమానా విధించే అవకాశం ఉంది.గత వారం లో మొత్తం 257 డ్రంక్ డ్రైవింగ్ కేసులను కోర్టులు పరిష్కరించాయి.వీరిలో 05 మందికి జరిమానా, జైలు శిక్ష, 12 మందికి జరిమానా, సోషల్ సర్వీస్, 240 మందికి జరిమానా విధించబడినట్లు ట్రాఫిక్ పోలీస్ అధికారులు తెలిపారు

# సీట్ విచారణ పూర్తిగా రాజకీయ ప్రతీకార చర్య

**బీఆర్ఎస్ నాయకులు**



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 01, (పీపుల్స్ న్యూస్ ) :** ఫోన్ ట్యాపింగ్ అంశంలో జరుగుతున్న సీట్ విచారణ పూర్తిగా రాజకీయ ప్రతీకార చర్య అని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు సిట్ విచారణను వ్యతిరేకిస్తూ కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ , ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు, దుండిగల్ మాజీ చైర్మన్ శంబీపూర్ కృష్ణ ల సూచనలమేరకు, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం మన దుండిగల్ మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ నాయకులందరం కలిసి ఈ ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ నాయకుడు, మలిదశ ఉద్యమంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన వ్యక్తి కేసీఆర్ అని అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పాలనపై దృష్టి పెట్టకుండా, ప్రతిపక్ష నేతలను వేధించే కార్యక్రమాలకే ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాదకర సంకేతం. ఒక మాజీ ముఖ్యమంత్రిపై విచారణ పేరుతో రాజకీయ కక్ష సాధింపులు చేయడం సరికాదన్నారు. న్యాయం అంటే ఎంపికచేసి విచారించడం కాదు - అందరికీ సమానంగా వర్తించాలన్నారు. రైతులు ఇబ్బందుల్లో ఉన్నారు, యువత నిరుద్యోగంతో బాధపడుతోంది, అభివృద్ధి నిలిచిపోయింది. ఈ అంశాలపై ప్రభుత్వం సమాధానం చెప్పకుండా, దృష్టి మళ్లించేందుకు రాజకీయ డ్రామాలు ఆడుతోందన్నారు. . ప్రజాస్వామ్యంలో అధికారాన్ని ప్రతీకార సాధనంగా మార్చితే ప్రజలు మౌనంగా ఉండరు. రాజ్యాంగ విలువలు, న్యాయం, పారదర్శకత పాటించకపోతే మా పోరాటాన్ని మరింత ఉద్ధృతం చేస్తాం. ఈ ప్రభుత్వం తన వైఖరి మార్చుకోకపోతే, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం



చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ దుండిగల్ మునిసిపల్ చైర్మన్ తుడుము పద్మారావు, మాజీ కౌన్సిలర్స్ అమరం గోపాల్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, ఎలుగారి సత్తి, మురళి యాదవ్, నర్సింగం భరత్,



విష్ణువర్ధన్ రెడ్డి, శంకర్ నాయక్, శ్రీనివాస్ యాదవ్, మల్లేష్ , బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మహేష్ దారా, ధర్మారెడ్డి, ప్రవీణ్ నాయక్, విష్ణు యాదవ్ పలువురు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతుంది


**అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి శ్రీనివాస్**

**అడ్డగుట్ట, ఫిబ్రవరి 01, (పీపుల్స్ న్యూస్ ) :** కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే కుట్రపూరిత, కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతుందని అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి శ్రీనివాస్ అన్నారు.బిఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ సిట్ విచారణను వ్యతిరేకిస్తూ బిఆర్ఎస్ అధిష్టానం ఇచ్చిన శాంతియుత నిరసన కార్యక్రమంలో భాగంగా అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి శ్రీనివాస్ ను లాలాగూడ పోలీసులు ఆదివారం ఉదయం ముందస్తుగా హౌస్ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఆంధ్ర పాలకుల పెత్తనాన్ని ఎదిరించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కలను సహకారం చేసిన జాతిపిత కెసిఆర్ అని ఆమె అన్నారు. అలాంటి మహోన్నతమైన వ్యక్తికి సిట్ అధికారులు నోటీసులను అందజేసి విచారించడం చాలా బాధాకరమని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చిన ఘనత కేసిఆర్ కె దక్కుతుందని ఆమె స్పష్టం చేశారు.



# అక్రమ నిర్మాణాలతో ప్రభుత్వానికి భారీ నష్టం

## బాలానగర్ ప్రధాన రహదారిలో నిర్మాణం. అధికారుల అండతో కొనసాగుతున్న కమర్షియల్ బిల్డింగ్ నిర్మాణం.



OFFICE OF THE GREATER HYDERABAD MUNICIPAL CORPORATION — TS-bPASS

REVOCATION LETTER
(REVOCATION OF THE BUILDING PERMISSION As per GHMC TS-bPASS ACT)

To,

Sri. M. RAMA RAO S/O. LATE. M. RAMACHANDRA BABU & OTHERS D.A CUM G.P.A HOLDER M/S. S R INFRA TECH, Represented by its Managing Partner : SRI. DHANIREDDY SUDARSHAN REDDY S/o SRI.D. SIVA REDDY H.NO.8-3-677/27, SRI KRISHNA DEVARAYA NAGAR, HYDERABAD-500072. TELANGANA.

| | |
|---|---|
| Lr No | 299321/GHMC/10687/2023 |
| Date | 06-07-2023 |

Dear Sir/Madam,

Sub: GREATER HYDERABAD MUNICIPAL CORPORATION - Proposed construction of Individual Residential Building on Plot No/House No: H.NO. 6-2-100/3, Street/Road: BALANAGAR MAIN ROAD, Locality: BALANAGAR, Survey No: 112, Balanagar(V), Moosapet Circle 23, Kukatpally Zone, Balanagar(M), GHMC, Medchal - Malkajgiri(Dist) Misrepresentation of Facts – Permission Revoked - Reg.

Ref:
1. Building Registration / Self Certification vide no : 299321/GHMC/10687/2023 dated: 14-06-2023. issued through the TS-bPASS application.
2. Post verification dt 06-07-2023.

With reference to subject & references cited, it is to inform that you have obtained building permission for construction of Stilt for Parking + 2 Upper Floor In Plot No/House No: H.NO. 6-2-100/3, Street/Road: BALANAGAR MAIN ROAD, Locality: BALANAGAR, Survey No: 112, Balanagar(V), Moosapet Circle 23, Kukatpally Zone, Balanagar(M), GHMC, Medchal - Malkajgiri(Dist), based on Self Certification submitted by you and the same has been examined as per the provisions of Building Rules 2012 vide G.O.Ms No: 168 M.A. dt : 07-04-2012 & it's time to time amendments and as per the provisions of approved Master Plan etc., and it is observed that the permission has been obtained by misrepresenting the facts as stated below:

- As Verified and Recommended by TPS and ACP, The site under reference has been inspected and also verified the documents submitted along with application. The applicant has not submitted the proper link documents, legal heirs certificate and death certificate. The plot area is not tallying with submitted documents by the applicant. Hence the proposed file may not be considered.
- As Verifiied and recommended by TPS and ACP, The site under reference has been inspected and also verified the documents submitted along with application. The applicant



**కూకట్ పల్లి : ఫిబ్రవరి 1 (పీపుల్స్ న్యూస్)** నగరంలో అక్రమ నిర్మాణాలు రోజు రోజుకీ పెరిగిపోతున్నాయి. అనుమతులు లేకుండానే, నిబంధనలను పూర్తిగా ఉల్లంఘిస్తూ బిల్డర్లు యథేచ్ఛగా భవనాలు నిర్మిస్తున్నారు. అధికారుల ప్రత్యక్ష--పరోక్ష సహకారంతోనే ఈ అక్రమాలు కొనసాగుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మూసాపేట సర్కిల్ బాలానగర్ ప్రధాన రహదారిలో 6-2-100/3 లో ఓ నిర్మాణ దారుడు కేవలం రెండు అంతస్తులు కు మాత్రమే నిర్మాణ అనుమతి తీసుకొని, ఆపైన మరో రెండు అంతస్తులు అదనంగా నిర్మించాడు. నియమాలకు విరుద్ధంగా రెండు అంతస్తుల కమర్షియల్ భవనాన్ని నిర్మిస్తూ ప్రభుత్వాన్ని బహిరంగంగా మోసం చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. నివాస ప్రయోజనాలకే అనుమతి తీసుకుని, వాణిజ్య అవసరాల కోసం భవనాన్ని వినియోగించడమే కాకుండా, నిర్మాణ నిబంధనలను పూర్తిగా పక్కన పెట్టి పనులు చేపట్టడం గమనార్హం.



**అక్రమ సెల్లార్ అడ్డుకొని అధికారులు.**

నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాలు పూర్తయ్యాక వెంటనే అద్దెలకు ఇచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి. సెల్లార్లు, అదనపు అంతస్తులు, సెట్బ్యాక్ ఉల్లంఘనలు వంటి అంశాలు బహిరంగంగానే కనిపిస్తున్నా, సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోకపోవడం విమర్శలకు దారి తీస్తోంది. కొన్ని చోట్ల గతంలో నామమాత్రంగా చర్యలు తీసుకున్నా, మళ్లీ అదే భవనాలపై పెయింటింగ్ చేసి నిర్మాణాన్ని కొనసాగిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. అక్రమ నిర్మాణాల వల్ల భద్రతా సమస్యలు, రోడ్లపై ట్రాఫిక్ అంతరాయం, డ్రైనేజ్ సమస్యలు తలెత్తుతున్నాయని చెబుతున్నారు.ప్రభుత్వ ఆదాయానికి భారీ నష్టం.ఈ అక్రమ నిర్మాణాల వల్ల ప్రభుత్వ ఖజానాకు భారీ నష్టం వాటిల్లుతోంది. ఫీజులు, జరిమానాలు, పన్నులు తప్పించుకుంటూ బిల్డర్లు కోట్ల రూపాయల లాభాలు గడిస్తుండగా, ప్రజా ధనం మాత్రం దోపిడీకి గురవుతోంది. మరోవైపు అడ్డదారుల్లో సంపాదన కోసం కొందరు అధికారులు అక్రమాలకు మౌన సమ్మతి తెలుపుతున్నారనే ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. స్థానిక ప్రజలు భద్రతాపరమైన ప్రమాదాలపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అనుమతులు లేకుండా నిర్మించిన కమర్షియల్ భవనాల వల్ల అగ్నిప్రమాదాలు, ట్రాఫిక్ సమస్యలు, మౌలిక వసతులపై తీవ్ర ఒత్తిడి పెరుగుతోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు మేల్కొని అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధ్యులైన అధికారులపై కూడా విచారణ జరిపి తగిన శిక్షలు విధించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అక్రమాలకు అడ్డుకట్ట వేయకపోతే నగర అభివృద్ధి పేరుతో జరుగుతున్న ఈ దోపిడీ మరింత పెరిగే ప్రమాదం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.

# అక్రమ నిర్మాణాలపై చర్యలు ఎక్కడ..?

## బౌరంపేటలో అక్రమ సెల్లార్... నిమ్మకు నీరెత్తిన అధికారులు




**కుత్బుల్లాపూర్ : ఫిబ్రవరి 1 (పీపుల్స్ న్యూస్)** దుండిగల్ సర్కిల్ 59 పరిధిలో అక్రమ నిర్మాణాలు రోజురోజుకూ ఎక్కువ అవుతున్నాయి. ముఖ్యంగా బౌరంపేట ప్రాంతంలో అనుమతులు లేకుండానే అక్రమంగా సెల్లార్ , ఆపై అదనపు అంతస్తుల నిర్మాణాలు జరుగుతున్నా సంబంధిత అధికారులు మాత్రం చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్లాట్ నెంబర్ 5 డాలర్ డ్రీమ్స్ కాలనీలో యదేచ్చగా అక్రమ నిర్మాణం కొనసాగుతుంది. ఇంతవరకు దీనిపై అధికా రులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం మరింత వివాదా స్పదంగా మారింది.

**అద్దెలు వసూలే లక్ష్యంగా నిర్మాణాలు.**

బౌరంపేటలో అద్దెలే లక్ష్యంగా కొందరు నిర్మాణదారులు నిబంధనలకు విరుద్ధంగా సెల్లార్లను నిర్మిస్తున్నారు. భవన అనుమతులు లేకపోయినా, ప్లాన్కు మించి నిర్మాణాలు కొనసాగుతున్నా దుండిగల్ సర్కిల్ 59 పరిధిలోని టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ధనార్జనే లక్ష్యంగా నాణ్యత ప్రమాణాలు పాటించకుండా బిల్డర్లు పెద్ద ఎత్తున అక్రమ నిర్మాణాలు కొనసాగిస్తున్నారు. నిర్మాణాలు చేసి కొందరు హాస్టల్స్ కు, మరికొందరు వ్యాపార సముదాయాలకు అద్దెలకిచ్చి డబ్బులు సంపాదన లక్ష్యంగా నిర్మాణాలు చేస్తున్నారు. వీరి వలన ప్రభుత్వానికి భారీ నష్టం తో పాటు, అందులో నివసించే వారికి ప్రమాదం జరిగే అవకాశం ఉందని ప్రజలు హెచ్చరిస్తున్నారు.

**సెల్లారులకు అనుమతి ఉందా..?**

దుండిగల్ జిహెచ్ఎంసి పరిధిలోని డాలర్ డ్రీమ్స్ కాలనీలో అక్రమ సెల్లార్ నిర్మాణాల వల్ల రోడ్లపై ట్రాఫిక్ సమస్యలు, డ్రైనేజీ అవరోధాలు, భవన భద్రతకు ముప్పు వంటి అనేక ప్రమాదాలు ఏర్పడే అవకాశం ఉంది. వర్షాకాలంలో సెల్లార్లలో నీరు చేరి ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉన్నప్పటికీ అధికారులు నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. గతంలో పలుమార్లు ఫిర్యాదులు చేసినా, నామమాత్రపు నోటీసులు తప్ప క్షేత్రస్థాయిలో కూల్చివేత చర్యలు జరగలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. కొందరు అధికారులు నిర్మాణదారుల తో కుమ్మక్కయ్యే అక్రమ నిర్మాణాలకు అడ్డంకి కాకుండా మారు తున్నారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. అక్రమ నిర్మాణాల వల్ల ప్రభుత్వానికి భారీ ఆదాయ నష్టం వాటిల్లడమే కాకుండా, ప్రజల ప్రాణాలకు కూడా ముప్పు పొంచి ఉందని నగరవాసులు ఆం దోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పం దించి బౌరంపేటలో జరుగుతున్న అక్రమ సెల్లార్ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధ్యులైన అధికారులపై కూడా చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.




# ఏబీఎన్‌పై దాడిని ఖండించిన కేంద్ర మంత్రులు



**హైదరాబాద్, ఫిబ్రవరి 1 :** బీఆర్ఎస్ భవన్ దగ్గరకు కవరేజ్ కోసం వెళ్లిన ఏబీఎన్ ఆంధ్రజ్యోతి సంస్థలకు చెందిన కెమెరా జర్నలిస్ట్ పవన్‌పై (ఆదివారం) బీఆర్ఎస్ కార్యకర్తలు మూకుమ్మడిగా దాడికి పాల్పడ్డారు. ఈ దాడిని కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కుమార్, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు కేంద్ర మంత్రులు వేర్వేరుగా ఓ ప్రకటన విడుదల చేశారు.దాడి మంచి సంప్రదాయం కాదు: కిషన్‌రెడ్డిమీడియా ప్రతినిధిపై దాడి మంచి సంప్రదాయం కాదని తెలిపారు. దాడి చేసిన వారిని గుర్తించి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అందరూ దీన్ని ఖండించాలని కోరారు. బాధ్యతగల రాజకీయ పార్టీలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. గతంలో మీరు పదేళ్లు ప్రభుత్వంలో ఉన్నారని.. ఇది మంచి సంస్కృతి కాదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.బీఆర్ఎస్ గూండాల తీరు బాధకరం: బండి సంజయ్తెలంగాణ భవన్ వద్ద ఏబీఎన్ సిబ్బందిపై బీఆర్ఎస్ కార్యాకర్తల దాడి అమానుషమని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. కవరేజ్ నిమిత్తం వెళ్లిన ఏబీఎన్ ఆంధ్రజ్యోతి సంస్థలకు చెందిన కెమెరా జర్నలిస్ట్ పవన్‌పై బీఆర్ఎస్ గూండాల తీరు బాధకరమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో మీడియాది కీలక పాత్ర అని ఉద్ఘాటించారు. ప్రజల కోసం పనిచేసే నాలుగవ స్తంభంపై బీఆర్ఎస్ దాడులు చేస్తామంటే చూస్తూ ఉరుకోమని బండి సంజయ్ కుమార్ హెచ్చరించారు.దాడి అమానుషం: మంత్రి తుమ్మలతెలంగాణ భవన్ వద్ద ఏబీఎన్ సిబ్బందిపై బీఆర్ఎస్ కార్యకర్తల దాడి అమానుషమని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. కవరేజ్ నిమిత్తం వెళ్లిన ఏబీఎన్ సిబ్బందిపై బీఆర్ఎస్ గూండాల తీరు బాధాకరమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో మీడియాది కీలక పాత్ర అని చెప్పుకొచ్చారు. ప్రజల కోసం పనిచేసే నాలుగవ స్తంభంపై బీఆర్ఎస్ దాడులు చేస్తామంటే చూస్తూ ఉరుకోమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హెచ్చరించారు.

# ఎన్ని కుట్రలు చేసినా తలొగ్గేది లేదు.. తలసాని శ్రీనివాస్ యాదవ్ ధ్వజం



**హైదరాబాద్, ఫిబ్రవరి 1:** కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగాన్ని కాలరాస్తున్నదని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ విమర్శించారు. 160 సీఆర్పీసీ నోటీసులను తుంగలో తొక్కేలా పోలీసులు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. మున్సిపల్ ఎన్నికల్లో ఓడిపోతామన్న భయంతోనే సిట్ విచారణ పేరుతో కాంగ్రెస్ సర్కార్ డ్రామాలు ఆడుతోందని తలసాని శ్రీనివాస్ యాదవ్ విమర్శించారు. బీఆర్ఎస్‌పై కక్షపూరిత రాజకీయాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. ఎన్ని కుట్రలు చేసినా తలొగ్గేది లేదని.. ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటామని స్పష్టం చేశారు.మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో మాజీ మంత్రి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తా నుంచి నల్ల బ్యాడ్జీలు, నల్లజెండాలతో బైక్ ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ బైక్ ర్యాలీ చేపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందని మాజీ మంత్రి సి.లక్ష్మారెడ్డి విమర్శించారు. కేసీఆర్‌ను సిట్ విచారణకు పిలవడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ సిట్ నోటీసులు, విచా రణ అంతా డ్రామా అని అన్నారు. కేసులో పసలేకనే రెండేళ్లుగా సాగదీస్తున్నారని విమర్శించారు.

# హైటెక్ సిటీలో క్యాన్సర్‌పై అవగాహన ర్యాలీ




**కొండాపూర్ :** ' క్యాన్సర్ ( భయం వద్దు అవగాహన ఉంటే విజయం మనదే' అంటూ హైటెక్ సిటీ మెడికవర్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో మహిళల కోసం ఆదివారం బైక్ ర్యాలీని నిర్వహించారు. ర్యాలీలో 100 మంది మహిళా రైడర్లు పాల్గొని క్యాన్సర్‌పై అవగాహన కల్పించారు.ర్యాలీని మాదాపూర్ ట్రాఫిక్ డీసీపీ టీ సాయి మనోహర్, ఇండియా గ్లోబల్ అంబాసిడర్ మిజాలీతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెల్మెట్ ధరించి ప్రయాణించడం మన ప్రాణాలకు రక్షణయితే, మహిళలు క్రమం తప్పకుండా స్క్రీనింగ్ పరీక్షలు చేసుకోవడం ద్వారా క్యాన్సర్ నుంచి రక్షించుకోగలమన్నారు. కార్యక్రమంలో వైద్యులు, ఔత్సాహిక రైడర్లు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆత్మగౌరవం బరాబర్ కేసీఆర్ సొత్తే రాధాకృష్ణ కొత్తపలుకుపై వై.సతీశ్‌రెడ్డి ధ్వజం



**హైదరాబాద్, ఫిబ్రవరి 1:** ఆత్మగౌరవం కేసీఆర్ సొత్తా అని ఆంధ్రజ్యోతిలో రాధాకృష్ణ రాసిన కొత్త పలుకుపై రెడ్కో మాజీ చైర్మన్ వై.సతీశ్ రెడ్డి నిప్పులు చెరిగారు. తెలంగాణ ఆత్మ గౌరవం బరాబర్ కేసీఆర్ సొత్తే అని స్పష్టం చేశారు. ఎందుకంటే.. తెలంగాణ ఆత్మగౌరవాన్ని తమ చేతుల్లో పెట్టుకుని.. ఈ ప్రాంతాన్ని కొం దరు పాలకులు ఎడారిలా మారిస్తే.. ప్రాణాలకు తెగించి కొట్లాడి పచ్చని మాగాణంలా మార్చాడని వివరించారు.తెలంగాణ అస్తిత్వంపై జరుగుతున్న దాడి తనపై జరుగుతున్న దాడిగా భావించాడని సతీశ్ రెడ్డి తెలిపారు. తెలంగాణ బిడ్డలపై చూపుతున్న వివక్షను తనపై చూపుతున్న వివక్షగా భావించాడని అన్నారు. తెలంగాణ ప్రాంత ప్రజలను బానిసలుగా చూసి హేళన చేసిన రోజులను చూసి చలించిపోయాడని పేర్కొన్నారు. పదవులను గడ్డిపోచలా పారేసి.. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఉద్యమం చేశారని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు కానివ్వబోమని ఎంతమంది అడ్డుత గిలినా.. అడ్డంకులన్నీ దాటి తెలంగాణ ప్రజల దశాబ్దాల కల అయిన ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన ధీరుడు కేసీఆర్ అని కొనియాడారు. కాబట్టి ఖచ్చితంగా తెలంగాణ ఆత్మగౌరవం కేసీఆర్ సొత్తే అని స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని తీసుకొచ్చి పదేళ్లలోనే దేశంలోనే అగ్రగామిగా.. అభివృద్ధికి ఉదాహరణగా మార్చాడని.. తెలంగాణ గొప్పదనాన్ని ప్రపంచానికి చాటి చెప్పాడని.. కాబట్టి తెలంగాణ ఆత్మ గౌరవం కేసీఆర్ సొత్తే అని అన్నారు.వానాకాలంలోనూ గుక్కెడు నీళ్లకు అల్లాడిన నేలలో... ఎండా కాలంలోనూ గంగమ్మ పరవళ్లు తొక్కేలా చేశాడు కేసీఆర్ అని వై.సతీశ్ రెడ్డి కొనియాడారు. వలసల తో వలవల ఏడ్చిన తెలంగాణ కన్నీటిని తుడిచి.. రాష్ట్రాన్ని కడుపులో పెట్టుకుని కన్నబిడ్డలా చూసు కున్నాడని తెలిపారు. కక్షలు కార్పణ్యాలు లేకుండా అన్ని ప్రాంతాల ప్రజలను.. అన్ని వర్గాల ప్రజల ను సమానంగా చూసి.. ఒక ప్రశాంతమైన, సుభిక్షమైన తెలంగాణను నిర్మించాడు. కాబట్టి తెలంగా ణ ఆత్మగౌరవం కేసీఆర్ సొత్తే అని స్పష్టం చేశారు. దీనికి ఎవరూ సర్టిఫికేట్ ఇవ్వాల్సిన అవసరం లేదని తెలిపారు. తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్ ఉన్నారు.. కేసీఆర్ గుండెల్లో తెలంగాణ ఉందని పేర్కొన్నారు. కేసీఆర్ అంటే తెలంగాణ.. తెలంగాణ అంటే కేసీఆర్ అని అన్నారు.

# ఎర్రవల్లి ఫామ్‌హౌస్ నుంచి నందినగర్‌కు కేసీఆర్ పోలీసుల అలర్ట్



**హైదరాబాద్, ఫిబ్రవరి 1:** ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కె.చంద్రశేఖర్ రావు (కేసీఆర్) సిట్ విచారణకు హాజరుకానున్న నేపథ్యంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఆదివారం ఉదయం ఎర్రవల్లి ఫామ్‌హౌస్ నుంచి నందినగర్ నివాసానికి కేసీఆర్ చేరుకున్నారు. సిట్ విచారణ సందర్భంగా నందినగర్ నివాసం చుట్టూ భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇంటి నాలుగు వైపులా బారికేడ్లు అమర్చి, పరిసర ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహిస్తున్నారు పోలీసులు.సిట్ విచారణ మధ్యాహ్నం 3 గంటలకు నందినగర్ నివాసంలోనే జరుగనుంది. బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున చేరుకుని ఆందోళనలు చేసే అవకాశం ఉందని ఇంటెలిజెన్స్ సమాచారం ఆధారంగా పోలీసులు అప్రమత్తమయ్యారు. నిలోఫర్ కేఫ్‌తో పాటు సమీపంలోని రెస్టారెంట్లు, కమాండ్ కంట్రోల్ సెంటర్ వద్ద భద్రతను మరింత పెంచారు. రాష్ట్రవ్యాప్తంగా పోలీసులు హై అలర్ట్‌లో ఉన్నారు.ట్రాఫిక్ ఆంక్షలు విధించి, వాహనాల మళ్లింపులు చేపట్టారు. బీఆర్ఎస్ నేతలు ఈ విచారణను రాజకీయ ప్రతీకారంగా చూస్తున్నారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహా నేతలు నిరసనలకు పిలుపునిచ్చారు. అడ్డంకులన్నీ దాటి తెలంగాణ ప్రజల దశాబ్దాల కల అయిన ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన ధీరుడు కేసీఆర్ అని కొనియాడారు.అయితే శాంతియుతంగా నిరసనలు చేపట్టాలని సూచించారు. దీంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు.కేసీఆర్ నివాసానికి సిట్ టీవ్‌కేసీఆర్‌ను విచారించేందుకు సిట్ టీమ్ నందినగర్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా కేసీఆర్ ఇంట్లోని విచారణ గదిని పరిశీలించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సాంకేతిక ఆధారాలను, ఎలక్ట్రానిక్ పరికరాలను కేసీఆర్ నివాసానికి సిట్ టీమ్ తరలించింది.

# టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్‌పై బదిలీ వేటు



**అమరావతి, ఫిబ్రవరి 1 :** తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో అనిల్ కుమార్ సింఘాల్‌పై ( ఏపీ ప్రభుత్వం బదిలీ వేటు వేసింది. ఆయన స్థానంలో ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ రవిచంద్రకు టీటీడీ ఈవోగా ఫుల్ అడిషనల్ ఛార్జ్ అప్పగిస్తూ కూటమి సర్కార్ ఉత్తర్వులు జారీ చేసింది. శ్రీవారి లడ్డూ ప్రసాదంలో ఉపయోగించే నెయ్యిలో రసాయనాల మిశ్రమం కలవడంపై సీబీఐ సిట్ అధికారులు ప్రభుత్వానికి లేఖ రాశారు. ఆనాడు టీటీడీ బోర్డు తీసుకున్న నిర్ణయాలను అనిల్ కుమార్ సింఘాల్ గుడ్డిగా అమలు చేశారని లేఖలో సిట్ అధికారులు పేర్కొన్నారు. అప్పుడు, ఇప్పుడు టీటీడీ ఈవోగా అనిల్ కుమార్ సింఘాల్, ఆయన తర్వాత వచ్చిన ధర్మారెడ్డి, ఆర్థిక సలహాదారుడు బాలాజీలు విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని సిట్ అధికారులు లేఖలో ప్రస్తావించారు. ఈ క్రమంలోనే వీరిపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి సిట్ అధికారులు లేఖ రాశారు. అధ్యయనం చేసి వెంటనే అనిల్ కుమార్ సింఘాల్‌పై బదిలీ వేటు వేసింది.

# బడ్జెట్‌లో ఏపీకి భారీ నిధులు.. అమరావతికి ప్రత్యేక ప్యాకేజీ

**ఢిల్లీ, ఫిబ్రవరి 1 :** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి పునర్నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం 2026 బడ్జెట్‌లో పెద్దపీట వేసింది. మౌలిక సదుపాయాలు, గ్రామీణ అభివృద్ధి, విద్యారంగాలకు సంబంధించి స్పష్టమైన నిధుల కేటాయింపులు జరిగాయి. అమరావతి, ఏపీ మౌలిక సదుపాయాల నిధులుఅమరావతిని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకు వివిధ విభాగాల మంజూరయ్యాయి. అమరావతి ఇంటిగ్రేటెడ్



అర్బన్ డెవలప్‌మెంట్: ఐబీఆర్‌డీ ) నిధుల ద్వారా రూ. 432.09 కోట్లు. రాజధాని అభివృద్ధికిమొత్తం: సుమారు రూ. 1128.91 కోట్లు ప్రాథమి కంగా కేటాయించారు. పట్టణ తాగునీరు, మురుగునీటి పారుదల: ఏపీలోని పట్టణ ప్రాంతాల కోసం రూ. 800 కోట్లు. రహదారులు, వంతెనలు: పునర్నిర్మాణ పనుల నిమిత్తం రూ. 350 కోట్లు. గ్రామీణ రహదారులు: ఏపీ గ్రామీణ రోడ్ల ప్రాజెక్టులకు రూ. 500.99 కోట్లు. వ్యవసాయం, పరిశోధన: ప్రకృతి వ్యవసాయం ఆంధ్రప్రదేశ్‌లో ప్రకృతి సేద్యానికి ప్రోత్సాహకంగా రూ. 155.32 కోట్లు కేటాయిం చారు. విద్యాసంస్థలకు కేంద్ర గ్రాంట్లు: కేంద్ర ప్రభుత్వం పలు విభాగాల ద్వారా ఏపీలోని ప్రముఖ ప్రైవేటు, ప్రభుత్వ విద్యా సంస్థలకు పరిశోధనా గ్రాంట్లను ప్రకటించింది. అణుశక్తి విభాగం నుంచి: ఎస్ఆర్ఎం అమరావతిగీతం విశ్వవిద్యాలయం (ఆంధ్రప్రదేశ్)అంతరిక్ష విభాగం నుంచి: అంతరిక్ష పరిశోధనలు, సాంకేతికత అభివృద్ధి కోసం ఈ క్రింది సంస్థలని ఎంపిక చేసింది. వీఆర్. సిద్ధార్థ ఇంజినీరింగ్ కాలేజ్ (విజయవాడ)ట్రిపుల్ ఐటీ శ్రీసిటిగీతం బెంగళూరు

# ఈ-పంటలో రైతులే నమోదు చేసుకోవచ్చు

**- వ్యవసాయ శాఖ డైరెక్టర్ జిలానీ వెల్లడి**



**అమరావతి:** ఈ-పంట నమోదులో స్వయంగా నమోదు చేసుకోవటానికి ప్రభుత్వం రైతులకు వెసులుబాటు కల్పించిందని వ్యవసాయ శాఖ డైరెక్టర్ మనజీర్ జిలానీ వెల్లడించారు. శనివారం జిల్లా వ్యవసాయ, మార్క్‌ఫెడ్ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. జిలానీ మాట్లాడుతూ 'రైతు తాను సాగు చేస్తున్న పంటలను విధిగా ఈ-పంటలో నమోదు చేసుకోవాలి. గూగుల్ ప్లే స్టోర్ నుంచి ఏపీఏఐఎంఎస్ 2.0 మొబైల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఆధార్ నంబరు ద్వారా రిజిస్ట్రేషన్ చేసి, ఎంపీఐఎన్ సెట్ చేసుకోవాలి. ఆధార్ ఆధారంగా వెబ్‌ల్యాండ్ (ఆర్వోఆర్)తో అనుసంధానమైన రైతు భూ కమతాలు యాప్‌లో కనిపిస్తాయి. ఆర్ఎ?సకే సహాయకుడు పంట నమోదు చేయని భూముల వివరాలను రైతే స్వయంగా నమోదు చేసుకోవచ్చు. పంట నమోదు సమయంలో 20 మీటర్ల జియో రిఫరెన్స్ హద్దులతో పొలంలో ఫొటో తీసుకోవాలి. ఇందుకోసం రైతు తప్పనిసరిగా పొలంలోనే ఉండాలి. నమోదు చేసిన సమాచారాన్ని సంబంధిత ఆర్ఎ?సకే సహాయకుడి ధ్రువీకరణ కోసం పంపుతారు. పంట నమోదు స్థితిగతులపై రైతులకూ సమాచారం ఇస్తారు. ఏపీఎయిమ్స్ యాప్ ద్వారా ఆర్ఎ?సకే సిబ్బంది వివరాలన్నీ పరిశీలించి, ఆమోదిస్తారు. వివరాలు సరిగ్గా లేకపోతే గ్రీవెన్స్‌లో నమోదుకు అవకాశం ఇస్తారు. ఈ సౌకర్యాన్ని స్మార్ట్ ఫోన్ ఉన్న రైతులు వినియోగించుకోవచ్చు' అని జిలానీ తెలిపారు.

# అంబటిపై దాడి కేంద్ర హోంశాఖకు వైసీపీ ఫిర్యాదు



**అమరావతి :** వైసీపీ మాజీ మంత్రి అంబటి రాంబాబు పై దాడి, హత్యాయత్నంపై వైసీపీ కేంద్ర హోంశాఖకు ఫిర్యాదు చేసింది. రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయని ఆరోపిస్తూ లేఖ రాసిందని సీనియర్ నాయకుడు, వైసీపీ పార్లమెంటరీ నాయకుడు వైవి సుబ్బారెడ్డి వివరాలను వెల్డించారు. అంబటిపై టీడీపీ గూండాల దాడి, అరెస్టు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో ప్రతిపక్షాల నాయకుల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని ఆరోపించారు. కాపాడాల్సిన పోలీసులు ప్రేక్షక పాత్ర వహించారని, ఫలితంగా అంబటి ఇంటిపై రాళ్లు, కర్రలతో దాడికి దిగి ఆస్తులు, వాహనాలను ధ్వంసం చేశారని పేర్కొన్నారు. ఏపీలో శాంతి భద్రతల పునరుద్ధరణకు వెంటనే జోక్యం చేసుకోవాలని కోరినట్లు వివరించారు. ఏపీలో పరిస్థితులు మరింత దిగజారకుండా తగిన చర్యలు తీసుకోవాలనికోరారు.

# విజినరీ లీడర్‌కు దురదృష్టకరమైన ప్రతిపక్షం బాధాకరం: ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిపై వైసీపీ నేత అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలపై టీడీపీ నేతలు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సీఎంపై అంబటి చేసిన వ్యాఖ్యలను టీడీపీ ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఖండించారు. అలాంటి కామెంట్స్ దురదృష్టకరమన్నారు. అంబటి వ్యాఖ్యలు సరికావని.. ఆయన బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. గతంలో కూడా మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి.. చంద్రబాబు నాయుడును కాల్చి చంపాలని కామెంట్ చేశారని గుర్తుచేశారు. అంతేకాకుండా, సీఎం కుటుంబ సభ్యులను కూడా దూషించారని ఫైర్ అయ్యారు. వైసీపీ నేతల వ్యాఖ్యలు చూస్తే బాధేస్తోందన్నారు ఎంపీ. తిరుమల లడ్డు అంశాన్ని డైవర్ట్




చేసే విధంగా శనివారం (జనవరి 31) వైసీపీ నేతలు వ్యవహరించారని విమర్శించారు. వ్యవస్థలను ఇబ్బందులకు గురి చేసే విధంగా వైసీపీ నేతలు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. పక్క రాష్ట్రాలలో హుందాతనంగా ఉండే విధంగా రాజకీయాలు చేస్తున్నారని తెలిపారు. భావితరాలకు మన మాటలు మార్గదర్శకంగా ఉండాలి తప్ప తప్పుడు మార్గం ఉండకూడదని ఎంపీ సూచించారు. ఒక విజినరీ లీడర్‌కు దురదృష్టకరమైన ప్రతిపక్షం ఉండడం బాధాకరమన్నారు ఎంపీ. 18 నెలల అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసీపీ నేతలు ఇష్టం వచ్చినట్లు వ్యాఖ్యలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలను ఇబ్బందులకు గురిచేసే విధంగా వైసీపీ నేతలు వ్యవహరిస్తున్నారన్నారు. వైసీపీ నేతలకు జ్ఞానోదయం కలగాలని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు హితవుపలికారు.

# ఏపీ టూరిజానికి ఊపిరి కేంద్ర బడ్జెట్‌లో కీలక ప్రకటనలు ఆ ప్రాంతాల దశ తిరిగినట్టే

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్‌లో ఏపీకి శుభవార్తలు అందాయి. అరకు వ్యాలీలో మౌంటెన్ ట్రైన్లు, పులికాట్ సరస్సు వద్ద బర్డ్ వాచింగ్ రూట్స్ ఏర్పాటు వంటి నిర్ణయాలను ఆర్థిక మంత్రి ప్రకటించారు. ఈ నిర్ణయాలు అమలైతే ఆయా ప్రాంతాలు పర్యాటకంగా మరింత అభివృద్ధి చెందుతాయని అధికారులు చెప్తున్నారు. వీటితో పాటుగా ఏపీలో రేర్ ఎర్త్ కారిడార్ల ఏర్పాటును సైతం ఆర్థికమంత్రి ప్రకటించిన సంగతి తెలిసిందే. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగం2026 కేంద్ర బడ్జెట్?లో ఏపీకి కేంద్ర ప్రభుత్వం శుభవార్త వినిపించింది. 2026 బడ్జెట్ ప్రసంగం సందర్భంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ .. ఏపీకి గుడ్ న్యూస్ చెప్పారు. హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, జమ్మూకశ్మీర్, తూర్పు కనుమలలోని అరకు వ్యాలీ, పశ్చిమ కనుమలలోని పొదిగైమలై ప్రాంతాలలో మౌంటెన్ ట్రైన్లు ప్రవేశపెట్టనున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోందని వెల్లడించారు. అలాగే ఏపీ, తమిళనాడు, కేరళ, ఒడిశాలలో రేర్ ఎర్త్ కారిడార్లను సైతం ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. అలాగే పులికాట్ సరస్సు చుట్టూ పక్షుల అందాలను వీక్షించేలా



బర్డ్ వాచింగ్ రూట్స్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. మరోవైపు అరకు వ్యాలీకి మౌంటెన్ ట్రైయిన్లు ప్రకటించిన నేపథ్యంలో.. ఆ ప్రాంతం పర్యాటకంగా మరింత అభివృద్ధి చెందుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. పర్యాటక రంగం అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా 20 కీలకమైన ప్రాంతాలను గుర్తించిందని.. వీటిని డెవలప్ మెంట్ హబ్‌గా తీర్చిదిద్దుతామని నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ క్రమంలోనే అరకు వ్యాలీని ట్రెక్కింగ్, ఎకో టూరిజమ్, స్కిల్ డెవలప్‌మెంట్ యాక్టివిటీస్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రచిస్తున్నా రు. దీంతో అరకు వ్యాలీకి మంచిరో జులు వచ్చినట్లేన న్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నా యి. మరోవైపు కేంద్ర బడ్జెట్ 2026-27లో ఏపీకి మరిన్ని శుభవార్తలు అందాయి. రేర్ ఎర్త్ కారిడార్ల ఏర్పాటుతో పాటుగా కేంద్ర ప్రభుత్వం ఏడు హైస్పీడ్ రైల్ కారిడార్లను ప్రకటించిన సంగతి తెలిసిందే. హైదరాబాద్ - బెంగళూరు, హైదరాబాద్ చెన్నై, చెన్నై బెంగళూరు మధ్య హైస్పీడ్ రైల్ కారిడార్లను ప్రకటించారు. ఈ మూడు హైస్పీడ్ రైల్ కారిడార్లు ఏపీ మీదుగా వెళ్తాయని అధికారులు చెప్తున్నారు. మరోవైపు కేంద్ర బడ్జెట్‌పై కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ప్రశంసలు కురిపించారు. కేంద్ర బడ్జెట్ రాష్ట్ర ప్రభుత్వాలకు ఆర్థిక తోడ్పాటు అందిస్తుందన్న రామ్మోహన్ నాయుడు.. ఏపీకి అధిక కేటాయింపులు జరగటంపై హర్షం వ్యక్తం చేశారు. శ్రీకాకుళం జిల్లాలో కొబ్బరి పంటకు తోడ్పాటు అందించేలా కొబ్బరి ప్రోత్సాహక పథకం తేవటంపై సంతోషం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం ఆ ప్రాంతానికి మళ్లీ పూర్వ వైభవాన్ని తెస్తుందని రామ్మోహన్ నాయుడు ధీమా వ్యక్తం చేశారు. అలాగే జీడి పంటకు తోడ్పాటు అందించేలా బడ్జెట్ కేటా యింపులు ఉండటం శుభపరిణామని రామ్మోహన్ నాయుడు అన్నారు.

# కేంద్ర బడ్జెట్ భేష్ నిర్మలమ్మపై రామ్మోహన్ నాయుడు ప్రశంసలు

**ఢిల్లీ, ఫిబ్రవరి1:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం (ఫిబ్రవరి 1న) ఆర్థిక బడ్జెట్ 2026-27ను పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టారు. ఈ బడ్జెట్‌పై అనేక మంది ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇదే సమయంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుకూడా నిర్మలమ్మ బడ్జెట్‌ను ప్రశంసించారు. వరుసగా తొమ్మిదోసారి కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్ దేశాభివృద్ధి, ఆర్థిక క్రమశిక్షణ, మౌలిక సదుపాయాలు, విద్య, ఆరోగ్యం, రైతులు, యువత మీద ప్రత్యేక దృష్టి పెట్టారని అన్నారు. బడ్జెట్‌పై ఆయన ప్రకటన విడుదల చేశారు. విదేశీ టూర్లపై పన్ను తగ్గింపు పౌర విమానయాన రంగానికి మరింత ఊతమిస్తుందని తెలిపారు. 'ప్రధాన మంత్రి వికసిత్ భారత్' లక్ష్యాలను మరింత వేగంగా చేరుకునేందుకు సాయపడుతుందని అన్నారు. అదేవిధంగా పౌర విమానాల విడిభాగాలపై ట్యాక్స్ తగ్గించడం శుభపరిణామమని



తెలిపారు. నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ స్థిరమైన ఆర్థిక విధానంతో పాటూ పెట్టుబడులు సంస్కరణలపై ప్రత్యే దృష్టి పెట్టడం ద్వారా.. దేశానికి మరింత ప్రగతిని, సుస్థిర అభివృద్ధిని తీసుకురాగలిగిందని ఆయన అన్నారు. కొత్త ఆదాయపు పన్ను చట్టం సామాన్యులను మరింత ఆకర్షిస్తోందని రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఏడు నగరాల మధ్య హైస్పీడ్ కారిడార్లు, టూరిజం అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక, డేటా సెంటర్ల ఏర్పాటుకు తోడ్పాటు అందివ్వడం.. ఇలా బడ్జెట్ 2026-27లోని ప్రతి అంశం ప్రగతిని సూచిస్తోందని అన్నారు. 2026-27కి కేంద్ర పెట్టుబడులను గతంలో కంటే అధికంగా రూ. 12.2 లక్షల కోట్లకు పెంచడం ద్వారా ప్రభుత్వం తన విజన్ ఏంటనేది స్పష్టం చేసిందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. శ్రీకాకుళం జిల్లాలోని ప్రధాన పంటగా ఉన్న కొబ్బరి పంటకు తోడ్పాటు అందించే విధంగా తీసుకున్న నిర్ణయం.. ఉద్దాన ప్రాంతానికి మళ్లీ పూర్వ వైభవాన్ని తెస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అదే విధంగా జీడి పంటకు కూడా తోడ్పాటు నిధులు కేటాయించడం శుభపరిణామమని రామ్మోహన్ నాయుడు తెలిపారు.

# కోనసీమ కొబ్బరికి మంచి రోజులు బడ్జెట్‌లో శుభవార్త చెప్పిన నిర్మలమ్మ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** కేంద్ర బడ్జెట్ 2026-27లో కొబ్బరి సాగును ప్రోత్సహించే అనేక కార్యక్రమాలను ప్రవేశపెట్టారు. ప్రధానంగా తీరప్రాంతాల్లో ప్రత్యేక కార్యక్రమాల ద్వారా కొబ్బరి ఉత్పత్తి పెంపు, అధిక విలువ జోడింపు, రైతుల ఆదాయాన్ని పెంచడమే లక్ష్యంగా కేంద్ర ం కొత్త పథకం తీసుకొచ్చింది. కొబ్బరి ఉత్పత్తి, ప్రాసెసింగ్ కోసం ప్రత్యేక కార్యక్రమం ప్రారంభించనున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. దీని ద్వారా కొబ్బరి ఎగుమతులు, ఉత్పాదకతను పెంచడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. కోకో, జీడిపప్పుతో పాటు కొబ్బరి సాగుకు ప్రోత్సహి ంచనున్నట్లు ఆమె చెప్పారు. ఈ పథకం ద్వారా కొబ్బరి ఉత్పత్తి చేసే రాష్ట్రాల్లో రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు. తీర ప్రాంతాల్లో కొబ్బరి, గంధం చెట్ల ఏర్పాటుకు ప్రోత్సాహం, కాపులేని చెట్ల స్థానంలో కొత్తవి ఏర్పాటు, జీడిపప్పు, కోకో ఉత్పత్తి, గంధం చెట్ల వనాలు, బాదం, పైన్‌నట్స్ కోసం ప్రత్యేక పథకం ప్రవేశపెట్టారు. కాగా, ఇప్పటికే బడ్జెట్‌కు ముందు



కొబ్బరి పంటకు కనీస మద్దతు ధర పెంపును క్యాబినెట్ ఆమోదించింది. మిల్లింగ్ కొబ్బరి క్వింటాలుకు రూ. 12,027గా, బాల్ కొబ్బరి క్వింటాలుకు 12,500గా నిర్ణయించారు. కాగా, కేంద్రం ప్రకటించిన కొత్త పథకం ద్వారా కొబ్బరి అధికంగా సాగు చేసే ఆంధ్రప్రదేశ్, కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో రైతులకు ప్రయోజనం కలగనుంది. ఏపీలోని కోనసీమ, శ్రీకాకుళంలోని ఉద్దానంలో కొబ్బరి అధికంగా సాగు చేస్తున్నారు. కోనసీమలో చెట్లు పాతబడిపోవడం వల్ల రైతులు సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారు. వీటికి తోడు తెగుళ్లు, వాతావరణ మార్పులు, సాగు విస్తీర్ణం తగ్గిపోవడం ప్రధాన సమస్యలుగా మారాయి. "వ్యవసాయ ఉత్పత్తిని వైవిధ్య పరచడానికి, ఆదాయాలను పెంచడానికి, ప్రభుత్వం తీరప్రాంతాలలో కొబ్బరి, గంధం, కోకో, జీడిపప్పు, ఈశాన్యంలో అగర్వుడ్, యు వాల్నట్, బాదం, పైన్ వంటి అధిక విలువ కలిగిన పంటలకు మద్దతు ఇస్తుంది. పాత చెట్లను పునరుజ్జీవింపజేయడం, అధిక సాంద్రత గల సాగును విస్తరించడం, గ్రామీణ యువతను ప్రోత్సహించడం వాటి ద్వారా విలువ పెంపునకు ప్రత్యేక కార్యక్రమాలు దృష్టి సారిస్తాయి" అని నిర్మలా సీతారామన్ తెలిపారు. ప్రపంచంలో అతిపెద్ద కొబ్బరి ఉత్పత్తిదారు అయిన భారత్.. కొబ్బరి సాగుచేసే రాష్ట్రాల్లో కాపులేని చెట్లను మెరుగైన రకాలతో భర్తీ చేయడం వంటి చర్యల ద్వారా ఉత్పాదకతను పెంచే లక్ష్యంతో కొత్త కొబ్బరి ప్రోత్సాహక పథకాన్ని తీసుకొచ్చింది. దాదాపు 10 మిలియన్ల మంది రైతులు 30 మిలియన్ల మంది ఈ సాగుపై ఆధారపడి జీవిస్తున్నారు.

# ఏపీ హైకోర్టు సంచలన తీర్పు వారి ఎంపిక ప్రక్రియ చట్టరీత్యా చెల్లదు

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కీలక తీర్పు వెల్లడించింది. రేషన్ డీలర్ల ఎంపిక ప్రక్రియను నిలిపివేయాలని ఆదేశించింది. రేషన్ డీలర్ల ఎంపిక కోసం రాత పరీక్షతో సమానంగా ఇంటర్వ్యూకు 50 మార్కులు కేటాయించడాన్ని తప్పు పట్టిన హైకోర్టు.. కొత్త మార్గదర్శకాలు జారీ చేసేంతవరకు డీలర్ల ఎంపిక ప్రక్రియను నిలిపివేయాలంటూ ఆదేశాలు జారీ చేసింది. అయితే ఇదే అంశంపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు గతంలోనే ఆదేశాలిచ్చినా.. ప్రభుత్వం దాన్ని అమలు చేయకపోవడం పట్ల హైకోర్టు తీవ్రంగా స్పందించింది. కోర్టు ఆదేశాలకు విరుద్ధంగా జరిగిన డీలర్ల ఎంపిక ప్రక్రియ చట్టరీత్యా చెల్లదని కోర్టు స్పష్టం చేసింది. ఏపీలో రేషన్ డీలర్ నియామకం కోసం ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. అయితే రాత పరీక్షతో సమానంగా ఇంటర్వ్యూకు కూడా 50 మార్కులు కేటాయిస్తూ.. 2011లో జీవో-4ను జారీ చేసింది. అయితే హైకోర్టు అప్పుడే దీన్ని కొట్టివేసింది. అయినా సరే ప్రభుత్వం.. 50 మార్కులతోనే ఎంపిక ప్రక్రియ చేపట్టింది. దీన్ని తీవ్రంగా తప్పుపట్టిన కోర్టు.. ఇది న్యాయస్థానం ఆదేశాలను ధిక్కరించడమే అవుతుందని స్పష్టం చేసింది. కోర్టు ఆదేశాలకు విరుద్ధంగా చేపట్టిన డీలర్ల




ఎంపిక ప్రక్రియ చట్టరీత్యా చెల్లదని కోర్టు తేల్చి చెప్పింది. రేషన్ డీలర్ల ఎంపిక ప్రక్రియలో గతంలో హైకోర్టు జారీ చేసిన ఆదేశాలకు అనుగుణంగా.. మార్కులను నిర్ణయించాలని హైకోర్టు ఏపీ ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుత కేసులో పిటిషన్‌ను కొట్టేస్తూ.. ఈ అంశంలో సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును రద్దు చేస్తున్నట్లు ధర్మాసనం ప్రకటించింది. కొత్త ఎంపిక ప్రక్రియ ప్రారంభించాలంటూ ప్రభుత్వానికి కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, న్యాయమూర్తి జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం శుక్రవారం కీలక తీర్పు వెల్లడించింది. అసలేం జరిగిందంటే. 2012, ఫిబ్రవరితి 9న విజయనగరం జిల్లాలోని సాలూరులో ఉన్న షాపు నంబర్--15కు రేషన్ డీలర్‌ని నియమించేదుకుగాను పార్వతీపురం ఆర్డీవో 14 సంవత్సరాల క్రితం నోటిఫికేషన్ జారీ చేశారు. ఎంపిక ప్రక్రియలో భాగంగా రాత పరీక్షకు 50 మార్కులు.. ఇంటర్వ్యూకు 50 మార్కులు కేటాయిస్తున్నట్లు నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. ఫిబ్రవరి 9న నోటిఫికేషన్ విడుదల చేయగా.. ఫిబ్రవరి 26న రాత పరీక్ష నిర్వహించారు. ఈ క్రమంలో కోట నాగమణి అనే మహిళ రాతపరీక్షలో 50కి 50 మార్కులు సాధించారు. అయితే.. ఇంటర్వ్యూలో అర్హత సాధించలేదు. దీంతో ఆమెకు రేషన్ డీలర్ పోస్టు రాలేదు. ఈక్రమంలో రేషన్ డీలర్ ఎంపిక ప్రక్రియలో ఇంటర్వ్యూకి 50 మార్కుల కేటాయించే జీవోను సవాల్ చేస్తూ.. ఆమె హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ మొత్తం ఎంపిక ప్రక్రియ చట్టరీత్యా చెల్లదని తేల్చి చెప్పింది. కాబట్టి నాగమణి పిటిషన్‌ను కొట్టేస్తూ సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును రద్దు చేసింది. కొత్తగా ఎంపిక ప్రక్రియ ప్రారంభించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది.

# బడ్జెట్ 2026 స్వీట్ కాకుండా పెరుగు చక్కెర ఎందుకు తినిపించినట్లు?

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 01:** పార్లమెంట్‌లో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం ప్రవేశపెట్టనున్నారు. ఉదయం పార్లమెంట్‌కు వెళ్లే ముందు రాష్ట్రపతి భవన్‌కు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెళ్లారు. బడ్జెట్ పత్రాలను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు కేంద్రమంత్రి అందచేశారు. ఈ సందర్భంగా పెరుగుతో పంచదార(దహి-చీనీ) కలిపి నిర్మలా సీతారామన్‌కు రాష్ట్రపతి ముర్ము స్వయంగా తినిపించారు. దీనికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.అయితే పార్లమెంట్‌లో బడ్జెట్ పత్రాలు సమర్పించే ముందు రాష్ట్రపతి భవన్‌కు కేంద్ర ఆర్థిక మంత్రి వెళ్లడం.. వారికి రాష్ట్రపతి స్వీట్ తినిపించడం దశాబ్దాలుగా ఆనవాయితీగా కొనసాగుతూ వస్తోంది. కానీ ఈసారి మాత్రం నిర్మలా సీతారామన్‌కు రాష్ట్రపతి పంచదార కలిపిన పెరుగు తినిపించడం వెనుక ఏమైనా ఆంతర్యం ఉందా? అంటే ఉందనే చెప్పాలి. ఎందుకంటే.. పెరుగు, చక్కెర రెండు శ్రీ మహాలక్ష్మీదేవికి ప్రతిరూపాలే. ఇంకా చెప్పాలంటే.. శుభకార్యాలు చేపట్టే సమయంలో కానీ.. మంచి విషయాలు విన్న సందర్భంలోనూ




తీపి పదార్థాలను తినిపిస్తారు. అంటే అదృష్టం కలగాలని.. శుభం జరగాలని ఆశీస్సులు అందిస్తూ వీటిని తినిపిస్తుంటారు. పెరుగు.. మహాలక్ష్మీకి ప్రతిరూపంగా భావిస్తారు. పెరుగు తెలుపు వర్ణంలో ఉంటుంది. ఇది సాత్వికతకు, లక్ష్మీదేవి అనుగ్రహానికి సంకేతంగా భావిస్తారు. పెరుగు.. పాల నుంచి వస్తుంది. పాలు లక్ష్మీదేవి స్థిర నివాసంతో పాటు సంపదను సూచిస్తుంది. లక్ష్మీ పూజలో పెరుగును నైవేద్యంగా సమర్పించడం అనవాయితీగా వస్తోన్న సంగతి తెలిసిందే. చక్కెర.. చెరకుగడ నుంచి వస్తుంది. తీపి, వ్యవసాయ అభివృద్ధి, సమృద్ధికి చెరకుగడ ప్రతీకగా నిలుస్తోంది. ఇంకా చెప్పాలంటే.. లక్ష్మీదేవికి గుర్తుగా చెరకుగడను సూచిస్తారు.అంటే అష్టలక్ష్మిల్లో ఒకరైన ధాన్యలక్ష్మి చేతిలో చెరకుగడ ఉంటుందన్న విషయం అందరికీ తెలిసిందే. అంటే.. భారతదేశం వ్యవసాయ ఆధారిత దేశం. అలాంటి దేశంలో వ్యవసాయం, దానిపై ఆధారపడిన అన్ని రంగాలతో పాటు పాడి పరిశ్రమ స్వయం సమృద్ధి సాధించాలనే ఉద్దేశ్యంతో చక్కెరతో పెరుగును కలిపి కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తినిపించడం వెనుక ఉద్దేశమని చెబుతున్నారు.మహిళా సాధికారతకు మోదీ ప్రభుత్వం పెద్ద పీట వేస్తున్న సంగతి తెలిసిందే. పార్లమెంట్‌లో వరుసగా తొమ్మిదో సారి బడ్జెట్‌ను కేంద్ర మంత్రిగా నిర్మలా సీతారామన్ ఈ రోజు ప్రవేశపెడుతున్నారు. ఒక మహిళగా నిర్మలా సీతారామన్ అరుదైన రికార్డు సృష్టించారు. ఇదే వేగంతో.. ఇదే ఉత్సాహంతో.. దేశ పురోగతిలో కేంద్ర ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ భాగస్వామ్యం కావాలని ఆకాంక్షిస్తూ.. రాష్ట్రపతి ఈ పదార్థాలను తినిపించినట్లు భావించవచ్చు.

# విద్యారంగం: దేశవ్యాప్తంగా జిల్లాకొక బాలికల హాస్టల్- ఐదు యూనివర్సిటీ టౌన్‌షిప్‌లు ఏర్పాటు: బడ్జెట్‌లో నిర్మల

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 01:** దేశవ్యాప్తంగా ప్రతి జిల్లాలో బాలికల వసతి గృహం ఏర్పాటు చేయనున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించారు. ప్రధాన పారిశ్రామిక లాజిస్టిక్స్ కేంద్రాలకు సమీపంలో 5 విశ్వవిద్యాలయ టౌన్‌షిప్‌లను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. టౌన్‌షిప్‌లలో నివాస సౌకర్యాలు, పరిశోధన మౌలిక సదుపాయాలతో పాటు విశ్వవిద్యాలయాలు, కళాశాలలు ఉంటాయి. దేశవ్యాప్తంగా 15,000 కంటే ఎక్కువ పాఠశాలల్లో కంటెంట్ ల్యాబ్‌లను ఏర్పాటు చేయడానికి ముంబయిలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్రియేటివ్ టెక్నాలజీస్‌కు మద్దతు అందిస్తున్నట్లు తెలిపారు."జిల్లాకో హాస్టల్ ఉన్నత విద్యను అభ్యసించే అమ్మాయిలకు, యువతులకు సురక్షితమైన, అందుబాటులో ఉండే వసతిని నిర్ధరించడంలో సహాయపడతాయి. తద్వారా అధునాతన శాస్త్రీయ విభాగాలలో విద్యార్థుల నమోదు మెరుగుపడుతుంది"- నిర్మల, ఆర్థిక మంత్రిభారతీయ క్లినికల్ ట్రయల్ సైట్‌ల నెట్‌వర్క్ ఏర్పాటుపశువైద్య కళాశాలలు, ఆసుపత్రులు, డయాగ్నస్టిక్స్ ప్రయోగశాలలకు రుణ- సంబంధిత మూలధన సబ్సిడీ మద్దతు పథకాన్ని ఆమె ప్రకటించారు. గుజరాత్ జామ్‌నగర్‌లోని ఆయుష్ ఫార్మసీలు, ఔషధ పరీక్ష ప్రయోగశాలలు, ఔషా సంప్రదాయ వైద్య కేంద్రాన్ని అప్‌గ్రేడ్ చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. వెయ్యి కంటే ఎక్కువ గుర్తింపు పొందిన భారతీయ క్లినికల్ ట్రయల్ సైట్‌ల నెట్‌వర్క్‌ను ఏర్పాటు




చేయనున్నట్లు పేర్కొన్నారు. దివ్యాంగుల కోసం సహాయక పరికరాల ఉత్పత్తిని పెంచడానికి ఆర్టిఫిషియల్ లింబ్స్ మాన్యుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు నిధులు కేటాయించనున్నట్లు ప్రతిపాదించారు."ప్రధాన పారిశ్రామిక లాజిస్టిక్ కారిడార్ల సమీపంలోని 5 విశ్వవిద్యాలయాల టౌన్‌షిప్‌లను ఏర్పాటు చేయడంలో మా ప్రభుత్వం రాష్ట్రాలకు మద్దతు ఇస్తుంది. అనేక విశ్వవిద్యాలయాలు, కళాశాలలు, పరిశోధన సంస్థల, నైపుణ్య కేంద్రాలు, రెసిడెన్షియల్ సముదాయాలను ఈ ప్రణాళికాబద్ధమైన టౌన్‌షిప్‌లు నిర్వహిస్తాయి. ఉన్నత విద్యకు సంబంధించి స్టెమ్ సంస్థలలో ఎక్కువ గంటలు అధ్యయనం చేయడం, ప్రయోగశాలల్లో పని చేయడం వల్ల విద్యార్థినులకు సవాళ్లు ఎదురవుతాయి. అందుకే వయబిలిటీ గ్యాప్ ఫండింగ్, క్యాపిటల్ సపోర్ట్ ద్వారా ప్రతి జిల్లాలో ఒక బాలికల హాస్టల్ ఏర్పాటు చేయబడుతుంది"
- నిర్మలాసీతారామన్, కేంద్ర ఆర్థిక మంత్రివికసిత్ భారత్‌కు కీలకమైన సేవా రంగంపై దృష్టి సారించి చర్యలువిద్య నుంచి ఉపాధి, వ్యవస్థాపకత వరకు అనే స్థాయి సంఘాన్ని ఏర్పాటు చేయనున్నామని, వికసిత్ భారత్‌కు కీలకమైన సేవా రంగంపై దృష్టి సారించి చర్యలను సిఫార్సు చేయనుందని ఆర్థికమంత్రి తెలిపారు. కృత్రిమమేధతో పాటు మద్దతిచ్చేందుకు నిధులు కేటాయించనున్నట్లు నిర్మల తెలిపారు. ప్రతిపాదిత కమిటీ ఆర్థిక వృద్ధికి కీలకమైన చోదక శక్తిగా సేవల రంగంపై ప్రత్యేక దృష్టి సారించి చర్యలను సిఫార్సు చేస్తుందని నిర్మల అన్నారు.యువ భారత్ ఆకాంక్షలను నెరవేర్చడానికి స్పష్టమైన మార్గాన్ని అందించడం భారతదేశం ఆకాంక్షలను నెరవేర్చేందుకు చర్యలను అందించడానికి, ఆర్థిక వృద్ధికి కీలకమైన చోదకంగా సేవల పవర్?తో కూడిన సంస్థల స్టాండింగ్ కమిటీని ఏర్పాటు చేయాలని నేను ప్రతిపాదిస్తున్నాను" అని ఆమె చెప్పారు.కొత్త సాంకేతికతలకు మద్దతు ఇవ్వడానికి ప్రభుత్వం అనేక చర్యలు"కృత్రిమ మేధస్సుతో సహా అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు. రైతులు, మహిళలు, యువత, దివ్యాంగులతో సహా ప్రజలందరికీ కొత్త అవకాశాలను పొందేందుకు వీలుగా సాంకేతికతను స్వీకరించడం కోసం ఏఐ మిషన్, నేషనల్ క్వాంటం మిషన్, అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫండ్, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ అండ్ ఇనోవేషన్ ఫండ్‌ల ద్వారా కొత్త సాంకేతికతలకు మద్దతు ఇవ్వడానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంది" అని నిర్మల తెలిపారు.

# బడ్జెట్ 2026: 'ఖేలో ఇండియా మిషన్'కు కేంద్రం శ్రీకారం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 01:** బడ్జెట్ 2026లో భారతదేశాన్ని క్రీడా రంగంలో అగ్రగామిగా నిలిపేందుకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఓ కీలక ప్రకటన చేశారు. పదేళ్లలో భారత క్రీడారంగాన్ని సమూలంగా మార్చే లక్ష్యంతో 'ఖేలో ఇండియా మిషన్'ను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. క్రీడలను కేవలం పతకాల వరకే పరిమితం చేయకుండా ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, ఆర్థిక వృద్ధికి కీలక రంగంగా తీర్చిదిద్దడమే ఈ మిషన్ లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు.'ఖేలో ఇండియా కార్యక్రమం ద్వారా క్రీడా ప్రతిభను వ్యవస్థబద్ధంగా పెంపొందించే ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైంది. దానిని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు వచ్చే పదేళ్లలో క్రీడారంగాన్ని పూర్తిగా మార్చే 'ఖేలో ఇండియా మిషన్'ను ప్రారంభిస్తున్నాం' అని నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో తెలిపారు. ఈ ఖేలో ఇండియా మిషన్ ద్వారా అట్టడుగు స్థాయి నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి, వారికి ప్రపంచ స్థాయి శిక్షణ అందించేందుకు కేంద్ర




ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించింది.2030, 2036 లక్ష్యంగా వ్యూహాత్మక అడుగు2030లో అహ్మదాబాద్ వేదికగా జరిగే 100వ కామన్వెల్త్ గేమ్స్, అలాగే 2036 ఒలింపిక్స్ ఆతిథ్యానికి భారత్ ప్రయత్నిస్తున్న నేపథ్యంలో ఈ నిర్ణయానికి ప్రాధాన్యం సంతరించుకుంది. పదేళ్ల దీర్ఘకాలిక ప్రణాళికతో క్రీడలలో నిర్మాణాత్మక మార్పులు తీసుకురావాలని కేంద్రం భావిస్తోంది. 'ఖేలో ఇండియా'ను జాతీయ గుర్తింపులో భాగంగా మార్చడమే లక్ష్యంగా ముందుకెళ్తోంది.ఖేలో ఇండియా - ప్రయాణంయువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 2016--17లో రూపొందించిన ఈ ఖేలో ఇండియా.. 2018 జనవరిలో తొలి ఖేలో ఇండియా స్కూల్ గేమ్స్‌తో అధికారికంగా ప్రారంభమైంది. ప్రారంభంలో ఒక్క ఈవెంట్‌కే పరిమితమైన ఈ కార్యక్రమం, ప్రస్తుతం దేశవ్యాప్తంగా క్రీడా సంస్కృతిని పునరుజ్జీవింపజేసే ఉద్యమంగా మారింది. అట్టడుగు స్థాయి నుంచి ప్రతిభను గుర్తించి, శిక్షణ, మౌలిక వసతులు, ఆర్థిక సహకారం అందించడం ద్వారా ఖేలో ఇండియా ఇప్పటికే వేలాది మంది యువ క్రీడాకారులకు దారి చూపింది. ఇప్పుడు అదే కార్యక్రమాన్ని 'ఖేలో ఇండియా మిషన్'గా విస్తరించడంతో భారత క్రీడారంగంలో కొత్త యుగానికి నాంది పడినట్టేనని క్రీడావర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# అబద్ధాల కుప్ప, బెంగాల్‌కు ఒక్క పైసా విదల్చలేదు. మమతా బెనర్జీ


**న్యూఢిల్లీ:** కేంద్ర బడ్జెట్-2026పై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ విమర్శలు గుప్పించారు. కేంద్ర ప్రభుత్వం దేశాన్ని తప్పుదారి పట్టించిందని, బెంగాల్‌కు రావాల్సిన నిధుల వాటాను నిలిపివేసిందని అన్నారు. ప్రజలకు నేరుగా ప్రయోజనాలు చేకూర్చడానికి బదులుగా కొత్త ఆర్థిక కారిడార్ల పేరుతో పచ్చి అబద్ధాలు చెబుతోందని, మాటల గారడీకి పాల్పడిందని తప్పుపట్టారు.బడ్జెట్‌లో కేంద్రం ప్రస్తావించిన ప్రాజెక్టులు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇప్పటికే చేపట్టామని, మూడు కారిడార్లంటూ కేంద్రం చెబుతున్నవన్నీ అబద్ధాలేనని అన్నారు. పురులియాలో జంగల్ మహల్ జంగల్ సుందరి ప్రాజెక్టును మమతా బెనర్జీ ప్రస్తావిస్తూ, కేంద్రం నుంచి సపోర్ట్ లేకుండానే



ఈ ఎకనామిక్ కారిడార్‌ను రూ.72,000 కోట్ల పెట్టుబడితో ప్లాన్ చేశామని తెలిపారు.రూ.2 లక్షల కోట్లకు పైగా బకాయిలుబెంగాల్ నుంచి పెద్దమొత్తంలో పన్నులను కేంద్రం వసూలూ చేస్తూ రాష్ట్రానికి ఇవ్వాల్సిన బకాయిలు విడుదల చేయడంలో మాత్రం విఫలమైందని టీఎంసీ అధినేత్రి ఆరోపించారు. 'బెంగాల్‌కు వాళ్లు ఒక్క పైసా కూడా ఇవ్వలేదు. జీఎస్‌టీ అంటూ వాళ్లు మా సొమ్ములు తీసుకుంటూ మాకు డబ్బులు ఇస్తున్నట్టుగా చాలా పెద్ద మాటలు చెబుతున్నారు. అది ముమ్మాటికీ మా సొమ్మే' అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి పశ్చిమ బెంగాల్‌కు రూ.2 లక్షల కోట్లకు పైగా బకాయిలు రావాల్సి ఉన్నాయని, తమకు న్యాయబద్ధంగా రావాల్సిన నిధులను కేంద్రం నిలిపివేసిందని చెప్పారు. దేశ ఆర్థిక, రాజ్యాంగబద్ధ, సమాఖ్య వ్యవస్థను కేంద్రం ధ్వంసం చేస్తోందని, ఈ రకంగా ప్రభుత్వాన్ని నడిపే నైతిక అధికారాన్ని కేంద్రం కోల్పోయిందని మమతా బెనర్జీ తీవ్ర విమర్శలు చేశారు.ల

# ఇదొక నిస్సారమైన బడ్జెట్- ఆర్భాటమే తప్ప ఏమీ లేదు

**న్యూఢిల్లీ:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై కాంగ్రెస్ పార్టీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఇది పూర్తిగా నిస్తేజంగా ఉందని, ఆసక్తికరంగా లేదని విమర్శించింది. బడ్జెట్‌కు ముందు భారీ హైప్ సృష్టించారని, కానీ అందులో విషయం లేదని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ఎద్దేవా చేశారు. ఆదివారం ఆయన 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రసంగంపై మండిపడ్డారు. బడ్జెట్ ప్రసంగంలో పారదర్శకత లోపించిందని జైరాం రమేశ్ ఆరోపించారు. కీలకమైన పథకాలకు, కార్యక్రమాలకు నిధులు ఎంత కేటాయించారో చెప్పలేదని విమర్శించారు. 90 నిమిషాల ప్రసంగం తర్వాత చూస్తే, బడ్జెట్ అంచనాలను అందుకోవడంలో ఘోరంగా విఫలమైందని స్పష్టమవుతోందన్నారు. పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాల్సి ఉందన్నారు.అంతా డొల్ల, అంకెల గారడీజైరాం రమేశ్ 'ఎక్స్' వేదికగా బడ్జెట్ తీరును ఎండగట్టారు.



"బడ్జెట్ పత్రాలను పూర్తిగా చదవాల్సి ఉంది. కానీ మంత్రి చదివిన 90 నిమిషాల ప్రసంగం వింటేనే అర్థమైపోయింది. ఈ బడ్జెట్ అంచనాలను అందుకోవడంలో ఘోరంగా విఫలమైంది. దీనిపై చేసిన ప్రచారం అంతా ఉత్తిదే అని తెలిపోయింది. ప్రసంగంలో ఎక్కడా పారదర్శకత లేదు. కీలకమైన సంక్షేమ పథకాలకు, కార్యక్రమాలకు ఎంత డబ్బు కేటాయించారో ప్రజలకు చెప్పలేదు. కేవలం అంకెల గారడీతో మభ్యపెట్టే ప్రయత్నం చేశారు" అని జైరాం రమేశ్ విమర్శించారు.కేరళకు మొండిచేయికాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపీ శశి థరూర్ కూడా బడ్జెట్‌పై పెదవి విరిచారు. ఆయన తన సొంత రాష్ట్రం కేరళకు జరిగిన అన్యాయాన్ని ఎత్తిచూపారు. "బడ్జెట్ ప్రసంగంలో వివరాలు చాలా తక్కువగా ఉన్నాయి. కేవలం 3-4 హెడ్ లైన్స్ మాత్రమే వినిపించాయి తప్ప లోతు లేదు. మేము కేరళకు 'ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద' వస్తుందని ఆశించాం. ఆయుర్వేదానికి కేరళ పుట్టినిల్లు. మాకు ఆ సంప్రదాయం ఉంది. కానీ బడ్జెట్‌లో ఆ ఊసే లేదు. మత్స్యకారులు, కొబ్బరి గురించి ప్రస్తావించారు కానీ, కేరళ పేరు మాత్రం చెప్పలేదు. అది మాకే ఇస్తారో లేదో తెలియదు" అని థరూర్ ఆవేదన వ్యక్తం చేశారు.

# 2026 దేశ రక్షణకు అత్యంత ప్రాధాన్యత రూ.7.85 లక్షల కోట్ల బడ్జెట్


**న్యూఢిల్లీ:** దేశ రక్షణ కోసం కేంద్ర బడ్జెట్‌లో అత్యంత ప్రాధాన్యత ఇచ్చారు. ఆపరేషన్ సింధూర్, ఉగ్రవాద బెదిరింపులు, రక్షణ వ్యయంలో పెరుగుదల నేపథ్యంలో కేంద్ర ఆర్థిక మంత్రి సీతారామన్ రెండో అతి పెద్ద నిధులు కేటాయించారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికిగాను రక్షణ మంత్రిత్వ శాఖకు రూ. 7.85 లక్షల కోట్ల బడ్జెట్ మంజూరు చేశారు. ఈ




పెరిగిన మొత్తం జీడీపీలో 11 శాతానికి సమానం. 2025-26 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ రూ. 6.81 లక్షల కోట్ల కంటే ఇది ఎనిమిది శాతం ఎక్కువ.కాగా, రఫేల్ యుద్ధ విమానాలు, జలాంతరాములు, మానవరహిత వైమానిక వాహనాల కాంట్రాక్టుల వంటి అనేక ప్రధాన ప్రాజెక్టులు రక్షణ మంత్రిత్వ శాఖ పరిధిలో ఉన్నాయి. ఈ నేపథ్యంలో రక్షణ దళాల ఆధునీకరణ కోసం రూ. 2.19 లక్షల కోట్లు కేటాయించారు. గత బడ్జెట్ కంటే ఇది 21.84 శాతం అధికం. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రక్షణ మంత్రిత్వ శాఖ మూలధన వ్యయం కోసం రూ.1.8 లక్షల కోట్లు.మరోవైపు మూలధనంలో విమానాలు, ఏరో ఇంజిన్ల కోసం రూ. 63,733 కోట్లు కేటాయించారు. రక్షణ సేవల (రెవెన్యూ) కోసం బడ్జెట్ కేటాయింపును అదనంగా 17.24 శాతం పెంచారు. నిర్వహణ, మందుగుండు సామగ్రి, ఇంధనం, మరమ్మతులు మొదలైన ఖర్చులు, సహాయక సిబ్బంది జీతాలతో సహా రోజువారీ కార్యకలాపాల కోసం ఈ నిధులు వినియోగిస్తారు. పెన్షన్ల కేటాయింపును 6.53 శాతం పెంచి రూ. 1.71 లక్షల కోట్లకు చేర్చారు.కాగా, రక్షణ రంగంలోని యూనిట్ల ద్వారా నిర్వహణ, మరమ్మత్తు లేదా సమగ్ర పునరుద్ధరణ అవసరాల కోసం ఉపయోగించే విమానాల భాగాల తయారీకి దిగుమతి చేసుకునే ముడి పదార్థాలపై ప్రాథమిక కస్టమ్స్ సుంకాన్ని మాఫీ చేస్తామని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌లో ప్రతిపాదించారు.

# ఎన్నారైలకు బడ్జెట్ బూస్ట్: భారత మార్కెట్లలో పెరగనున్న పెట్టుబడులు

- **విదేశాల్లో ఉంటున్న భారతీయులకు గుడ్‌న్యూస్**
- **భారత్ స్టాక్‌మార్కెట్‌లో పెట్టుబడుల పరిమితి పెంపు**
- **మూలధన వ్యయం రూ.12.2లక్షల కోట్లకు పెంపు: నిర్మల**
- **5లక్షల జనాభా దాటిన నగరాలపై ప్రత్యేక దృష్టి: నిర్మల**




**న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 1:** కేంద్ర బడ్జెట్ 2026-27లో ప్రవాస భారతీయులకు , ఇంకా దేశ మౌలిక సదుపాయాల రంగానికి సంబంధించి ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కీలక ప్రకటనలు చేశారు. ఈ నిర్ణయాలు విదేశాల్లోని భారతీయులను స్వదేశీ మార్కెట్ల వైపు ఆకర్షించడమే కాకుండా, దేశ ఆర్థిక వ్యవస్థకు కొత్త ఉత్తేజాన్ని ఇచ్చేలా ఉన్నాయి.పెట్టుబడి పరిమితి పెంపు:గతంలో భారత కంపెనీల ఈక్విటీల్లో ప్రవాస భారతీయులు లేదా భారత సంతతి వ్యక్తుల పెట్టుబడి పరిమితి 10% ఉండగా, దానిని ఇప్పుడు 24% కి పెంచుతున్నట్లు కేంద్రం ప్రకటించింది. తద్వారా ఎన్నారైలు భారత స్టాక్ మార్కెట్‌లో పెట్టే పెట్టుబడుల పరిమితి పెంపునకు అవకాశం కల్పించారు.సులభతర పెట్టుబడులు:పోర్ట్‌ఫోలియో మేనేజ్‌మెంట్ సర్వీసెస్ (గ్రామీ) ద్వారా లిస్టెడ్ కంపెనీల్లో పెట్టుబడి పెట్టే పరిమితిని కూడా 5% నుండి 10%కి పెంచారు. దీనివల్ల విదేశాల నుంచి భారత మార్కెట్లోకి భారీగా నిధులు వచ్చే అవకాశం ఉంది.మౌలిక సదుపాయాల కల్పనకు రూ. 12.2 లక్షల కోట్లుదేశ అభివృద్ధికి వెన్నెముకగా నిలిచే మౌలిక సదుపాయాల రంగానికి (×అటత్ఖురీతీబఖ్బతీవ) ఈ బడ్జెట్‌లో పెద్దపీట వేశారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను మూలధన వ్యయాన్ని (ఖుజూవఇ)రూ. 12.2 లక్షల కోట్లు గా నిర్ణయించారు. ఇది గత ఏడాది (రూ. 11.2 లక్షల కోట్లు) కంటే సుమారు 9% ఎక్కువ. ఈ నిధులను ప్రధానంగా రైల్వేలు, రోడ్లు, హైవేలు, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టుల కోసం కేటాయించనున్నారు. ముఖ్యంగా టైర్-2, టైర్-3 నగరాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం ద్వారా ఆర్థిక వృద్ధిని వేగవంతం చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. హైదరాబాద్-బెంగళూరు, పూణే-హైదరాబాద్‌తో సహా దేశవ్యాప్తంగా 7 కొత్త హై-స్పీడ్ రైల్ కారిడార్లను ప్రకటించడం విశేషం.

# వెనిజులా నుంచి ఇండియా ఇంధనం కొనుగోలు చేస్తుంది

**న్యూయార్క్:** ఇరాన్ ముడి చమురుకు బదులుగా.. వెనిజులా నుంచి ఇండియా తన ఇంధనాన్ని కొనుగోలు చేస్తుందని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్(ణశీఅఖ్రీౕ ౦తీబఎజూ) అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఇంధన వాణిజ్యంలో మార్పులు జరిగే అవకాశాలు ఉన్న సంకేతాన్ని ట్రంప్ వినిపించారు. చమురు ఒప్పందం విషయంలో చైనాను స్వాగతిస్తున్నామని, ఆ దేశంతో డీల్ గొప్పగా ఉంటుందని,



చైనాను స్వాగతిస్తామన్న విషయం తెలిసిందే అని, ఇప్పటికే కొన్ని డీల్స్ చేసుకున్నామని, ఇండియా కూడా వస్తోందని, ఆ దేశం వెనిజులా ఇంధనాన్ని కొనుగోలు చేయనున్నదని ట్రంప్ అన్నారు.ఇరాన్‌కు బదులుగా వెనిజులా నుంచి భారత్ తన ఇంధనాన్ని ఖరీదు చేస్తుందని ట్రంప్ తెలిపారు. ఎయిర్ ఫోర్స్ వన్‌లో ప్రయాణిస్తున్న సమయంలో ఆయన రిపోర్టర్లతో ఈ విషయాన్ని తెలిపారు. ఇప్పటికే డీల్ కుదుర్చుకున్నామని, డీల్ కాన్సెప్ట్ తెలుసు అన్నారు. రష్యా నుంచి ముడి చమురు దిగుమతి తగ్గినందుకు వల్ల.. వెనిజులా నుంచి ఆయిల్‌ను కొనుగోలు చేసే ఆలోచనలో ఉన్నట్లు భారత ప్రభుత్వం ఇటీవల తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది.

# బలూచిస్తాన్‌లో 92 మంది మిలిటెంట్లు హతం: పాకిస్థాన్ మిలిటరీ

**న్యూఢిల్లీ:** బలూచిస్తాన్‌లో దాడులకు పాల్పడుతున్న మిలిటెంట్లను పాకిస్థాన్ మిలిటరీ ఏరివేస్తున్నది. ఈ నేపథ్యంలో భాగంగా చేపట్టిన ఆపరేషన్‌లో 92 మంది బలూచిస్తానీ మిలిటెంట్లను హతమార్చినట్లు పాకిస్థాన్ మిలిటరీ పేర్కొన్నది. ఈ ఆపరేషన్‌లో 15 మంది సెక్యూర్టీ సిబ్బంది, 18 మంది సాధారణ పౌరులు కూడా ప్రాణాలు కోల్పోయినట్లు మిలిటరీ వెల్లడించింది. దాడులకు తామే పాల్పడుతున్న గతంలో బలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ ప్రకటించుకున్నది. డజన్ల



సంఖ్యలో సైనికుల్ని చంపినట్లు ఆ సంస్థ ప్రకటించింది. అయితే బలూచిస్తాన్‌లో రెబల్స్, మిలిటరీ మధ్య తీవ్ర స్థాయిలో ఫైరింగ్ జరుగుతున్నది.బలూచిస్తాన్ ప్రావిన్సు రాజధాని క్వెట్టాతో పాటు సమీప నగరాల్లో జరుగుతున్న దాడులకు మిలిటెంట్లే కారణమని పాకిస్థాన్ మిలిటరీ ఆరోపించింది. బలోచిస్తాన్ బోర్డర్ సమీపంలో క్లియరెన్స్ ఆపరేషన్ చేపట్టామని, విజయవంతంగా రెబల్స్ ప్రణాళికలను దెబ్బతీసినట్లు పాక్ మిలిటరీ పేర్కొన్నది. క్వెట్టాలో కీలకమైన బిల్డింగ్‌లు, రోడ్లను సీజ్ చేశారు. మొబైల్ ఫోన్ సర్వీసులను నిలిపివేశారు. ఆపరేషన్ సమయంలో రైళ్ల రాకపోకలను కూడా ఆపేశారు. ఉగ్రవాదాన్ని పూర్తిగా నిర్మూలించే వరకు తమ పోరాటం ఆగదు అని పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ అన్నారు.

# మనిషి..'ఛీ' 'ఛీ'

అంతరిక్షాన్ని ఆసాంతం..
జయించానంటూ కాలర్ ఎగరేస్తాడు
సూక్ష్మ వైరస్ వెంటపడితే..
ఇంట్లో దూరి దాక్కుంటాడు !

భూగోళాన్ని అంతర్జాల వలలో..
చుట్ట చుట్టి పడేస్తానంటాడు
భూమాతను కాలుష్య కంపుతో..
నరక కూపంగా మార్చేస్తాడు !

నీతి న్యాయం అంటూ..
యమ ఫోజులు కొట్టేస్తాడు
వెనక చేరి పదునైన కత్తులతో..
వెన్నుపోటు పొడిచేస్తాడు !

ఉన్నత చదువులు చదివి..
అన్ని తెలుసంటూ నరుకుతాడు
సంస్కార బుద్ధి హీనుడై...
మృగాడిగా క్రూరత్వం ప్రదర్శిస్తాడు !

గాలిలో తేలిపోతానంటూ..
ప్రగల్భాలు పలుకుతాడు నరుడు
మాట మీద నిలబడడం మరిచి...
జంతువును తలపింపజేస్తాడు !

మంచి చెడ్డల్ని నేర్చి..
దుర్మార్గ ఆలోచనలు చేస్తాడు
అమ్మ రొమ్ము పాలు తాగి ఎదిగి..
తల్లి రొమ్మును తన్నేస్తాడు మని(షి)ఛీ !

సకలం తెలుసని..
మురిసి మెరిసి పోతాడు
అక్షర జ్ఞానం ఎంతున్నా..
అపర అజ్ఞాని అనిపించుకుంటాడు !

ఇకమతుల నవ్య నరుడు
అందితే జుట్టు లేదంటే కాళ్ళు
తను నిర్మించుకున్న సాంకేతిక వలలో..
తానే చిక్కి గిలగిల కొట్టుకుంటున్నాడు !

మధుపాళీ
9949700037

# పౌర సమాజ భవిష్యత్తుకు చిత్తడి నేలల పరిరక్షణ

**(02 ఫిబ్రవరి "ప్రపంచ చిత్తడి నేలల దినం" సందర్భంగా)**

నేలపై అన్ని కాలాల్లో నీరు నిలువ ఉండగల చిన్న లేదా పెద్ద ప్రాంతాలను 'చిత్తడి నేలలు' లేదా 'వెట్‌ల్యాండ్స్' అని పిలుస్తాం. చిత్తడి నేలలు పౌర సమాజానికి, జంతు వృక్ష జాలానికి అనేక ప్రయోజనాలను కల్పిస్తూనే పలు ఇతర సేవలను అందిస్తాయి. సరళ మానవ జీవనానికి చిత్తడి నేలల పరిరక్షణ అతి ముఖ్యం. మానవ తప్పిదాలు, అవగాహన లోపాలతో చిత్తడి నేలల వైశాల్యం క్రమంగా తరగడంతో వాటి పరిరక్షణకు అధిక ప్రాధాన్యం ఇవ్వడం అనే లక్ష్యాలను అధిగమించడానికి ప్రతి ఏట 02 ఫిబ్రవరి రోజున విశ్వ మానవాళి "ప్రపంచ చిత్తడి నేలల దినం (వరల్డ్ వెట్‌ల్యాండ్స్ డే)" నిర్వహించుట ఆనవాయితీగా మారింది. 1997 నుంచి ఐరాస నేతృత్వంలో నిర్వహిస్తున్న ప్రపంచ చిత్తడి నేలల దినం-2026 ఇతివృత్తంగా "చిత్తడి నేలలు,సాంప్రదాయ విజ్ఞానం:సాంస్కృతిక వారసత్వ సంబరాలు" అనే అంశాన్ని తీసుకోవడం జరిగింది. మానవాళికి, భూగోళానికి అనేక ప్రయోజనాలను కలిగిస్తున్న చిత్తడి నేలల రక్షణ బాధ్యతలను తీసుకోవడం ప్రభుత్వాల, ప్రజల కనీస కర్తవ్యమని తెలపడానికి ఈ వేదికలు ఉపయోగించుకోవడం కొనసాగుతుంది.

ప్రపంచవ్యాప్తంగా "రామ్సర్ చిత్తడి నేలల" గుర్తింపు:

1700 సంవత్సరం నుంచి నేటి వరకు దాదాపు 90 శాతం వరకు చిత్తడి నేలలు తరిగిపోయాయని, గత 50 ఏండ్లలో 30 శాతం తగ్గాయని ఆధునిక అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. చిత్తడి నేలల ప్రయోజనాలను గుర్తించిన ప్రపంచ దేశాలు వాటి పరిరక్షణ ప్రాధాన్యతలను చర్చించడానికి 02 ఫిబ్రవరి 1971న "చిత్తడి నేలల సదస్సు" లేదా "రామ్సర్ సదస్సు" తొలిసారి నిర్వహించి పలు మార్గదర్శకాలను రూపొందించింది. దీనికి తోడుగా ప్రపంచవ్యాప్తంగా విస్తరించిన చిత్తడి నేలలను గుర్తించి "రామ్సర్ చిత్తడి నేలలు"గా ఒక జాబితా తయారు చేయడం జరిగింది. ఇప్పటి వరకు ప్రపంచవ్యాప్తంగా 2,400 చిత్తడి నేలల ప్రాంతాలను గుర్తించారు. అందులో 85 రామ్సర్ చిత్తడి నేలలు భారత్‌లో ఉన్నారు. భారత దేశంలో అత్యధికంగా తమిళనాడులో 18, యూపీలో 10 ఉండగా, మన తెలుగు రాష్ట్రాల్లో ఆంధ్ర ప్రదేశ్‌లోని కొల్లూరు సరస్సు మాత్రమే రామ్సర్ సైట్‌గా గుర్తింపు పొందింది. అటవీ ప్రాంతాలతో పోల్చితే చిత్తడి నేలలు మూడు రెట్లు అధిక వేగంతో తరిగిపోవడం గమనించారు.

చిత్తడి నేలల ప్రధాన బహుళ ప్రయోజనాలు:

చిత్తడి నేలల ముఖ్య ప్రయోజనాల్లో నేల కోతలను అరికట్టడం, జీవ వైవిధ్య పరిరక్షణ, అనేక జంతువులు/వృక్షాలు/పక్షులకు ఆనవాలుగా పని చేయడం, నీటి సంరక్షణ, నీటి శుద్ధి, సాంస్కృతిక క్షేత్రాలుగా ఉపయోగపడడం, మానవాళి శ్రేయస్సు, నీటి సరఫరా, జీవావరణ వ్యవస్థలను కాపాడడం, జీవనోపాధిని కల్పించడం, ఉద్యోగాల కల్పన, తుఫానుల సమయంలో అధిక నష్ట నివారణ, కార్బన్ నిల్వలు పెంచడం, వాతావరణ సానుకూల మార్పులకు దోహదపడటం, మానవ శారీరక మానసిక ఆరోగ్య సంరక్షణ, పర్యాటకాభివృద్ధి, వినోద ప్రదేశాలుగా సేవలు అందించడం లాంటివి వస్తాయి. చిత్తడి నేలలను ఆవాసాలుగా చేసుకొని వృక్ష జాతులు, చేపలు, ఉభయచరాలు, సరీసృపాలు, క్షీరదాలు, పక్షులు లాంటి అనేక జీవులు మనగలుగుతున్నాయి. జీవావరణ వ్యవస్థలో అతి సున్నితమైన చిత్తడి నేలలు పర్యావరణ, వాతావరణ మార్పులతో సులభంగా ప్రభావితం అవుతాయని గమనించాలి. ఏ చిన్న ప్రతికూల మార్పు వచ్చినా చిత్తడి నేలలు వేగంగా ప్రమాదకర స్థాయిలో కరిగిపోతాయని తెలుసుకోవాలి. చిత్తడి నేలల పరిరక్షణకు మనం తీసుకుంటున్న చర్యలను సమీక్షించుకుంటూ, వాటిని కాపాడుకోవడానికి శాశ్వత చర్యలను తీసుకుంటూ, మన ఆరోగ్యకర మనుగడకు మనమే పునాదులు వేసుకుందాం, చిత్తడి నేలలను చిత్తశుద్ధితో పరిరక్షించుకుందాం.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

# అన్నదాతకు 'బడ్జెట్' భరోసా: సాగు రంగానికి కేంద్రం పెద్దపీట



**హైదరాబాద్:** కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ రైతులకు పూర్తి భరోసా కల్పించేలా ఉందని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. 2013-14లో కేవలం 21,933 కోట్లుగా ఉన్న వ్యవసాయ బడ్జెట్, నేడు సుమారు ఎనిమిదింతలు పెరిగి 1.62 లక్షల కోట్లకు చేరడం శుభపరిణామం. తెలంగాణ పత్తికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చేందుకు ప్రత్యేక 'టెక్స్‌టైల్ క్రాప్ మిషన్'ను ప్రకటించడం, రాష్ట్రంలో కొత్తగా క్వాలిటీ టెస్టింగ్ సెంటర్ల ఏర్పాటుకు పూనుకోవడం అభినందనీయం. నూనెగింజల జాతీయ మిషన్ కింద తెలంగాణలోని ఆయిల్ పామ్ తోటలకు భారీగా సబ్సిడీలు అందనున్నాయి. ఉమ్మడి ఆదిలాబాద్ నిజామాబాద్ సోయాబీన్ సాగుకు కూడా ఊతం అందనుంది ఖమ్మం, వరంగల్ మిర్చి రైతులకు, నిజామాబాద్ పసుపు రైతులకు మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా ఎగుమతి చేసుకునేలా అగ్రి ఎక్స్‌పోర్ట్ జోన్ లకు నిధుల కేటాయింపు జరిగింది. హైదరాబాద్‌లోని ఐఐఎంఆర్ (IIMR) కు నిధుల పెంపు ద్వారా తెలంగాణ చిరుధాన్యాల 'శ్రీ అన్న' సాగులో దేశానికే దిక్సూచిగా మారనుంది.డిజిటల్ వ్యవసాయం: 60 లక్షల మంది రైతులకు డిజిటల్ ఐడీల ద్వారా పట్టా రైతులతో పాటు కౌలు రైతులకు కూడా సులభంగా రుణాలు అందనున్నాయి.

# మూడు కర్తవ్యాలే లక్ష్యంగా కేంద్ర బడ్జెట్....



**కరీంనగర్:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ సబ్ కా సాత్ , సబ్ కా వికాస్ , సమ్మిళిత ఆర్థిక అభివృద్ధి, ప్రజలందరి ఆకాంక్షల్ని నెరవేర్చడం లాంటి మూడు కర్తవ్యాలే లక్ష్యంగా చారిత్రమైన బడ్జెట్ ను ప్రవేశపెట్టారని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. బడ్జెట్ కేటాయింపులపై హర్షం వ్యక్తం చేస్తూ గంగాడి కృష్ణారెడ్డి ఆదివారం రోజున మీడియాకు ప్రకటన విడుదల చేశారు. వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా , ప్రపంచ మార్కెట్లో పోటీ పడేవిధంగా, భారత ఆర్థిక ప్రయాణం స్థిరంగా స్థిరంగా కొనసాగించే విధంగా అద్భుతమైన బడ్జెట్ ప్రవేశపెట్టారని తెలిపారు. బడ్జెట్ ప్రధానంగా ఉపాధి కల్పన, మధ్యతరగతికి ఊరట, టెక్నాలజీ అభివృద్ధి పై దృష్టి సారించిందన్నారు. ఆదాయపు పన్ను, వ్యక్తిగత ఆర్థిక అంశాలు, వేతన జీవులకు ప్రయోజనం చేకూర్చేలా కొత్త పన్ను విధానంలో మరిన్ని మార్పులు చేయడం శుభపరిణామన్నారు. ఉపాధి, నైపుణ్య అభివృద్ధి నిరుద్యోగాను తగ్గించేందుకు ప్రభుత్వం ఐదు ప్రధాన పథకాలను బడ్జెట్లో ప్రకటించడం హర్షనీయమన్నారు. వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, డిజిటల్ అగ్రికల్చర్ వచ్చే మూడేళ్లలో 6 కోట్ల మంది రైతులకు డిజిటల్ పద్ధతిలో భూమి వివరాలు, పంటల నమోదు కల్పించడం, కోటి మంది రైతులకు ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లించేలా ప్రోత్సాహం అందించడం , నూనె గింజల సాగును పెంచేందుకు ఆత్మనిర్భర్ ఆయిల్ సీడ్స్ అభియాన్ బలోపేతం లాంటి చర్యలు వ్యవసాయ రంగానికి నూతన ఉత్తేజం ఇచ్చేలా ఉన్నాయన్నారు. బడ్జెట్ కేటాయింపుల పట్ల బిజెపి జిల్లా శాఖ పక్షాన హర్షం వ్యక్తం చేస్తూ, ప్రధాని మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా చెప్పారు.

# రాముడి ఆశీస్సులతో రాంనగర్ ఎన్నికల బరిలో శ్రీకాంత్ గౌడ్



**సంగారెడ్డి:** సంగారెడ్డి మున్సిపల్ లో జరుగుతున్న ఎన్నికల్లో 22 వవార్డ్ లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా ముకురాల శ్రీకాంత్ గౌడ్ ఎన్నికల భారీలో నిలబడుతున్నారు.కాంగ్రెస్ అభ్యర్థిగా చెన్నమ్మ సత్తన్న కొడుకు ముకురాల శ్రీకాంత్ గౌడ్ బరిలో నిలిచారు. 20 ఏళ్లుగా ఎన్ఎస్ యూఐ విద్యార్థి నేతగా శ్రీకాంత్ గౌడ్ కు మంచి గుర్తింపు ఉన్నది. రామ్ నగర్ లో పుట్టి, పెరిగిన శ్రీకాంత్ గౌడ్. జగ్గారెడ్డి శిష్యుడిగా పెరిగారు. శ్రీకాంత్ గౌడ్ రామ్ నగర్ కౌన్సిలర్ అభ్యర్థిగా టికెట్ ఇవ్వడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ..రాముడి ఆశీస్సులతో మంచి మెజారిటీతో గెలిపించాలని కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

# 50 వ డివిజన్లో ఇంటింటా విస్తృత ప్రచారం చేపట్టిన బీజేపీ కార్పొరేటర్ అభ్యర్థి బోయినపల్లి ప్రవీణ్ రావు...





**కరీంనగర్** పట్టణం 50 వ డివిజన్లో బీజేపీ కార్పొరేటర్ అభ్యర్థి బోయినపల్లి ప్రవీణ్ రావు ఆదివారం రోజున ఇంటింటా విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా బోయినపల్లి ప్రవీణ్ రావు మాట్లాడుతూ 2014 లో కేంద్రంలోఅధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం , ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారథ్యంలో కరీంనగర్ అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. కరీంనగర్ను స్మార్ట్ సిటీ హోదా ఇచ్చిందని, గత 11 ఏళ్లుగా కరీంనగర్ పట్టణ అభివృద్ధి కోసం మోదీ ప్రభుత్వం వందల కోట్ల నిధులను కేటాయించిందన్నారు. నిధుల కేటాయింపు కోసం కరీంనగర్ పార్లమెంటు సభ్యులు, కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ఎంతో కృషి చేశారన్నారు. కరీంనగర్ పట్టణ అభివృద్ధి కోసంమోడీ ప్రభుత్వం కేటాయించిన నిధుల గురించి గ్రహించి, జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో బిజెపికి అండగా నిలవాలని కోరారు.కరీంనగర్ పట్టణ అభివృద్ధి కోసం, నగర రూపురేఖలు మార్చడానికి ప్రయత్నించింది మాత్రం కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వమనేది నగ్న సత్యమన్నారు.కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పగ్గాలు నాడు బీఆర్ఎస్ చేతిలో ఉన్న , బిజెపి అధికారం లో లేకపోయినా కరీంనగర్ పట్టణ అభివృద్ధి కోసమే నిరంతరం ఆలోచన చేసిందని, ఆ దిశగానే వందల కోట్ల నిధులతో కరీంనగర్ అభివృద్ధి కోసం కృషి చేసిన బీజేపీకి ఈ మున్సిపల్ ఎన్నికల్లో ఒక అవకాశం ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ , కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ సహాయ సహకారాలతో పట్టణం, 50 వ మరింత శరవేగంగా అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు.

# ప్రారంభమైన అమ్మవారి పెద్ద తిరునాళ్ల...





**ఎన్టీఆర్ జిల్లా ఫిబ్రవరి 1** పెనుగంచిప్రోలు గ్రామంలో వెలసేసి ఉన్న శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవాలయంలో,ఈరోజు ఉదయం అఖండ జ్యోతి స్థాపనతో ప్రారంభమైన పెద్ద తిరునాళ్ళ,అనంతరం హోమగుండ ప్రజ్వలన, ఇరుముడి కార్యక్రమాన్ని కూడా ప్రారంభించారు,ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఽ కార్యనిర్వహణ అధికారి మహేశ్వర్ రెడ్డి,ఈఈ రమ, ఉత్సవ కమిటీ చైర్మన్ చుంచు. రమేష్ బాబు మరియు ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు,ఇరుముడి సమర్పణకై బారులు తీరిన దీక్షా స్వాములు.భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసిన దేవస్థాన అధికారులు.

# అంబటి రాంబాబు పైజరిగిన దాడిని తీవ్రంగా ఖండించిన పెనుగంచిప్రోలు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు..



**ఎన్టీఆర్ జిల్లా ఫిబ్రవరి 1**

పెనుగంచిప్రోలు గ్రామంలో ని ఈరోజు న పెనుగంచిప్రోలు మండల పార్టీ కేంద్రాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు గుంటూరు లో జరిగిన దాడిని ఖండిస్తూ ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, కాపు నేత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబటి రాంబాబు పై ఈరోజు జరిగిన దాడిని ఖండించిన పెనుగంచిప్రోలు మండల వైసీపీ మాజీ అధ్యక్షులు వూట్ల నాగేశ్వరావు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబటి రాంబాబు పై దాడి చేయడం హేయమైన చర్య అని అన్నారు. రాష్ట్రంలో వైసిపి నాయకులకు రక్షణ కరువైందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రెడ్ బుక్ రాజ్యాంగం అవలంబిస్తున్నారని తద్వారా అటవిక పాలన జరుగుతుందన్నారు. అంబటి రాంబాబు పై దాడి చేసినటువంటి వ్యక్తులపై వెంటనే క్రిమినల్ కేసులు బనాయించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర బిసి సెల్ ప్రధాన కార్యదర్శి బత్తుల రామారావు మాట్లాడుతూ దీనికి పూర్తి బాధ్యత ముఖ్యమంత్రి చంద్రబాబు ,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దేనని ఇలాంటి సంఘటనపై ప్రజలంతా పునరాలోచించాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటివి జరిగితే సమాజం చూస్తూ ఊరుకోదని తెలిపారు. పెనుగంచిప్రోలు గ్రామ పార్టీ అధ్యక్షులు గుడిమెట్ల శంకర్ మాట్లాడుతూ మీరు వైసీపీ నాయకులను, కార్యకర్తలను ఎన్ని ఇబ్బందులకు గురిచేసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత, మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి మీద ప్రేమ తగ్గదని, ఇలాంటి రెడ్ బుక్ పరిపాలన మీద రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సెల్ ఉపాధ్యక్షులు చేని రాంబాబు , నియోజక వర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు దేరేంగుల శ్రీను , మండల సోషల్ మీడియా కన్వీనర్ నల్లబోతుల వెంకటేష్ , గ్రామ యువజ న విభాగం అధ్యక్షులు మల్లెబోయిన సైదులు , గ్రామ ఎస్సి సెల్ అధ్యక్షులు చింతమాల రాంబాబు ,తదితరులు పాల్గొన్నారు..

# అంబటి రాంబాబు పై టిడిపి గుండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం.

**జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు**



**ఎన్టీఆర్ జిల్లా ఫిబ్రవరి 1**

జగ్గయ్యపేట పట్టణంలోని నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గం ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయి రాష్ట్రం ఒక జంగిలి రాజ్యంగా తయారైంది మాజీ మంత్రి అంబటి రాంబాబు ఇంటిపై టీడీపీ గూండాలు, కార్యకర్తలు దాడి చేసి, ఇల్లు ధ్వంసం చేశారు. ఆయనపై, ఆయన కుటుంబ సభ్యులపై హత్యాయత్నం చేశారు. రాష్ట్రంలో జంగిల్ రాజ్ ప్రభుత్వం నడుస్తోంది అని మరోసారి రుజువైందని పేర్కొన్నారు.

# వైష్ణవి ని అభినందించి, శాలువాతో సత్కరించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) దంపతులు



**ఎన్టీఆర్ జిల్లా ఫిబ్రవరి 1** జగ్గయ్యపేట పట్టణం శాంతినగర్‌కు చెందిన దేచుపాలెం ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ అంగాజాల రవీంద్ర బాబు కుమార్తె వైష్ణవి ప్రతిష్టాత్మకమైన గ్రూప్--1 పరీక్షల్లో ప్రతిభ చూపి, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ స్టేట్ టాక్స్ ఆఫీసర్ (డిప్యూటీ కలెక్టర్ ర్యాంక్)గా ఎంపికై జగ్గయ్యపేటకు గర్వకారణంగా నిలిచారు.ప్రస్తుతం జగ్గయ్యపేట మండలం షేర్ మహమ్మద్ పేట గ్రామంలోని ఆలయం ఈవోగా విధులు నిర్వర్తిస్తూ ఈ ఘన విజయం సాధించడం విశేషం.ఈ సందర్భంగా వైష్ణవి కుటుంబ సభ్యులతో కలిసి ఈరోజు స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) , శ్రీరాం శ్రీదేవి (అమ్మాజీ) దంపతులు వైష్ణవి గారిని శాలువాతో సత్కరించి, భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని హృదయపూర్వకంగా అభినందనలు తెలిపారు. ఆమె విజయం జగ్గయ్యపేట ప్రాంత యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గింజుపల్లి రమేష్, బండిపాలెం గ్రామ సొసైటీ చైర్మన్ బొల్లేడి అప్పారావు తదితర ప్రముఖులు పాల్గొని వైష్ణవి ని అభినందించారు.

# పోలవరం జిల్లా లో సంసారిస్తున్న పెద్ద పులి...




**దేవీపట్నం :** పోలవరం జిల్లా దేవీపట్నం మండలం పెద కొండేపూడి గ్రామం లో పెద్ద పులి సంచారిస్తున్నట్లు, అది మన సరిహద్దు గ్రామలైన పి.గొందురు, గండికోట, నేలకోట ఆర్‌డఆర్ కాలనీ దాని చుట్టుప్రక్కల ప్రాంతాలు వచ్చే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తం గా ఉండాలి అని అటవీ శాఖ వారు తెలియపర్చియున్నారు. కావున పి. గొందురు, గండికోట, నేలకోట ప్రజలు చీకటి పడితే బయట తిరగకుండా ఇళ్ళవద్దే అప్రమత్తం గా ఉండాలి అని తెలియపర్చుకోవడమైనది.

## ఉప్పాడ కొత్తపల్లి మండలం జనసేన అధ్యక్షుడు అక్షయ్ కి స్వాగతం పలికిన శ్రీరాంపురం

**జనసేన నాయకుడు శివాజీ,**



**కాకినాడ జిల్లా :** ఉప్పాడ కొత్తపల్లి మండలం శ్రీరాంపురంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు ఎన్నికలలో 257కి 57 ఆధిపత్యంతో ఘన విజయం సాధించిన రావు అక్షయ్ కి, శ్రీరామ్ పురం జనసేన నాయకుడు, పీర్ల శివాజీ, బాన సంసారాలతో ఘన స్వాగతం పలికారు. తదుపరి ఆడపడుచులతో హారతులు అందుకోగా కేకు కటింగ్ చేసి గెలిసిన ఆనందాన్ని పంచుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై ప్రేమ అనురాగాలు చూపించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ. నా తరపునుండి జనసేన పార్టీ తరపునుండి ఆడపడుచులకు అక్క చెల్లెళ్లకు, అన్నదమ్ములకు పార్టీ అండ గా నిలుస్తుందని ఆయన ఆవేదం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసేన యూత్ సభ్యులు ఆడపడుచులు, తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## కల్లుమడిలో వింత: వేప చెట్టు నుండి 'కల్లు' ధార..



**కల్లుమడి ఫిబ్రవరి 1:** అనంతపురం జిల్లా సింగనమల మండలం కల్లుమడి గ్రామంలో ఒక అరుదైన దృశ్యం చోటుచేసుకుంటోంది. గ్రామంలోని ఒక వేప చెట్టు నుండి గత 15 రోజులుగా నిరంతరాయంగా కల్లు ధారలా కారుతోంది. ఈ ద్రవం కారుతున్న చోట అసలైన కల్లు లాగే ఘాటైన వాసన వస్తుండటం విశేషం.వింత వాసన.. వింత అనుభవం ఈ వేప చెట్టు నుండి కారుతున్న ద్రవం రంగులోనూ, వాసనలోనూ కల్లును పోలి ఉండటంతో స్థానికులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. సాధారణంగా వేప చేదుగా ఉంటుంది, కానీ ఇలా కల్లు వాసనతో ద్రవం రావడం వింతగా ఉందని అక్కడికి వెళ్లి చూసిన వారు చెబుతున్నారు. ఈ వార్త తెలిసిన గ్రామస్తులు ఆ చెట్టు వద్దకు వెళ్లి ఈ వింతను ఆసక్తిగా తిలకిస్తున్నారు.పూజలు: గ్రామంలోని కొందరు మహిళలు ఈ చెట్టును దైవ స్వరూపంగా భావిస్తూ పసుపు, కుంకుమలతో పూజలు చేస్తున్నారు.నిరంతర ధార: గత రెండు వారాలుగా విరామం లేకుండా ఈ కల్లు కారుతూనే ఉండటం గమనార్హం

### ఏలూరు పడమర వీధి జాతర ముగింపు సందర్భంగా నగర పాలక సంస్థ మేయర్ శ్రీమతి షేక్ నూర్జహాన్ పెదబాబు కుటుంబ సభ్యులతో కలసి అమ్మవార్ల మేడలు వద్దకువెళ్లి కుంభం సమర్పించి మొక్కుబడి తీర్చుకున్నారు.



**ఏలూరు, ఫిబ్రవరి 01** ఈ సందర్భంగా మేయర్ నూర్జహాన్ పెదబాబు మాట్లాడుతూ మరలా ఏడు సంవత్సరాల వరకు గుర్తుండే విధంగా 100 రోజులకు పైగా కార్యక్రమాలు అత్యంత వైభవంగా భక్తి పరవశించే విధంగా నిర్వహించారని మేయర్ నూర్జహాన్ పెదబాబు అన్నారు. కుంభం పోసే కార్యక్రమానికి అద్భుతంగా ఏర్పాట్లు చేశారని కమిటీ వారిని మేయర్ నూర్జహాన్ పెదబాబు కొనియాడారు. ఏలూరు పట్టణమంతా వివిధ ప్రాంతాలు రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులతో నిండిపోయింది అన్నారు. జిల్లా ఎస్పీ గారు స్వయ పర్యవేక్షణలో ట్రాఫిక్ నియంత్రణ సక్రమంగా జరుగుతుందని మేయర్ నూర్జహాన్ పెదబాబు అన్నారు. కుంభం పోసే కార్యక్రమానికి ఏ విధంగా భక్తులు సహకరించారో రేపు జరిగే కొర్ల బండి ఊరేగింపు కార్యక్రమానికి భక్తులు పూర్తిగా సహకరించి పడమర వీధి అమ్మవార్లు జాతర విజయవంతం చేయాలని భక్తులను మేయర్ నూర్జహాన్ పెదబాబు కోరారు ...

## ఆర్టీసీ ఎండీ శ్రీ ద్వారకా తిరుమల రావు పదవీ విరమణ అభినందన సభ..

**ముఖ్య అతిథిగా హాజరై శుభాకాంక్షలు తెలియజేసిన ఏపీఎస్ఆర్టీసీ జోన్ 2 చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు ..**



**విజయవాడ, ఫిబ్రవరి 01** ఏపీఎస్ ఆర్టీసీలో ఆర్టీసీ ఎండీగా బాధ్యతలు నిర్వహిస్తున్న శ్రీ ద్వారకా తిరుమల రావు పదవీ విరమణ అభినందన సభ శనివారం విజయవాడ ఆర్టీసీ ప్రధాన కార్యాలయంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ రెడ్డి అప్పల నాయుడు హాజరై ఉద్యోగ విరమణ చేస్తున్న ఎండీ శ్రీ ద్వారకా తిరుమల రావు ఆర్టీసీకి చేసిన సేవలు అనిర్వచనీయమని కొనియాడారు. అనంతరం ద్వారకా తిరుమల రావుని సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.. నీతి నిజాయితీతో ఇంతకాలం వారు ఉద్యోగ బాధ్యతలు నిర్వహించారన్నారు.. పదవీ విరమణ అనంతరం వారు ఆయురారోగ్యాలతో భగవంతుని ఆశీస్సులతో గడపాలని అభిప్రాయం వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో పలువురు ఆర్టీసీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు..

# ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై వైసీపీ నాయకుడు అంబటి రాంబాబు వ్యక్తిగత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండించిన ఎమ్మెల్యే రోషన్ కుమార్




**ఏలూరు జిల్లా :** శాసనసభ్యులు వారి కార్యాలయం చింతలపూడి నందు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసిన శాసనసభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్ అభివృద్ధి ప్రదాత,రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌ శ్రీశ్రీ శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని వైసిపి నాయకుడు అంబటి రాంబాబు బూతు పదజాలంతో దూషించడం, ప్రశాంతంగా ఉన్న రాష్ట్రంలో అశాంతిని రేకెత్తించడం పట్ల చింతలపూడి శాసన సభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్ తీవ్రంగా ఖండించారు ఈనాడు రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా ఆయన ఘనతను, కీర్తిని చాటుతుంటే ఓర్వలేక ఈర్షతో అసభ్యకర పదజాలంతో సభ్య సమాజం తలవంచుకునే విధంగా అనైతికమైన విధానంలో మీడియా ముందుకు వ్యాఖ్యానాలు చేయడం వైసిపి నీచ, దిగజారుడు రాజకీయాలకు పరాకాష్ట అని తెలియజేస్తున్నాము రాంబాబు తన జన్మ రహస్యం దాచుకోలేక అలాంటి పదజాలాన్ని ఎదుటివారిపై ప్రయోగిస్తున్నారని తన అవివేకాన్ని ఈ విధంగా బహిర్గతం చేసుకుంటున్నారని రోషన్ కుమార్ విమర్శించారు తెలుగు ప్రజలు సిగ్గుపడేలా రాజకీయా లలో మునుపెన్నడూ ఎవరు ఏ స్థాయిలోనూ వాడని బూతు పదజాలాలు, అప్రజాశ్రీ స్వామిక విధానాలకు వైయస్సార్ పార్టీ తెర తీసిందని ఆయనశ్రీ ధ్వజమెత్తారు. రాజకీయాలలో వ్యక్తిగత దూషణలకు తావులేదు అలాంటిది వైసిపి నాయకులు ఆక్రోసంతో శాంతిభద్రతలో విఘాతం కలిగే విధంగా విమర్శించడం, ప్రవర్తించడం సరికాదు అన్నారు సమాజంలో నైతిక విలువలు దిగజారే విధంగా ప్రవర్తించడం, అనైతిక విధానాలు సమాజానికి పరిచయం చేయడం వైసిపి నాయకులకు వెన్నతో పెట్టిన విద్య చంద్రబాబు నాయుడు గారిని వారి కుటుంబ సభ్యులను దూషిస్తే సహించేది లేదని, బహిరంగంగా రాంబాబు క్షమాభిక్ష కోరుకోవాలని లేకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని రోషన్ కుమార్ హెచ్చరించారు. ప్రజలు ఇప్పటికే తగిన గుణపాఠం చెప్పినప్పటికీ రాంబాబు వంటి మూర్ఖులకు జ్ఞానోదయం కలగకపోవడం విచారకరమన్నారు. దేశంలో రాష్ట్రంలో, అభివృద్ధికి చిరునామాగా ఉన్న చంద్రబాబు నాయుడు గారిని రాజకీయంగా ఎదుర్కోలేక ఆయన కుటుంబ సభ్యులను దూషించడం పట్ల జగన్ పైశాచిక ఆనందం ఆ పార్టీ విధానాలు, నాయకు వైఖరి స్పష్టం అవుతుందన్నారు. మానవ రూపంలో తిరిగే రాంబాబు వంటి మృగాలను ఆ పార్టీ నాయకుడు జగన్ సభ్య సమాజానికి పరిచయం చేసి యావత్తు సమాజాన్ని కలుషితం చేస్తున్నారని రోషన్ కుమార్ విమర్శించారు.

# పరాకాష్టకు చంద్రబాబు దుర్మార్గ పాలన

**-- అంబటి రాంబాబుపై హత్యాయత్నం హేయనీయం**
**-- తక్షణం కేంద్రం, గరవ్నర్ జోక్యం చేసుకోవాలి**
**-- ఆంధ్రప్రదేశ్‌లో గాడితప్పిన లా అండ్ ఆర్డర్**
**-- లడ్డూ విషయంలో వాస్తవాలు బహిర్గతమవడంతో ఫ్రస్టేషన్‌లో చంద్రబాబు**
**-- ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఎంతవరకైనా వెళ్తాం**
**-- వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి స్పష్టీకరణ**




**గుంతకల్లు, :** రాష్ట్రంలో చంద్ర బాబు దుర్మార్గపు పాలన పరాకాష్టకు చేరిందని వైఎస్‌ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మండిపడ్డారు. ఆదివారం గుంతకల్లులో వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త వై.వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి పార్టీ సంస్థాగత నిర్మాణ కార్యక్రమం నిర్వహించారు. టాస్క్‌ఫోర్స్ సభ్యులు రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి, పార్లమెంట్ పరిశీలకులు నరేష్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి (సమన్వయం) వజ్ర భాస్కర్‌రెడ్డి, మాజీ మంత్రి శైలజానాథ్, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి అంబటి రాంబాబుపై టీడీపీ గుండాలు హత్యాయత్నం చేయడాన్ని అనంత వెంకటరామిరెడ్డి తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి ఘటనలకు తావు ఇవ్వకూడదన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హిందువుల విశ్వాసాలను మంటగలుపుతున్నారని మండిపడ్డారు. పవిత్రమైన తిరుమల లడ్డూలో జంతువుల కొవ్వు కలిపారని సీఎం హోదాలో చంద్రబాబే దుష్ప్రచారం చేశారన్నారు. తాజాగా సీబీఐ సిట్ నివేదికలో జంతువుల కొవ్వు లేదని వెల్లడైందన్నారు. నిజాలు బయటకు రావడంతో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కూటమి నాయకులు ఫ్రస్టేషన్‌లోకి వెళ్లిపోయారని తెలిపారు. పైగా వాస్తవాలను పక్కదోవ పట్టిస్తూ ఫ్లెక్సీలు వేసి మరోసారి అసత్య ప్రచారాలకు దిగారన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కించపరిచేలా పోస్టర్లు వేయించారని మండిపడ్డారు. ఫ్లెక్సీలను తొలగించడానికి వెళితే పోలీసుల ముందే మాజీ మంత్రి అంబటి రాంబాబుపై టీడీపీ గూండాలు హత్యాయత్నం చేశారని తెలిపారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు కరువయ్యాయని, పోలీస్ వ్యవస్థ నిర్వీర్యమైందన్నారు. ఇటీవల హిందూపురంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంపై కూడా టీడీపీ గూండాలు దాడి చేశారని, మాజీ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడుదల రజనిపై కూడా దాడికి పాల్పడ్డారని గుర్తు చేశారు. తిరుమల లడ్డూ విషయంలో ఫిర్యాదు చేయడాని వెళితే మాజీ హోంమంత్రి సుచరితను కూడా పోలీస్ కార్యాలయంలోకి అనుమతించలేదని చెప్పారు. రాష్ట్ర డీజీపీ బంట్రోతుగా మారిపోయారని విమర్శించారు. రాష్ట్రంలో జరుగుతున్న ఘటనలపై తక్షణం కేంద్రం స్పందించాలని, గవర్నర్ జోక్యం చేసుకోవాలన్నారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకునేందుకు ఎంతవరకైనా వెళ్తామని.. దౌర్జన్యాలకు ఎవరూ భయపడరని స్పష్టం చేశారు. కూటమి కార్యకర్తలను చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లు కంట్రోల్‌లో పెట్టుకోవాలని సూచించారు. లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.

# ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ గా జుత్తుగ నాగరాజు ప్రమాణ స్వీకారం..


**శుభాకాంక్షలు తెలియజేసిన ఆర్టీసీ జోన్ 2 చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు..**



**ఉండి, ఫిబ్రవరి 01.** ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ గా ఆదివారం ఉండి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి జుట్టుగా నాగరాజు చైర్మన్గా ప్రమాణ స్వీకారం చేశారు.. ఉండి నియోజకవర్గం మెయిన్ రోడ్డులోని కోట్ల ఫంక్షన్ హాలులో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ ఏలూరు నియోజకవర్గ జనసేన ఇన్చార్జి రెడ్డి అప్పలనాయుడు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నాగరాజుకు శాలువా కప్పి పూల బొకేను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ గ్రంథాలయాలు ప్రపంచ విజ్ఞానానికి భాండాగారాలని అటువంటి మహోత్తరమైన బాధ్యతను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు నాగరాజుకు అప్పగించడం శుభ సూచకమని ఆయన అన్నారు. విద్యార్థులను మొబైల్ ఫోన్లకు దూరం చేసి పుస్తకాలకు దగ్గర చేయాలన్నదే కూటమి ప్రభుత్వం లక్ష్యం అని, అందుకు అనుగుణంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు ముందుకు వెళుతున్నారు అని దానిలో భాగంగానే గ్రంథాలయాలను మరింత అభివృద్ధి చేసి విద్యార్థులను గ్రంథాలయాలకు దగ్గర చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఉందని, అందుకు అనుగుణంగానే సోదరుడు నాగరాజు కు ఆ బాధ్యతను అప్పగించడం జరిగిందని ఆయన అన్నారు.. ఈ కార్యక్రమంలో ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ నగర అధ్యక్షులు వీరంకి పండు, నాయకులు రెడ్డి గౌరీ శంకర్, సరిది రాజేష్, ఎట్రించి ధర్మేంద్ర, బోండా రాము నాయుడు, బెజవాడ నాగభూషణం, జనసేన రవి, కొండల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు..

# ఏలూరునగర కార్పోరేషన్ కు చెందిన బండి నాగన్న, బండి భవాని దంపతుల కుమార్తె ఏపీ పి ఎస్ గ్రూప్ 2ఫలితాలలో ఉప తహసీల్దారుగా ఎంపికైన సౌజన్య....

**ఏలూరు, ఫిబ్రవరి 01** భారీ ఉద్యోగ లక్ష్యాలతో చదువులు ప్రారంభిస్తారు కొందరు విద్యార్థిని విద్యార్థులు. మరికొందరు ఎలాంటి లక్ష్యాలు లేకుండా చదువుకుని చివర్లో ఎవరూ ఊహించని విజయాలు అద్భుతమైన సాధిస్తుంటారు. ఈ రెండో కోవకు చెందిన అమ్మాయి గురించి మనం తెలుసు కోబోతున్నాము.ఏలూరు నగర కార్పొరేషన్‌లో పారిశుధ్య కార్మికులుగా పనిచేస్తున్న కుటుంబం నుండి బండి సౌజన్య గ్రూప్ -2 ఉద్యోగం సాధించిన తీరు అబ్బురపరుస్తుంది. విద్యలో ఎన్నో మెళుకువలు కలిగివున్న సౌజన్య చదువు ఎందరికో ఆదర్శంగా నిలుస్తుంది.కష్టపడే చదివితే అనుకున్నది సాధించడం ఎలాగో నిరూపించింది. వివరాల్లోకి వెళితే.. ఏలూరు నగర కార్పొరేషన్ కు చెందిన బంగారు నాగన్న వీధి రెల్లి వీధి.కు చెందిన బండి నాగన్న, బండి భవాని దంపతుల కుమార్తె బండి సౌజన్య గురువారం విడుదలైన ఏపీపీఎస్ గ్రూప్ 2 ఫలితాల్లో విజయం సాధించింది. తల్లిదండ్రులు.బండినాగన్న, భవాని, సోదరుడు సతీష్ కుమార్ పారిశుధ్య కార్మికులు. కుటుంబం లో,బంధువుల లోఎవరూ కూడా ఉద్యోగాలు చేస్తున్న దాఖలాలు లేవు.అందరి మాదిరిగానే ఏదో చదువు చదివించి మంచి అబ్బాయికి ఇచ్చి వివాహము చేయాలని తండ్రి ఆలోచన. సోదరుడు మాత్రం తన చెల్లి పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చే ఉద్యోగం సాధించాలని తపన.కుటుంబం జీవనాధారం అంతంత మాత్రమే.నిరుపేద కుటుంబం. కుటుంబాన్ని ఆర్థిక కష్టాలు వెంటాడుతున్నప్పటికీ ఏమాత్రం నిరాశ నిస్పృహలకు లోను కాకుండా పట్టుదలగా సౌజన్యను చదివించాలనే తపన.ఇలాంటి పరిస్థితుల్లో సౌజన్య పట్టుదలగా చదివి రెవిన్యూ శాఖలో ఉప తహసీల్దార్ ఉద్యోగం సాధించింది. సౌజన్య ఉప తహసీల్దారుగా ఎంపిక కావడం పట్ల ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏలూరు జిల్లా సమితి, యూనియన్ జిల్లా కార్యదర్శి భజంత్రీ శ్రీనివాసరావు అలాగే ఏ.పీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి)ఏలూరు నగర సమితి.ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.



# కన్యకాపరమేశ్వరికి ప్రత్యేక పూజలు.




**యాడికి ఫిబ్రవరి 1 :** యాడికి శ్రీ.వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి శాలలో ప్రతి పౌర్ణమి లాగానే మాఘశుద్ధ పౌర్ణమి సందర్భంగా శ్రీ.రమ సత్యనారాయణ స్వామి వ్రతం ఇరవై ఒక్క దంపతుల చేతులమీదుగా ఘనంగా నిర్వహించారు పెద్ద ఎత్తున వచ్చిన భక్తాదులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు ఉదయం 7 గంటల నుండి గుడి ప్రాంగణమంతా అరటిపట్టలతో మామిడి ఆకులతో అలంకరించి స్వామివారికి సుప్రభాత సేవ పంచామృతాభిషేకము 5 రకాల కథలు మొదలైన పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది గోవింద నామాలతో ఆలయ ప్రాంగణమంతా మారు మోగింది ఈ కార్యక్రమం అంతా యాడికి ఆర్యవైశ్య సంఘం ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించడం జరిగింది.

## గంటల తరబడి హెడ్‌ఫోన్స్ వాడుతున్నారా? సైలెంట్ కిల్లర్స్‌గా మారుతున్న ఇయర్‌ఫోన్స్!

ప్రస్తుత ఉరుకుల పరుగుల జీవితంలో అది లేనిదే నిమిషం గడవదు. ఆఫీసు మీటింగ్స్ అయినా, ప్రయాణాల్లో పాటలు వినాలన్నా, ఏకాంతంగా సినిమాలు చూడాలన్నా అది మన చెవుల్లో ఉండాల్సిందే. అవును.. మనం వాడుతున్న ఆ చిన్నపాటి ఎలక్ట్రానిక్ పరికరం మన జీవితంలో ఒక భాగమైపోయింది.మనం అమితంగా ఇష్టపడే ఆ పరికరమే మన వినికిడి శక్తిని హరించివేస్తోందని మీకు తెలుసా? ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది యువత తెలియకుండానే ఒక పెద్ద ఆరోగ్య సంక్షోభంలోకి వెళ్తున్నారు. మొదట్లో చిన్నగా అనిపించే చెవి నొప్పి.. భవిష్యత్తులో మిమ్మల్ని శాశ్వత మూగజీవిగా మార్చేసే అవకాశం ఉంది. అసలు ఆ పరికరం వల్ల వచ్చే ముప్పు ఏంటి? మన వినికిడి శక్తిని కాపాడుకోవడానికి నిపుణులు ఇస్తున్న సలహాలేంటో తెలుసుకుందాం..ఈ రోజుల్లో గంటల తరబడి హెడ్‌ఫోన్స్ లేదా ఇయర్‌ఫోన్స్ ఉపయోగించడం సర్వసాధారణం అయిపోయింది. మొబైల్, ల్యాప్‌టాప్ వాడకం పెరగడంతో కాల్స్, మీటింగ్స్ కోసం వీటిని నిరంతరం వాడుతున్నారు. అయితే ఆరోగ్య నిపుణుల హెచ్చరికల ప్రకారం.. అధిక వాల్యూమ్‌లో పాటలు వినడం, నాణ్యత లేని ఇయర్‌ఫోన్స్ వాడటం వల్ల వినికిడి శక్తి క్రమంగా తగ్గుతుంది. చాలామంది మొదటి లక్షణాలను పట్టించుకోరు. కానీ చెవి నొప్పి, చెవి బరువుగా అనిపించడం వంటివి భవిష్యత్తులో వచ్చే పెద్ద సమస్యలకు సంకేతాలు అని గుర్తుంచుకోవాలి.నిపుణుల సూచనలు..చెవుల ఆరోగ్యం విషయంలో ఎంతో జాగ్రత్తగా ఉండాలని వైద్యులు చెబుతున్నారు. హెడ్‌ఫోన్స్‌ను ఉపయోగించేటప్పుడు కొన్ని పద్ధతులు పాటించడం తప్పనిసరి. ఎప్పుడూ మితమైన వాల్యూమ్‌లో మాత్రమే శబ్దాలను వినాలి. నిరంతరం హెడ్‌ఫోన్స్ వాడకుండా మధ్య మధ్యలో విరామం తీసుకోవడం వల్ల చెవిలోని సున్నితమైన కండరాలకు విశ్రాంతి దొరుకుతుంది. చెవులకు ఒత్తిడి కలిగించని, మంచి నాణ్యత గల హెడ్‌ఫోన్స్ ఎంచుకోవడం వల్ల ప్రమాద తీవ్రతను తగ్గించవచ్చు. అలాగే చెవులను ఎప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలి, కానీ పదునైన వస్తువులను చెవిలో పెట్టి శుభ్రం చేయడం వల్ల లోపల ఉండే సున్నితమైన పొర దెబ్బతినే అవకాశం ఉంది.ఎదురయ్యే సమస్యలు..చెవుల ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టకపోతే అనేక రకాల సమస్యలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. వినికిడి లోపం తలెత్తడం ఒక ఎత్తు అయితే.. చెవుల్లో నిరంతరం రింగింగ్ శబ్దం వినిపించడం వంటి సమస్యలు మానసిక ప్రశాంతతను దెబ్బతీస్తాయి. చెవి లోపల ఇన్ఫెక్షన్లు రావడం, తీవ్రమైన నొప్పి లేదా చెవి బరువుగా అనిపించడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఇవి కేవలం వినికిడికే పరిమితం కాకుండా నిద్రలేమి, ఏకాగ్రత లోపించడం వంటి సమస్యలకు కూడా దారి తీస్తాయి. శబ్దం వల్ల మెదడుపై ఒత్తిడి పెరిగి మానసిక ఆందోళన కూడా పెరిగే అవకాశం ఉంది.పాటించాల్సిన ముఖ్యమైన రూల్స్..ఆరోగ్యకరమైన వినికిడి కోసం గంటకు ఒకసారి హెడ్‌ఫోన్స్ తీసేసి కనీసం పది నిమిషాల విరామం ఇవ్వాలి. దెబ్బతిన్న లేదా వైర్లు బయటకు వచ్చిన ఇయర్‌ఫోన్స్ వాడటం వల్ల విద్యుత్ సంబంధిత ప్రమాదాలు కూడా జరగవచ్చు. చెవులను ఎప్పుడూ పొడిగా ఉంచుకోవాలి. స్నానం చేసిన తర్వాత చెవిలోకి నీరు వెళ్లకుండా జాగ్రత్త పడాలి. ఏదైనా అసౌకర్యం లేదా వినికిడిలో తేడా కనిపిస్తే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే సంబంధిత వైద్యుడిని సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలి. టెక్నాలజీ మనకు సౌకర్యాన్ని ఇస్తుంది కానీ మన ఆరోగ్యాన్ని కాదని గుర్తించాలి. పరిమితంగా వాడితే హెడ్‌ఫోన్స్ ఒక అద్భుతమైన పరికరం, అదే పనిగా వాడితే అవి మనల్ని నిశ్శబ్ద ప్రపంచంలోకి నెట్టేస్తాయి.

## చాణక్యుడు చెప్పిన.. మనిషికి అతిపెద్ద శత్రువు ఏదో తెలుసా?

ఆచార్య చాణక్యుడు గొప్ప ఆలోచనాపరుడు అని చాణక్యుడు చెప్పాడు. ఆయన అనేక మానవ సమస్యలకు సులభమైన పరిష్కారాలను చూపించాడు. ఒక వ్యక్తిలో అహంకారం అభివృద్ధి చెందినప్పుడు.. అతని పురోగతికి అన్ని మార్గాలు మూసుకుపోతాయి. అతని అధోగతి వైపు మార్గం ప్రారంభమవుతుంది.కాబట్టి అహంకారమే ఒక వ్యక్తికి అతిపెద్ద శత్రువు అని చాణక్యుడు తెలిపారు.భారత ఆర్థిక శాస్త్ర, నీతి శాస్త్ర పితామహుడిగా పేరొందిన ఆచార్య చాణక్యుడు గొప్ప ఆలోచనాపరుడు, దౌత్యవేత్త. చాణక్యుడు తన చాణక్య నీతి అనే పుస్తకంలో మానవులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు పరిష్కారాన్ని చూపాడు. అవి నేటికీ మనకు మార్గనిర్దేశం చేస్తున్నాయి. మానవులకు బయట శత్రువులు ఉన్నట్లే, మానవులు అలాంటి శత్రువుల వల్ల ప్రమాదంలో ఉన్నట్లే, మనలో కూడా చాలా మంది శత్రువులు ఉన్నారని చాణక్యుడు చెబుతున్నారు. బాహ్య శత్రువులను మనం సులభంగా గుర్తించగలం, కాబట్టి మనం వారి పట్ల జాగ్రత్తగా ఉంటాము,కానీ మీ లోపల ఉన్న శత్రువులను మీరు ఎప్పటికీ తెలుసు కోలేరు.కాబట్టి అలాంటి శత్రువులు మీకు గొప్ప హాని కలిగిస్తాయి.ఉదాహరణకు, సోమరితనం, సోమరితనం మానవులకు పెద్ద శత్రువు. ఎందుకంటే ఈ ప్రపంచంలో కష్టపడి పనిచేయడం తప్ప వేరే మార్గం లేదు, మీరు కష్టపడి పనిచేస్తేనే మీకు డబ్బు వస్తుంది. మీ దగ్గర డబ్బు ఉంటేనే మీకు ప్రపంచంలో గౌరవం, మర్యాద లభిస్తాయి. అయితే, సోమరితనం ఉన్నవాడు భవిష్యత్తులో గొప్ప నష్టాన్ని చవిచూస్తాడు. సోమరితనం మానవులకు శత్రువు అయినట్లే, అహంకారం కూడా మానవులకు అతి పెద్ద శత్రువు అని చాణక్యుడు చెప్పాడు. అతిపెద్ద శత్రువుతో జాగ్రత్త మనషికి అహంకారం కంటే పెద్ద శత్రువు లేదని చాణక్య స్పష్టం చేస్తున్నారు. మీ మనస్సులో అహం తలెత్తినప్పుడు,మీ పురోగతికి అన్ని మార్గాలు మూసుకుపోతాయి. ఎందు కంటే మీ మనస్సులో అహం తలెత్తినప్పుడు.. మీరు మిమ్మల్ని మీరు సర్వజ్ఞుడిగా భావించడం ప్రారంభిస్తారు. దీని కారణంగా, మీరు ఎప్పుడూ కొత్తగా ఏమీ నేర్చుకోరు. ఫలితంగా, మీరు ప్రపంచంలో వెనుకబడి ఉంటారు. దీనివల్ల భవిష్యత్తులో మీకు భారీ నష్టాలు సంభవిస్తాయని చాణక్య హెచ్చరిస్తున్నారు .భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం మీ మనసులో అహంకారం తలెత్తినప్పుడు.. మీరు ఇతరులను మీకంటే తక్కువ వారిగా భావించడం ప్రారంభిస్తారు. మిమ్మల్ని మీరు ఉన్నతంగా భావిస్తారు అని చాణక్య చెబుతున్నారు. అందువల్ల, అటువంటి పరిస్థితిలో మీ స్నేహితులు, శ్రేయోభిలాషులు, బంధువులు మీ నుంచి దూరం అవుతారు. భవిష్యత్తులో దీని కోసం మీరు భారీ మూల్యం చెల్లించాల్సి ఉంటుందని చాణక్య హెచ్చరించారు. మీలో అహంకారం పెరిగితే, మీరు స్పష్టంగా ఆలోచించే సామర్థ్యాన్ని కోల్పోతారని, తరచుగా తప్పుడు నిర్ణయాలు తీసుకుంటారని, ఇది భవిష్యత్తులో మీపై ప్రభావం చూపుతుందని చాణక్యుడు హితవు పలికారు.

## యాలకులు ఆరోగ్యానికి మంచివే, వీరికి మాత్రం కాదు..!!

యాలకులు. సుగంధ ద్రవ్యం మాత్రమే కాదు.. ఇందులో అద్భుతమైన ఔషధ గుణాలుంటాయి. అవి ఆరోగ్యానికి ఎంతోమేలు చేస్తాయి. యాంటీ మైక్రోబయల్ గుణాలు పుష్కలంగా ఉంటాయి. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్?ఫ్లమేటరీ లక్షణాలు ఎన్నో ప్రయోజనాలను అందిస్తాయని అంటున్నారు.ప్రతిరోజూ యాలకులు తినడం వల్ల శరీరానికి ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. అయితే, కొందరికి మాత్రం యాలకులు తీసుకోవటం సరి కాదని నిపుణులు చెబుతున్నారు. ఎవరు వీటికి దూరంగా ఉండాలో స్పష్టత ఇస్తున్నారు.యాలకులకు వంటల్లో ఉపయోగించడమే కాకుండా, కొద్దిమంది ప్రతిరోజూ నేరుగా తింటుంటారు. ఇలా ప్రతిరోజూ యాలకులు తినడం వల్ల శరీరంలో ఎన్నో మార్పులు జరుగుతాయి. యాలకులు జీర్ణశక్తిని పెంచడంలో బాగా సహాయపడుతుంది. భోజనం తర్వాత ఒక యాలక గింజ నమలడం వల్ల గ్యాస్, ఎసిడిటీ, మలబద్ధకం వంటి సమస్యలకు చెక్ పెట్టవొచ్చు. కండుపులో మంటనూ తగ్గిస్తుంది. యాలకుల్లో ఉండే యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు నోటిలోని బ్యాక్టీరియాను చంపి, దుర్వాసనను పోగొడతాయి. చిగుళ్ల ఇన్ఫెక్షన్లు రాకుండా రక్షిస్తాయి. యాలకులు రక్తపోటును కంట్రోల్ చేయడంలో సాయపడతాయి. ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్స్ రక్త ప్రసరణను మెరుగుపరిచి గుండె జబ్బుల సమస్యలను చాలావరకు తగ్గిస్తాయి. తరుచూ వచ్చే దగ్గు, జలుబు, ఆస్తమా వంటి ఇబ్బందులతో బాధపడేవారికి యాలకులు మంచి ఉపశమనం కలిగిస్తాయి.ఆరోగ్య ప్రయోజనాలు యాలకులు ఊపిరితిత్తులలో గాలి ప్రవాహాన్ని మెరుగుపరిచి ఈజీగా శ్వాస తీసుకునేలా చేస్తుంది. ఇటీవల కాలంలో చాలామంది తమ పనుల వల్ల ఒత్తిడి, డిప్రెషన్‌కు లోనవుతున్నారు. అలాంటి వారు యాలకుల టీ లేదా యాలకులు నోట్లో వేసుకుని నమిలితే మనుసు ప్రశాంతంగా ఉంటుంది. మానసిక ఒత్తిడి, ఆందోళన దూరమవుతాయి. అయితే, యాలకులు ఆరోగ్య పరంగా ప్రయోజనాలు కలిగించినా.. కొన్ని ప్రత్యేక లక్షణాలు ఉన్నవారు.. మరి కొందరు మాత్రం వీటికి దూరంగా ఉండటం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా కిడ్నీ సంబంధిత సమస్యలతో చికిత్స తీసుకుంటున్నారు యాలకులు వినియోగించకపోవటం మంచిదని చెబుతున్నారు. అదే విధంగా కిడ్నీలో రాళ్లు ఉన్నవారు సైతం యాలకులకు వాడకపోవటం బెటర్ అని సూచిస్తున్నారు. ఇక.. గర్భవతులు సైతం యాలకులు తీసుకోవద్దని సూచన చేస్తున్నారు. చర్మ సంబంధిత సమస్యలు ఉన్న వారు.. ఇన్ఫెక్షన్లతో బాధ పడుతున్నవారు యాలకులకు దూరంగా ఉండటం అవసరమని నిపుణులు సూచిస్తున్నారు.

## నన్ను గెలిపించండి... పని విషయంలో రాజీ పడేది లేదు: 38 వార్డు కాంగ్రెస్ అభ్యర్థి వై.ఎల్.ఎన్. గౌడ్








**సూర్యాపేట** : సూర్యాపేట పట్టణ 38వ,వార్డు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వై.ఎల్.ఎన్.గౌడ్ ఆదివారం వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు, నా జీవితం కాంగ్రెస్ పార్టీకి అంకితం చదువుకునే రోజుల్లో సామాన్య కార్యకర్త నుండి జిల్లా ఎన్.ఎస్. యు. ఐ జనరల్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వహించాను, మాజీ కౌన్సిలర్ గా అనుభవం ఉన్నట్టు తెలియజేశారు, కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు అందించాలని అన్నారు,ముందుగా టికెట్ రామ్ రెడ్డి సర్వోత్తమ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణా రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్ లకు ధన్యవాదములు తెలియజేశారు, అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన అభివృద్ధి కార్యక్రమాల ఆరు గ్యారంటీ మీద ప్రచారం నిర్వహించారు, అభివృద్ధిని చూడండి నన్ను గెలిపించండి, అనే నినాదంతో వార్డులో విస్తృత ప్రచారం నిర్వహించారు,

## సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

**పోలీసు అనుమతి లేకుండా ర్యాలీలు, సమావేశాలు, బహిరంగసభలు నిర్వహించవద్దు.**

**... నరసింహ ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా.**




**సూర్యాపేట** :శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఫిబ్రవరి 28 వ తేది వరకు "30 పోలీస్ ఆక్ట్" అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ శ్రీ లినరసింహ ఐపిఎస్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమిగూడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండ పై కార్యక్రమాలు నిర్వహిస్తే నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, అసత్యాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట యితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం చర్యలు తప్పవు అని తెలిపారు. బాణాసంచా, డిజే లు ఉపయోగించవద్దు అన్నారు.

## సూర్యాపేట జిల్లా కేంద్రంలో BRS భారీ నిరసన ర్యాలీ..





**కెసిఆర్ సిట్ విచారణ పట్ల బగ్గుమన్న BRS శ్రేణులు..**

**సూర్యాపేట జిల్లా**

.BRS రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుతో.. మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆదేశాల మేరకు పేటలో భారీ నిరసన ర్యాలీ విజయవంతం..సుమారు 500 బైకులతో సూర్యాపేట వీదులో నిరసన ర్యాలీ..కోర్టు చౌరస్తా నుంచి ప్రారంభమైన ర్యాలీ పీ ఎస్ ఆర్ సెంటర్, వాణిజ్య భవన్ సెంటర్, శంకర్ విలాస్ సెంటర్, ఎంజీ రోడ్డు, తెలంగాణ తల్లీ చౌరస్తా, కొత్త బస్టాండ్ మీదుగా కొనసాగిన ర్యాలీ..తెలంగాణ తల్లీ చౌరస్తాలో బైటాయించి భారీ నిరసన తెలిపి కెసిఆర్ పై సిట్ విచారణ ను కండిస్తూ కాంగ్రెస్, రేవంత్ తీరుపై మండిపడ్డ మాజీ ఎంపీ, దీ=వా పార్టీ జిల్లా అధ్యక్షులు బడుగులు లింగయ్య యాదవ్, ట్రైకార్ మాజీ చైర్మన్ సూర్యాపేట మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జి రాంచందర్ నాయక్..

## షుగర్ ఉన్నవాళ్లు పెరుగు తింటే ఏమవుతుంది..? ఇది తెలిస్తే అవాక్కవడం పక్కా..

పెరుగు మన జీర్ణవ్యవస్థకు ఒక వరం లాంటిది. రోగనిరోధక శక్తిని పెంచడమే కాకుండా ఎముకల బలానికి కూడా ఇది ఎంతో తోడ్పడుతుంది. కానీ మధుమేహ వ్యాధిగ్రస్తులు పెరుగు తినడం సురక్షితమేనా అనే ప్రశ్న చాలామందిని వేధిస్తుంటుంది. పెరుగు ఇన్సులిన్ సెన్సిటివిటీని ఎలా మెరుగుపరుస్తుంది? ప్యాక్ చేసిన పెరుగు ఆరోగ్యకరమేనా? అనేది తెలుసుకుందాం..భారతీయుల భోజనంలో పెరుగు లేనిదే ముద్ద దిగదు. జీర్ణక్రియకు, ఎముకల బలానికి, రోగనిరోధక శక్తికి పెరుగు ఒక దివ్యౌషధం. అయితే, పెరుగు తినడం గురించి మనలో చాలామందికి కొన్ని భయాలు, సందేహాలు ఉన్నాయి. రాత్రి పూట తినకూడదని కొందరు, జలుబు చేస్తుందని మరికొందరు అంటుంటారు. ఈ అపోహలపై మహారాష్ట్రకు చెందిన హోమియోపతి నిపుణుడు సాయాజీరావు గైక్వాడ్ క్లారిటీ ఇచ్చారు. ఆ వివరాలు ఇప్పుడు చూద్దాం.పెరుగు తింటే జలుబు, దగ్గు వస్తుందా?చాలామంది పెరుగు తింటే జలుబు చేస్తుందని భయపడతారు. అయితే దీనికి ఎటువంటి శాస్త్రీయ ఆధారాలు లేవని డాక్టర్ గైక్వాడ్ స్పష్టం చేశారు. పెరుగు తిన్న తర్వాత ఎవరికైనా అసౌకర్యంగా అనిపిస్తే, అది వారి శరీర తత్వాన్ని బట్టి ఉంటుందే తప్ప అందరికీ వర్తించదు. డయాబెటిస్ ఉన్నవారు పెరుగు తినవచ్చా?మధుమేహ వ్యాధిగ్రస్తులు పెరుగుకు దూరంగా ఉండక్కర్లేదు. తియ్యని పెరుగులో గ్లైసెమిక్ లోడ్ తక్కువగా ఉంటుంది. పెరుగు శరీరంలో ఇన్సులిన్ పనితీరును మెరుగుపరుస్తుంది. భోజనంతో పాటు తక్కువ మొత్తంలో పెరుగు తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరగవు.రాత్రి పూట పెరుగు తినకూడదా?రాత్రి పూట పెరుగు అస్సలు తినకూడదనే కఠినమైన నియమం ఏమీ లేదు. మంచి జీర్ణశక్తి ఉన్నవారు రాత్రి భోజనంలో పెరుగును నిరభ్యంతరంగా చేర్చుకోవచ్చు. అయితే మరీ భారీగా ఉండే ఆహారాలు లేదా వేయించిన వంటకాలతో



కలిపి తీసుకుంటే కొందరికి అసౌకర్యం కలగవచ్చు.ప్యాక్ చేసిన పెరుగు ఆరోగ్యకరమేనా? మార్కెట్లో దొరికే అన్ని ప్యాక్డ్ పెరుగుల్లో ప్రోబయోటిక్స్ ఉండవు. మీరు ప్యాక్డ్ పెరుగు కొనేటప్పుడు దాని లేబుల్ మీద ప్రోబయోటిక్ అని ఉందో లేదో కచ్చితంగా తనిఖీ చేయాలి. వీలైనంత వరకు ఇంట్లో తోడు పెట్టుకున్న తాజా పెరుగు వాడటమే శ్రేయస్కరం.

సోమవారం,
ఫిబ్రవరి 02, 2026
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# కుత్బుల్లాపూర్--హైదరాబాద్ స్కూల్ ఆఫ్ సక్సెస్ వార్షిక సాంస్కృతిక కార్నివల్




**కుత్బుల్లాపూర్,01** :కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామారం పరిధిలోని చంద్రగిరి నగర్ హైదరాబాద్ స్కూల్ ఆఫ్ సక్సెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వార్షిక సాంస్కృతిక కార్నివల్‌కు పాఠశాల చైర్మన్ నవాబ్ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా కొలన్ హన్మంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంలో ఆయన పాఠశాల యాజమాన్యాన్ని ఉపాధ్యాయులను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.వారు మాట్లాడుతు పాఠశాల యాజమాన్యాన్ని ఉపాధ్యాయులను అభినందించి విద్యార్థుల సమగ్ర అభివృద్ధిలో ఇలాంటి కార్యక్రమాల ప్రాముఖ్యతను వివరించారు. విద్య, క్రీడలు, కళలలో విద్యార్థుల నైపుణ్యాలను ప్రశంసిస్తూ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, యాజమాన్యం కలిసే సమన్వయం విద్యార్థుల భవిష్యత్తును ప్రకాశవంతం చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోల సంజీవ్ రెడ్డి, ఎండీ లాయక్, కొలన్ జీవన్ రెడ్డి, మైసిగారి శ్రీనివాస్, గఫ్పార్, రహీం ఖాన్,పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయలు, విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# తనం శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో సమ్మక్క సారక్కని దర్శించుకున్న ఎరుకల రాజు వారి మిత్ర బృందం



**కుత్బుల్లాపూర్, జనవరి 01** :సూరారం విలేజ్ కి చెందిన ఎరుకల రాజు వారి మిత్ర బృందం కలిసి తనం శ్రీధర్ రెడ్డి సమక్షంలో ములుగులో జరుగుతున్న సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలగే ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు సుమన్ రెడ్డి,వరంగల్ పాషా ను కలిసి శాలువా తో సత్కరించారు. ఈ సందర్భంగా ఎరుకల రాజు మాట్లాడు తూ వన దేవతలను దర్శించుకోవడం చాలా సంతోషకరం అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఎల్లప్పుడూ ఉండాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎరుకల రాజు ,శివ , గుట్ట రాజు , విపుల్

# మనాలి ఠాకూర్ ఇంటింటా ప్రచారం-ముస్తఫా గెలుపు ఖాయం



**(గోదావరిఖని) ఫిబ్రవరి 1** :54వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి ఎండీ ముస్తఫా గెలుపును ఖాయం చేసేందుకు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు ఆయన సతీమణి శ్రీమతి మనాలి ఠాకూర్ ఇంటింటా విస్తృత ప్రచారం ప్రారంభించారు.ఈ సందర్భంగా మనాలి ఠాకూర్ మాట్లాడుతూ, ప్రజల సమస్యలను హృదయపూర్వకంగా పరిష్కరించే నాయకుడు ఎండీ ముస్తఫా మాత్రమే అని వ్యక్తం చేశారు. 54వ డివిజన్ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీకి మద్దతు, ముస్తఫా కి భారీ మెజారిటీ తప్పనిసరి అని ప్రజలను ఆకట్టుకునే శైలిలో కోరారు.ప్రచారంలో మహిళలు, యువత, పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొని ముస్తఫా కి మద్దతు ప్రకటించారు. ప్రజల నుంచి అందిన విశేష స్పందనతో కాంగ్రెస్ శ్రేణులలో ఉత్సాహం విస్తృతమైంది.

# 26వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్న -నెరుట్ల నరేష్



**రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి01, :** ఆదివారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా స్థానిక సిరిసిల్ల పట్టణంలోని 26వ వార్డు సంజీవయ్య నగర్ లో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య 26వ వార్డు పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి మాట్లాడుతూ.. 26వ వార్డు కౌన్సిలర్ గా నరేష్ ను అధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా తోట ఆగయ్య మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన నెరుట్ల నరేష్ ను అధిక మెజార్టీతో గెలిపించుకోవాలని తెలిపారు. నరేష్ ను గెలిపించుకున్నట్లయితే 26వ వార్డు అభివృద్ధికి అడ్డంకులుగా ఉన్న సమస్యలను పరిష్కరించుకోవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సిట్ నోటీసులు వెంటనే నిలిపివేయాలి

## భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు





**రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి01, :** రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలో ఆదివారం రోజున బిఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో.. మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పై రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిట్ నోటీసులు ఇచ్చిన సందర్భంగా సిరిసిల్ల పట్టణంలో బిఆర్ఎస్ నాయకులు సిట్ నోటీసులు నిలిపివేయాలని నినాదాలతో భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 33వ డివిజన్లో మెరుగు అభిషేక్ ఎన్నికల ప్రచారం జోర్

## -గడపగడపకు మెరుగు అభిషేక్ ప్రచారం

**(గోదావరిఖని) ఫిబ్రవరి 1** :ఎన్టిపిసి స్థానిక అన్నపూర్ణ కాలనీ పరిధిలోని 33వ డివిజన్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మెరుగు అభిషేక్ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. ఆదివారం ఆయన అన్నపూర్ణ కాలనీలో గడపగడపకు తిరుగుతూ మహిళలు, వృద్ధులు, యువతతో స్నేహపూర్వకంగా మాట్లాడి వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు.ప్రచారంలో భాగంగా ప్రజలను ఆప్యాయంగా పలకరించిన అభిషేక్, కాలనీలో నెలకొన్న త్రాగునీటి సమస్యలు, డ్రైనేజీ, రహదారులు, పారిశుధ్యం వంటి అంశాలపై ప్రజల అభిప్రాయాలను స్వీకరించారు. ప్రజల నుంచి లభిస్తున్న విశేష ఆదరణ తనకు



మరింత ఉత్సాహాన్ని ఇస్తోందని తెలిపారు.ఈ సందర్భంగా మెరుగు అభిషేక్ మాట్లాడుతూ..."స్వర్గీయ మెరుగు లింగమూర్తి గారి ఆశయాలను కొనసాగిస్తూ, ప్రజల సేవకే రాజకీయాల్లోకి వచ్చాను. మునిసిపల్ ఎన్నికల్లో ప్రజలు నన్ను ఆదరించి గెలిపిస్తే, 33వ డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాను" అని అన్నారు.రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ సహకారంతో డివిజన్‌లో ఉన్న ప్రతి సమస్యను దశలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజల సంక్షేమమే తన లక్ష్యమని, ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే ప్రజాప్రతినిధిగా పనిచేస్తానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు కంది ఆంజనేయులు, 33వ డివిజన్ అధ్యక్షుడు లంబు కిషన్ రెడ్డి, సీనియర్ నాయకులు నరసింహా రెడ్డి, సలీం, అనురాగ్, కిషోర్, రాజనర్సు తదితరులు పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేశారు.

# కల్వల రాజమల్లు దంపతుల సేవా స్ఫూర్తి..!

## -ఎన్టీపీసీ విశ్రాంత సంఘానికి 1 గుంట భూమి విరాళం
## -ఎన్టిపిసి విశ్రాంత సంఘం అభినందన

**(గోదావరిఖని) ఫిబ్రవరి 1** :కృష్ణానగర్‌లోని ప్రసిద్ధ అపార్ట్‌మెంట్‌లో 1 ఫిబ్రవరి 2026న జరిగిన హృదయాలను స్ఫూర్తి పరచిన కార్యక్రమంలో, కల్వల రాజమల్లు – కాంచన దంపతులు ఎన్టీపీసీ విశ్రాంత ఉద్యోగుల సంఘానికి 1 గుంట భూమి విరాళంగా అందజేశారు. ఈ భూమి అన్నపూర్ణ కాలనీలో ఉంది, మరియు ఈ ఉదయపు ఈ చర్య సంఘానికి గొప్ప సాయం,



ప్రేరణగా నిలిచింది.కార్యక్రమంలో, అధ్యక్షులు ఆకుల రాంకిషన్, ప్రధాన కార్యదర్శి సట్టు ముత్యాలు ప్రధానంగా పాల్గొన్నారు. వీరితోపాటు తిరుమల సురేందర్, దుర్గం నర్సయ్య, డి.ఎన్ పోచయ్య, దేవ లాలయ్య, కొమ్ము గోపాల్, జి. సాంబమూర్తి సహా అనేక సభ్యులు, అలాగే కల్వల రాజమల్లు కుటుంబ సభ్యులు కూడా పాల్గొన్నారు.ఈ ప్రేరణాత్మక కృషిని ఎన్‌టీపీసీ రేవా కమిటీ సభ్యులు సన్మానించి, హృదయపూర్వక అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమం తేనీటి విందుతో ముగిసింది, అందరికి మధుర అనుభూతిని ఇచ్చి.ఈ విరాళం, కేవలం భూమి అందించడం మాత్రమే కాదు, సమాజ సేవకు పునాది వేసిన ఆచరణాత్మక ఉదాహరణగా నిలిచింది.

# 53వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీలో 100 మంది చేరిక

## -ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మనాలి ఠాకూర్

**(గోదావరిఖని) ఫిబ్రవరి 1** :రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 53వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీకి రోజురోజుకు ఆదరణ పెరుగుతోంది. కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి గట్ల రమేష్ ని భారీ మెజార్టీతో గెలిపించాలనే లక్ష్యంతో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో భాగంగా, రామగుండం శాసనసభ్యులు గౌరవనీయులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు వారి సతీమణి శ్రీమతి మనాలి ఠాకూర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా



వారి సమక్షంలో 53వ డివిజన్‌కు చెందిన సుమారు 100 మంది నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో అధికారికంగా చేరారు.మనాలి ఠాకూర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అనేది ప్రజల పార్టీ అని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని తెలిపారు. గట్ల రమేష్ నాయకత్వంలో 53వ డివిజన్ అభివృద్ధి మరింత వేగంగా జరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలంతా చేతి గుర్తుకు ఓటు వేసి గట్ల రమేష్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె పిలుపునిచ్చారు.పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ విధానాలు, అభివృద్ధి కార్యక్రమాలపై నమ్మకంతో పార్టీలో చేరామని, రాబోయే ఎన్నికల్లో గట్ల రమేష్ విజయం కోసం అంకితభావంతో పనిచేస్తామని స్పష్టం చేశారు.

# పోలీసు డేగ కన్నులో.. "గంజాయి పట్టివేత"

**తొర్రూరు, ఫిబ్రవరి 01,** తొర్రూరు పట్టణంలో 4.5 కిలోల గంజాయి స్వాధీనం ఇద్దరు నిందితుల అరెస్ట్ వివరాలు వెల్లడించిన తొర్రూర్ డిఎస్పీ కృష్ణ కిషోర్. తొర్రూరు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ ఎం శివరామకృష్ణ తమ సిబ్బందితో కలిసి ఉదయం తొర్రూరు బస్టాండ్ ప్రాంతంలో పెట్రోలింగ్ నిర్వహించారు. పెట్రోలింగ్ సమయంలో తొర్రూర్ బస్సు ప్లాట్‌ఫారం నంబర్ 02 వద్ద ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా తిరుగుతుండగా గమనించి వారిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. విచారణలో విశాఖపట్నం నుండి హైదరాబాద్‌కు గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్నట్లు వెల్లడైంది నిందితుల వివరాలు మొదటి నిందితుడు గంధం యాకయ్య, తండ్రి రాములు వయస్సు 26 సంవత్సరాలు కులం మాదిగ నివాసం వనపర్తి ఇతనితో పాటు అదే గ్రామానికి చెందిన మరో వ్యక్తి జువైనల్ కూడా ఈ అక్రమ రవాణాలో భాగ



స్వామిగా ఉన్నాడు.వీరిరువురు హైదరాబాద్‌లో నివసిస్తూ గంజాయి తాగే అలవాటుకు బానిసలయ్యారు విశా ఖపట్నంలో గంజాయి సులభంగా లభిస్తుందని తెలుసుకుని గతంలో మూడు సార్లు అక్కడికి వెళ్లి గంజాయి కొనుగోలు చేసి హైదరాబాద్‌కు తీసుకువచ్చి కొంత స్వయంగా వినియోగిస్తూ మిగిలినదాన్ని ఇతరు లకు విక్రయించేవారుఇదే క్రమంలో రెండు రోజుల క్రితం విశాఖపట్నం వెళ్లి గంజాయి కొనుగోలు చేసి రైల్వే మార్గంలో తనిఖీలు ఎక్కువగా ఉంటాయని భావించి బస్సు మార్గాన్ని ఎంచుకున్నారని, విశాఖపట్నం నుండి విజయవాడ, ఖమ్మం మీదుగా తొర్రూరుకు చేరుకొని అక్కడి నుండి హైదరాబాద్ వెళ్లేందుకు సిద్ధమవుతుండగా పోలీసుల కు పట్టుబడ్డారని, నిందితుల ను అరెస్ట్ చేసి, వారిని జుడీషియల్ రిమాండ్‌కు తరలించారని తెలిపారు. స్వాధీనం చేసుకున్న వస్తువులు మొత్తం గంజాయి 4.555 కిలో లు విలువ సుమారు రూ 2,27,500 రెండు మొబై ల్ ఫోన్లు ఇలాంటి మాద కద్రవ్యాల అక్రమ రవా ణాపై పోలీ సులు కఠిన చర్యలు కొన సాగిస్తారని ఈ సందర్భంగా డిఎస్పీ కృష్ణ కిషోర్ హెచ్చరించారు.

# మున్సిపల్ ఎన్నికల కోసం బీఆర్ఎస్ సెంటిమెంట్ డ్రామాలు

## ఫోన్ ట్యాపింగ్ తో వ్యాపారుల దోపిడీ నిజం కాదా... ఆధారాలు లేకుండా సిట్ నోటీసులు ఇవ్వదు మంత్రి అడ్లూరి

**ధర్మపురి ఫిబ్రవరి01**మున్సిపల్ ఎన్నికల్లో లబ్ధి పొందాలనే ఉద్దేశంతో ఫోన్ ట్యాపింగ్ సిట్ విచారణను అడ్డుపెట్టుకుని బీఆర్ఎస్ నేతలు సెంటిమెంట్ డ్రామాలు ఆడుతు న్నారని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తీవ్రంగా విమర్శించారు. మాజీ మంత్రి కేటీఆర్,హరీశ్ రావు లు విచారణను రాజకీయంగా మలిచే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఆదివారం ధర్మపురి మంత్రి క్యాంపు కార్యాలయంలో ఫోన్ ట్యాపింగ్ అంశంపై ఆయన మాట్లాడారు. కేసీఆర్‌ను సిట్ విచారణకు పిలిస్తే దేశం కోసం పోరాడిన వ్యక్తిలా యాత్రలు చేపట్టాలని బీఆర్ఎస్ పిలుపు నిస్తోందని విమర్శించారు. కాంగ్రెస్‌పై బురదజల్లే కార్యక్ర మంగా దీన్ని మార్చేందుకు ప్రయత్నిస్తోందని అన్నారు.ఫోన్ ట్యాపింగ్ చేసి వ్యాపారు లను బెదిరించి భూములు రాయించుకున్నది,డబ్బులు వసూలు చేసినది వాస్తవం కాదా అని



మంత్రి ప్రశ్నించారు.ఆధారా లు లేకుండా సిట్ ఎవరినీ విచార ణకు పిలవదని స్పష్టం చేశారు. విచారణ జరిగితేనే దోషులెవరో తేలుతుందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ఒక పాపమైతే, రెండో పెద్ద పాపం ఫోన్ ట్యాపింగ్ వ్యవహార మేనని మంత్రి మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ అత్యంత దుర్మార్గ మైన చర్య అని పేర్కొన్నారు. పదేళ్లు అధికారంలో ఉండి కల్వకుంట్ల రాజ్యం నెలకొల్పాలని భావించారని, ప్రజలు మార్పు కోరుకుని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొచ్చారని అన్నారు.పదేళ్ల పాలనలో జరిగిన అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగు లోకి వస్తుండటంతో ప్రజలు ఆశ్చర్యపోతున్నారని చెప్పారు. దేశంలోని పేదలకు ఎంతో ఉపయోగపడే జాతీయ ఉపాధి హామీ పథకం రద్దు అంశంపై ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా కేసీఆర్ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. వ్యక్తిగతంగా ఇబ్బంది వచ్చినప్పుడే రాష్ట్రం అశాంతిగా ఉందని బీఆర్ఎస్ నేతలు చిత్రీకరిస్తున్నారని విమర్శించారు.చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని, తప్పు చేసి దొరికిపోయిన బీఆర్ ఎస్ నేతలు తప్పించుకోవడానికి సెంటిమెంట్ రగిలిస్తున్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో అధికార పక్షంతో పాటు ప్రతిపక్షం ఉండాలని కాంగ్రెస్ పార్టీ విశ్వసి స్తుందని, ఆ దిశగానే ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపా రు.కాళేశ్వరం విషయంలో భవిష్య త్తులో సీబీఐ విచారణ కూడా తప్పదని అన్నారు. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని అడ్డుపెట్టు కుని చేసిన దోపిడిపై కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులు తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపిం గ్‌పై కవిత చేసిన ఆరోపణలపై ముందుగా వివరణ ఇవ్వాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నందయ్య,మండల అధ్యక్షుడు సంఘనబట్ల.దినేష్, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# సింగరేణిలో కాళీ పోస్టుల భర్తీకి వ్రాత పరీక్ష

**భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 01,:** సింగరేణి కాలరీస్ కంపెనీలో ఖాళీగా ఉన్న జూనియర్ ఎగ్జిక్యూటివ్(ఈ అండ్ఎం) (ఈ1-గ్రేడ్),జూనియర్ సైంటిఫిక్ ఆఫీసర్ (ఈ1-గ్రేడ్) పోస్టులను అంతర్గత అభ్యర్థులతో భర్తీ చేయుటకు ఆదివారం సింగరేణి మహిళా డిగ్రీ పీజి కళాశాల లో వ్రాత పరీక్ష నిర్వహించటం జరిగింది. ఈ వ్రాత పరీక్ష సెక్యూరిటీ విజిలెన్స్ సెక్యూరిటీ సిబ్బంది పర్యవేక్షణలో సిసి కెమెరాల నిఘా మధ్య నిర్వహిం చారు. సింగరేణి మహిళా డిగ్రీ పీజి కళాశాలలో జరిగిన ఈ పరీక్షను జిఎం(పర్సనల్) వెల్ఫేర్ సిఎస్ఆర్ అండ్ సెక్యూరిటీ జి.వి.కిరణ్ కుమార్, జిఎం (పర్సనల్) ఈఈ అండ్ ఆర్‌సి ఏజీఎం మురళీధర రావు, హెచ్ఓడి(విజిలెన్స్) పి.రాజీవ్ కుమార్ పర్యవేక్షించారు. పరీక్ష పూర్తిగా మెరిట్ పై ఆధారపడి ఉంటుందని దళారులకు ఎలాంటి ప్రమేయం ఉండదని వారిని నమ్మి ఎవరూ మోసపోవద్దని సూచించారు. ఈ పరీక్ష ఫలితాలు సింగరేణి వెబ్ సైట్, సింగరేణి ప్రధాన కార్యాలయ ముఖద్వారం వద్ద నోటీస్ బోర్డుద్వారా తెలియజేయటం జరుగుతుందని తెలియజేశారు. ఈ పరీక్ష నిర్వహణ పరిశీలనలో డిజిఎం(పర్సనల్) పి.వేణు గోపాలరావు, డివైపిఎం డి.నాగేశ్వరరావు, విజిలెన్స్ ఆఫీసర్లు బి.సమ్మయ్య, కే.రామకృష్ణ, సీనియర్ పిఓ పి.కాంతారావు, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చింతా శారద, ఇతర అధికారులు విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ సిబ్బంది రిక్రూట్మెంట్ ఉద్యోగులు పాల్గొన్నారు.





## అండర్ 19 ప్రపంచ కప్: పాకిస్థాన్‌తో మ్యాచ్ మరోసారి విఫలమైన వైభవ్ సూర్యవంశీ

అండర్ 19 ప్రపంచ కప్‌లో భాగంగా పాకిస్థాన్‌తో టీమిండియా తలపడుతోంది. టాస్ ఓడి బ్యాటింగ్‌కి దిగిన టీమిండియా.. కాస్త తడబడుతోంది. అయితే యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ ఔట్ అయిన తీరు ప్రస్తుతం చర్చనీయాంశం అయింది. ప్రత్యర్థి ఎవరైనా తన భారీ షాట్లతో విరుచుపడే వైభవ్.. పాక్‌తో మ్యాచ్ అనగానే కాస్త తడబడతాడు. అదే సీన్ మళ్లీ ఇప్పుడు కూడా రిపీట్ అయింది. అయితే ప్రస్తుతం మ్యాచ్(ఖఅఎవతీ 19 ఔజ 2026)లో ఒకే బంతికి రెండుసార్లు ఔట్ అయ్యే ప్రమాదం నుంచి తప్పించుకున్నా.. ఆ అదృష్టాన్ని కాసేపు కూడా నిలబెట్టుకోలేకపోయాడు.అండర్ 19 ప్రపంచ కప్‌లో భాగంగా పాక్‌తో జరుగుతోన్న కీలక పోరులో వైభవ్(ఋఅఎష్ణుజ రాబతీఋఋఎంష్ట్రఅ) ఆదిలో తనదైన శైలిలో మెరుపులు మెరిపించాడు. కేవలం 22 బంతుల్లోనే 5 ఫోర్లు, ఓ సిక్సర్‌తో 30 పరుగులు సాధించి దూకుడుగా కనిపించాడు. అయితే 8వ ఓవర్‌లో జరిగిన డ్రామా గురించే ప్రస్తుతం చర్చ అంతా! పాక్ బౌలర్ మహమ్మద్ సయ్యం వేసిన ఆ ఓవర్ మూడో బంతికి వైభవ్ పుల్ షాట్ ఆడబోయాడు. బంతి బ్యాట్ పైభాగంలో తగిలి గాల్లోకి లేచింది. షార్ట్ మిడ్ వికెట్ వద్ద ఉన్న పాక్ ఫీల్డర్ హుజైఫాకు అది చాలా సులువైన క్యాచ్. కానీ అతను దాన్ని నేలపాలు చేశాడు.అయతే క్యాచ్ డ్రాప్ అవ్వగానే వైభవ్ రన్ కోసం పరిగెత్తాడు. నాన్ స్ట్రైకర్ ఆరోన్ జార్జ్ నిరాకరించడంతో వెనక్కి తిరగాల్సి వచ్చింది. అప్పటికే ఫీల్డర్ బంతిని వికెట్ల వైపు విసిరాడు. అక్కడ వికెట్ కీపర్ లేకపోవడం, డైరెక్ట్ హిట్ అవ్వకపోవడంతో వైభవ్ తృటిలో రనౌట్ ప్రమాదం నుంచి కూడా తప్పించుకున్నాడు. అంటే ఒక్క బంతిలోనే అతనికి రెండుసార్లు లైఫ్ దొరికింది. స్టేడియంలోని అభిమానులంతా వైభవ్ ఇక పాకిస్థాన్‌ను ఆడేసుకుంటాడని ఆశపడ్డారు. కానీ ఆ అదృష్టం ఎక్కువ సేపు నిలవలేదు. ఆ తర్వాతి బంతికే వైభవ్ అనవసరమైన షాట్‌కు ప్రయత్నించి వికెట్ కీపర్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. ఈ షాక్ నుంచి భారత్ తేరుకోకముందే అదే ఓవర్ చివరి బంతికి కెప్టెన్ ఆయుష్ మ్హాత్రే కూడా ఔట్ అయ్యాడు. ఆ తర్వాతి ఓవర్లోనే ఆరోన్ జార్జ్ క్లీన్ బౌల్డ్ అవ్వడంతో భారత్ కేవలం 47 పరుగులకే 3 కీలక వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది.మరోవైపు 32 ఓవర్లకు టీమిండియా 4 వికెట్లు కోల్పోయి 147 పరుగులు చేసింది. వేదాంత్ త్రివేది(53లి) హాఫ్ సెంచరీ చేశాడు. మరో ఎండ్‌లో అభిజ్ఞాన్ కుందు(16లి) కొనసాగుతున్నాడు

# టీ20 ప్రపంచకప్‌నకు ముందే ఆ 4 సమస్యలకు దొరికిన పరిష్కారం




2026 టీ20 ప్రపంచ కప్‌నకు ముందు టీమ్ ఇండియా తమ ఆటతీరును, శైలిని గణనీయంగా మార్చుకుంది. న్యూజిలాండ్‌తో జరిగిన ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ముగిసిన తర్వాత, జట్టు ముందున్న నాలుగు ప్రధాన సమస్యలకు విజయవంతంగా పరిష్కారం లభించిందని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ మార్పులు జట్టుకు, అభిమానులకు పెద్ద ఊరటనిచ్చాయి.1. ఓపెనర్లపై క్లారిటీ.మొదటి సమస్య జట్టు ఓపెనర్లు ఎవరనే దానిపై ఉన్న అనిశ్చితి నెలకొంది. సిరీస్‌కు ముందు ఇషాన్ కిషన్‌ను జట్టులోకి తీసుకోవడంతో, సంజూ సామ్సన్ భవిష్యత్తుపై ప్రశ్నలు తలెత్తాయి. అయితే, సిరీస్ పూర్తయ్యేసరికి సంజూ సామ్సన్ తన స్థానాన్ని కోల్పోయాడు. ఐదవ టీ20లో ఇషాన్ కిషన్ వికెట్ కీపింగ్ చేయడంతో, 2026 టీ20 ప్రపంచ కప్‌నకు ఇషాన్ కిషన్ మొదటి ఛాయిస్ వికెట్ కీపర్, ఓపెనర్‌గా ఉంటాడని స్పష్టమైన సంకేతం లభించింది. ఇది ఓపెనర్ల సమస్యకు స్పష్టమైన పరిష్కారం.2. తిలక్ వర్మపై సందేహాలు.రెండవ సమస్య యువ బ్యాట్స్‌మన్ తిలక్ వర్మ స్థితి. అతను ఎప్పుడు జట్టులోకి వస్తాడు, అతని పాత్ర ఏమిటని అనేకమంది ఆలోచించారు. ఇప్పుడు తిలక్ వర్మ వార్మప్ మ్యాచ్‌లకు సిద్ధంగా ఉన్నాడు. అతను ఫిట్‌నెస్ టెస్ట్‌ను విజయవంతంగా పూర్తి చేశాడని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (జుజు) ధృవీకరించింది. తిలక్ వర్మ జట్టులోకి తిరిగి వస్తే, అతను వన్-డౌన్ స్థానంలో ఆడతాడు. ఇది ఇషాన్ కిషన్ ఓపెనర్‌గా కొనసాగుతాడని మరింత ధృవీకరిస్తుంది, తద్వారా జట్టు బ్యాటింగ్ ఆర్డర్‌కు స్థిరత్వం వస్తుంది.3. సూర్యకుమార్ ఫాం.మూడవది, స్టార్ బ్యాట్స్‌మన్ సూర్యకుమార్ యాదవ్ ఫామ్‌కు సంబంధించిన ఆందోళనలు. గత కొంతకాలంగా సూర్యకుమార్ యాదవ్ రన్స్ చేయడంలో ఇబ్బంది పడుతున్నాడని, జట్టుకు భారంగా మారుతున్నాడని చాలామంది భయపడ్డారు. అయితే, 2026 జనవరి నెలలోనే అతను 2025 మొత్తం సాధించిన రన్స్‌కంటే ఎక్కువ రన్స్ చేసి పూర్తి ఫామ్‌లోకి తిరిగి వచ్చాడు. అతను సరైన సమయంలో ఫామ్‌లోకి రావడం జట్టుకు చాలా సానుకూల అంశం, ఇది అభిమానుల ఆందోళనలను తొలగించింది.4. టీమిండియా అప్రోచ్.చివరగా, 2026 ౦20 ప్రపంచ కప్‌కు టీమ్ ఇండియా అప్రోచ్ ఎలా ఉంటుందనే దానిపై ఉన్న సందేహాలు తొలగిపోయాయి. గతంలో, ఒక మూడు-నాలుగు సంవత్సరాల క్రితం, పవర్ ప్లేలో రెండు వికెట్లు పడితే టీమ్ ఇండియా రన్ రేట్‌ను నెమ్మది చేసి, 160-170 లక్ష్యంగా ఆడేది. అయితే, ఇప్పుడు జట్టు విధానం పూర్తిగా దూకుడుగా మారింది. వికెట్లు పడుతున్నప్పటికీ, బ్యాట్స్‌మెన్‌లు పరుగులు చేయడానికే ప్రాధాన్యత ఇస్తున్నారు. 200 పైన టార్గెట్ సెట్ చేయడం, అవసరమైతే రికార్డులను బద్దలు కొట్టడం అనే లక్ష్యంతో ప్రతి బ్యాట్స్‌మెన్ ఆడుతున్నాడు. సిక్స్‌లు, ఫోర్‌లు కొట్టడానికి వెనుకాడడం లేదు. టీమ్ ఇండియా ఈ దూకుడు విధానాన్ని చూసిన తర్వాత, ఇతర జట్లు ఖచ్చితంగా వణికిపోతాయి. ఇందుకోసం ప్రత్యేక ప్రణాళికలు వేసుకోవాల్సిన ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# టీ20 ప్రపంచ కప్ హిస్టరీలో 8 భారీ సెంచరీలు నంబర్ వన్ ప్లేస్ ఎవరిదో తెలుసా




2026 టీ20 ప్రపంచ కప్ కోసం రంగం సిద్ధమైంది. ఫిబ్రవరి 7 నుంచి ప్రారంభమయ్యే ఈ టోర్నమెంట్‌లో 20 జట్లు టైటిల్ కోసం పోటీపడతాయి. మొదటి టీ20 ప్రపంచ కప్ 2007లో జరిగింది. అప్పటి నుంచి ఈ టోర్నమెంట్‌లో 11 సెంచరీలు నమోదయ్యాయి బ్రెండన్ మెకల్లమ్ (న్యూజిలాండ్): 2012 టీ20 ప్రపంచ కప్‌లో బంగ్లాదేశ్‌పై 58 బంతుల్లో 123 పరుగులు చేశాడు. 11 ఫోర్లు, 6 సిక్సర్లతో ఊచకోత కోశాడు. ఈ మ్యాచ్ పల్లికల్‌లో జరిగింది.క్రిస్ గేల్ (వెస్టిండీస్): 2007లో జరిగిన తొలి టీ20 ప్రపంచ కప్‌లో దక్షిణాఫ్రికాపై ఎడమచేతి వాటం ఓపెనర్ క్రిస్ గేల్ 57 బంతుల్లో 117 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్ జోహన్నెస్‌బర్గ్‌లో జరిగింది.అలెక్స్ హేల్స్ (ఇంగ్లాండ్): ఈ డాషింగ్ ఇంగ్లాండ్ ఓపెనర్ 2014లో శ్రీలంకపై 64 బంతుల్లో అజేయంగా 116 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్ చట్టోగ్రామ్‌లో జరిగింది.అహ్మద్ షెహజాద్ (పాకిస్తాన్): 2014లో మీర్పూర్‌లో జరిగిన టీ20 ప్రపంచకప్‌లో బంగ్లాదేశ్‌పై పాకిస్తాన్ మాజీ ఓపెనర్ అహ్మద్ షెహజాద్ 62 బంతుల్లో అజేయంగా 111 పరుగులు చేశాడు.రిలే రస్సో (దక్షిణాఫ్రికా): సిడ్నీలో జరిగిన 2022 టీ20 ప్రపంచ కప్‌లో బంగ్లాదేశ్‌పై ఆఫ్రికన్ జట్టుకు చెందిన ఈ స్టార్ బ్యాట్స్‌మన్ 56 బంతుల్లో 109 పరుగులు చేశాడు.గ్లెన్ ఫిలిప్స్ (న్యూజిలాండ్): సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో జరిగిన 2022 టీ20 ప్రపంచ కప్‌లో శ్రీలంకపై స్టార్ కివీస్ క్రికెటర్ గ్లెన్ ఫిలిప్స్ 64 బంతుల్లో 104 పరుగులు చేశాడు.తమీమ్ ఇక్బాల్ (బంగ్లాదేశ్): 2016లో ధర్మశాలలో జరిగిన టీ20 ప్రపంచ కప్‌లో ఓమన్‌పై బంగ్లాదేశ్ మాజీ కెప్టెన్ తమీమ్ ఇక్బాల్ 63 బంతుల్లో అజేయంగా 103 పరుగులు చేశాడు.జోస్ బట్లర్ (ఇంగ్లండ్): సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో జరిగిన 2022 టీ20 ప్రపంచ కప్‌లో శ్రీలంకపై స్టార్ కివీస్ క్రికెటర్ గ్లెన్ ఫిలిప్స్ 64 బంతుల్లో 104 పరుగులు చేశాడు.

# బడ్జెట్ డే స్టాక్ మార్కెట్ పరిస్థితి ఎలా ఉందంటే




కేంద్ర బడ్జెట్ 2026-27 సమర్పణ ముందు భారత ఈక్విటీ మార్కెట్లు ఫ్లాట్‌గా ట్రేడవుతున్నాయి. ఇండియా ఎ×శ 4.5 శాతానికి పైగా పెరగగా, విదేశీ సంస్థాగత పెట్టుబడిదారుల అమ్మకాల నేపథ్యంలో మార్కెట్లు అస్థిరంగా ఉంటాయని నిపుణులు అంచనా. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తొలిసారి ఆదివారం బడ్జెట్ సమర్పిస్తున్నారు.కేంద్ర బడ్జెట్ కంటే ముందు ఫిబ్రవరి 1 (ఆదివారం)న భారత ఈక్విటీ మార్కెట్లు ఫ్లాట్‌గా ట్రేడవుతున్నాయి. అలాగే ప్రారంభ ట్రేడింగ్‌లో ఇండియా ఎ×శ 4.5 శాతానికి పైగా పెరిగింది. విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు నిరంతర అమ్మకాల మధ్య షేర్ మార్కెట్లు అస్థిరంగా ఉంటాయని నిపుణులు భావిస్తున్నారు. 30-షేర్ల సెన్సెక్స్ 119.19 పాయింట్లు తగ్గి 82,388.97 వద్ద ప్రారంభమవగా, నిఫ్టీ 13.1 పాయింట్లు జోడించి 25,333.75 వద్ద ప్రారంభమైంది.గత ట్రేడింగ్ సెషన్‌లో సెన్సెక్స్ 82,269.78 వద్ద, నిఫ్టీ 50 25,320.65 వద్ద ముగిశాయి. కాగా ఈ రోజు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా తొమ్మిదవ బడ్జెట్‌ను సమర్పించనున్నారు. ఆదివారం నాడు ఏప్రిల్ 2026 నుండి మార్చి 2027 ఆర్థిక సంవత్సరం (2026-27) బడ్జెట్‌ను సమర్పించడం స్వతంత్ర భారతదేశ చరిత్రలో మొదటిది. 2026 బడ్జెట్ వృద్ధి వేగాన్ని కొనసాగించడానికి, ఆర్థిక క్రమశిక్షణను కొనసాగించడానికి, ఖూ సుంకాలతో సహా ప్రపంచ వాణిజ్య ఘర్షణల నుండి ఆర్థిక వ్యవస్థను రక్షించగల సంస్కరణలను కలిగి ఉండటానికి చర్యలను ఆవిష్కరిస్తుందని భావిస్తున్నారు. ఈ క్రమంలో నేటి ప్రత్యేక ట్రేడింగ్ సెషన్‌లో నిపుణులు అస్థిరంగా ఉంటారని భావిస్తున్నారు.


## కంపెనీల మాయాజాలం.. పేరుకు రూ.18 లక్షల ప్యాకేజీ చేతికి ఇచ్చేది కేవలం రూ.6 లక్షలు! అది ఎలాగంటే




ఈ మధ్యకాలంలో ఐటీ రంగంలో భారీ ప్యాకేజీతో పలు కంపెనీలు యువతను హైర్ చేసుకుంటున్నాయి. ఆ నంబర్లు చూస్తుంటే.. మతి పోతుంది. ఏకంగా రూ.12 లక్షలు, రూ.15 లక్షలు, రూ.18 లక్షల ప్యాకేజీ అంటూ ఊదరగొడుతున్నాయి. కానీ వీటి వెనుక ఓ మాయాజాలం ఉంది. ఆఫర్ లెటర్‌పై ముద్రించిన లక్షలు తరచుగా ఆకర్షణీయంగా ఉంటాయి, కానీ పూర్తి మొత్తం వాస్తవానికి వారి బ్యాంక్ ఖాతాకు చేరుతుందా? అంటే చేరదు. ఇటీవల ఒక స్టార్టప్ వ్యవస్థాపకుడు లింక్డ్‌ఇన్‌లో కఠినమైన వాస్తవాన్ని వెల్లడించాడు. కంపెనీలు అధిక జుజ చూపించి అభ్యర్థులను ఎలా ఆకర్షిస్తాయి, వాస్తవ జీతం ఎలా ఉంటుందో వివరించాడు.రూ.18 లక్షల ఆఫర్ గురించి షాకింగ్ నిజంబ్లాక్స్ బ్లాక్ వ్యవస్థాపకుడు సాహిల్ ఠాకూర్ ఇటీవల సోషల్ మీడియాలో ఒక సంఘటనను పంచుకున్నారు. ఇది కార్పొరేట్ ప్రపంచంలో జీతాల నిర్మాణాల గురించి కొత్త చర్చకు దారితీసింది. తన విద్యార్థులలో ఒకరి కథను ఆయన వివరించారు, వారికి స్టార్టప్ నుండి సంవత్సరానికి రూ.18 లక్షల (ఙూూ) ఉద్యోగ ఆఫర్ లభించింది. ఈ సంఖ్య ఒక కొత్త విద్యార్థికి ఆకట్టుకునేలా అనిపించవచ్చు.సాహిల్ ఠాకూర్ ఈ ఆఫర్‌ను లోతుగా పరిశీలించినప్పుడు, ఈ 18 లక్షల రూపాయల ప్యాకేజీ వాస్తవానికి పలు షరతులతో కూడి ఉంటుంది. ఆఫర్ వివరణాత్మక విశ్లేషణలో ఉద్యోగి స్థిర మూల జీతం సంవత్సరానికి రూ.6 లక్షలు మాత్రమే అని తేలింది. దీని అర్థం నెలకు రూ.50,000 మాత్రమే అతని ఖాతాలో జమ అవుతాయి. మిగిలిన రూ.12 లక్షలు వేరే ఖర్చుల్లో కంపెనీ ఖాతాలోనే ఉండిపోతాయి.పనితీరు బోనస్‌ల భ్రమకంపెనీలు జీతం పెంచడానికి వివిధ లొసుగులను ఎలా జోడించాయో వివరించారు. రూ.18 లక్షల్లో రూ.4 లక్షలు "పనితీరు బోనస్" గా కేటాయిస్తారు. ఉద్యోగి తమ లక్ష్యంలో 120 శాతం సాధించినట్లయితే మాత్రమే ఈ బోనస్ చెల్లిస్తారు. వాస్తవమేమిటంటే ఈ లక్ష్యాలను నిర్వాహకులు నిర్దేశిస్తారు. అవి చాలా కష్టంగా ఉంటాయి. షేర్లుజీతం ప్యాకేజీని గణనీయంగా పెంచడానికి రూ.5 లక్షల విలువైన జుూూ లు (ఉద్యోగుల స్టాక్ ఎంపికలు) కూడా యాడ్ చేస్తారు. ఇవి కంపెనీ షేర్లు వీటి విలువ కంపెనీ ప్రస్తుత వాల్యుయేషన్ ఆధారంగా ఉంటుంది. ఉద్యోగి ఈ షేర్లను నాలుగు సంవత్సరాల కాలంలో వాయిదాలలో అందుకుంటారు. అతిపెద్ద ప్రమాదం ఏమిటంటే కంపెనీ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఙూూ)లో జాబితా చేయబడితే లేదా పెద్ద కంపెనీ కొనుగోలు చేస్తేనే ఈ షేర్లు అర్థవంతంగా మారతాయి. జరగకపోతే ఆ రూ.5 లక్షల విలువ సున్నాగా మారవచ్చు.

# సెమీకండక్టర్ మిషన్ కోసం రూ.40 వేల కోట్లు





కేంద్ర బడ్జెట్‌లో సెమీకండక్టర్ ఇండియా మిషన్ 2.0కు రూ.40 వేల కోట్లు కేటాయించారు. భారత్‌ను సెమీకండక్టర్, ఎలక్ట్రానిక్స్ తయారీ కేంద్రంగా మార్చడమే లక్ష్యం. దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించి, దేశీయంగా చిప్ ఉత్పత్తిని ప్రోత్సహించడానికి ఇది కీలక అడుగు. బయోఫార్మా శక్తి పథకానికి రూ.10 వేల కోట్లు కేటాయించారు. ఊహించనట్టుగానే సెమీకండక్టర్ మిషన్ కోసం కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో భారీగా నిధులు కేటాయించింది. (ఆదివారం) కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. దేశ సెమీ కండక్టర్ రంగం వృద్ధి కోసం సెమీకండక్టర్ ఇండియా మిషన్ 2.ఓ ప్రకటించారు. భారత్‌ను సెమీకండక్టర్ హబ్‌గా మార్చడంలో భాగంగా రూ.40 వేల కోట్లు కేటాయించనున్నట్లు తెలిపారు. అలాగే రూ.10వేల కోట్లతో బయోఫార్మా శక్తి పథకాన్ని మంత్రి ప్రకటించారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా తొమ్మిదోసారి బడ్జెట్‌ను సమర్పించారు. అంతకుముందు బడ్జెట్ పత్రాలను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు కేంద్ర మంత్రి అందజేశారు. కేంద్ర మంత్రివర్గం సమావేశమై బడ్జెట్‌కు ఆమోదం తెలిపింది. ఆ తర్వాత ఆర్థిక మంత్రి లోక్ సభలో బడ్జెట్ ప్రసంగం ప్రారంభించారు.సెమీకండక్టర్ మిషన్‌భారత్‌ను సెమీకండక్టర్ మిషన్ (×ూవీ) దేశాన్ని ఎలక్ట్రానిక్స్ తయారీ, డిజైన్ హబ్‌గా మార్చే లక్ష్యంతో రూ.76,000 కోట్ల బడ్జెట్‌తో ?కేంద్ర ప్రభుత్వం ఈ ప్రతిష్టాత్మక పథకం ప్రారంభించింది. ఇది సెమీకండక్టర్ ఫ్యాబ్‌లు, డిస్‌ప్లే ఫ్యాబ్‌లు, చిప్ డిజైన్ తయారీకి 50 శాతం వరకు ఆర్థిక సహాయం అందిస్తుంది. సెమీకండక్టర్ రంగం వృద్ధి కోసం సెమీకండక్టర్ ఇండియా మిషన్ 2.0 కింద రూ.40,000 కోట్లు కేటాయించారు. భారతదేశంలో సెమీకండక్టర్, డిస్‌ప్లే ఎకో సిస్టమ్ నిర్మించడం, దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడం దీని ప్రధాన లక్ష్యం.



## రాజుభాయ్ సినిమాలోని ఆ పాటకు ఎన్నో కష్టాలు పడ్డా

తెలుగు సినిమా ప్రపంచంలో గేయ రచయితగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు సుద్దాల అశోక్ తేజ. దశాబ్దాలుగా ఎన్నో అద్భుతమైన పాటలతో అడియన్స్ హృదయాలు గెలుచుకున్నారు. సినీ పాటల ప్రపంచంలో తన ప్రస్థానం అద్భుతంగా, అనూహ్యంగా సాగిందని, ప్రతిరోజూ కొత్త అనుభూతినిస్తుందని అన్నారు. ఉత్సాహం, ఉత్కంఠ, భయం ఉండేవో, సంవత్సరాల తర్వాత కూడా అవే భావనలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ నిరంతర ఉత్సాహమే తన పాటల్లో సాంద్రత తగ్గకుండా చూస్తుందని ఆయన నమ్ముతారు. పాటల ప్రయాణంలో ఎప్పుడూ అలసట, లేదా ఇక చాలు అనే భావన రాలేదని అశోక్ తేజ అన్నారు. ఎందుకంటే పాట రాయడం అనేది ఒక ఉద్యోగం కాదని, అది ప్రతి ఒక్క సన్నివేశానికి ఒక కొత్త జీవితాన్ని ప్రసాదిస్తుందని వివరించారు. పాట కేవలం ప్రేక్షకులకో, నటులకో కాదని, రాస్తున్న రచయితకు కూడా ఒక కొత్త జీవితాన్ని ఇస్తుందని ఆయన అన్నారు. చాలామంది ఇతరులకు జీవితాన్ని ఇస్తామనే భ్రమలో ఉంటారని, కానీ ఒక్కొక్క పాట రచయిత జీవితాన్ని విశ్వరూపంగా తీర్చిదిద్దుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఒక రోజు అందమైన అమ్మాయి గురించి రాస్తే, మరుసటి రోజు విషాద మరణం గురించి రాయాల్సి ఉంటుందని, ఇలా వైవిధ్యమైన జీవితం ఎంత వైవిధ్యమైందో పాటల క్రియేషన్ కూడా అంతే వైవిధ్యంగా ఉంటుందని తెలిపారు.తన చిన్నతనంలోనే, ఐదవ తరగతిలో ఉన్నప్పుడే పాట తన బాట అని నిర్ణయించుకున్నట్లు అశోక్ తేజ వెల్లడించారు. నటించడం, నాటకాలు రాయడం, ఉపన్యాసాలు ఇవ్వడం వంటి అనేక ఇతర ప్రతిభలు ఉన్నప్పటికీ, ఆయన ప్రాధాన్యత ఎప్పుడూ పాటకే. ఆయన తండ్రి కూడా గేయ రచయిత కావడంతో, ఆయన ఇంట్లో పాట పుట్టకముందే వాతావరణం సిద్ధంగా ఉందని, దాన్ని "గీతావరణం"గా తెలిపారు. ఒక రచయిత తన పేరు చెప్పగానే పాట, పాట చెప్పగానే పేరు గుర్తొచ్చే స్థాయికి చేరుకోవడం చాలా ముఖ్యమని సుద్దాల అశోక్ తేజ అన్నారు.రచయితగా తన సృజనాత్మకతకు నిదర్శనంగా "రాజూ బాయ్" సినిమాలో చేపల గురించి రాసిన పాట గురించి చెప్పుకోచ్చారు. చేపల గురించి అవగాహన లేకపోయినా, అనేక మందికి ఫోన్ చేసి సమాచారం సేకరించి, "కొర్రమీనుకు సోరా చేపకు కళ్యాణం, జిల్లా రొయ్య మొప్ప నంది వైభోగం" వంటి అద్భుతమైన సాహిత్యాన్ని సృష్టించడం తనకు కత్తి మీద సాము లాంటి అనుభవమని పేర్కొన్నారు. ఇలాంటి సవాళ్లను స్వీకరించి, విభిన్నమైన పాటలను అందించడంలోనే నిజమైన సంతృప్తి ఉందని సుద్దాల అశోక్ తేజ తెలిపారు.

## హీరోగా సినిమా తీస్తానని చెప్పి ఆ నిర్మాత చిరంజీవికి హ్యాండ్ ఇచ్చాడట



ప్రతి వ్యక్తిలోనూ అభద్రతాభావం, భవిష్యత్తు గురించి భయం ఉండటం సహజం. సినిమా సెలబ్రిటీలు కూడా దీనికి అతీతులు కారు. ముఖ్యంగా ఎదుగుతున్న దశలో ఉన్న హీరోలకు ఈ భావం మరింత ఎక్కువగా ఉంటుంది. సినీ ఇండస్ట్రీ అనేది కలల ప్రపంచం అయినప్పటికీ, ఇందులోని పోటీ, అనిశ్చితి నటుల జీవితాలను ప్రభావితం చేస్తాయి. మెగాస్టార్ చిరంజీవి తన కెరీర్‌ను చాలా జాగ్రత్తతో ప్రారంభించారట. ఇండస్ట్రీలోని విషాద గాథల గురించి ఆయన చాలా విన్నారు. మద్రాసులోని పాండీ బజార్‌లో తగిన గుర్తింపు, సరైన అవకాశాలు దొరక్క నిరాశలో మునిగిన నటులు ఎక్కువగా ఉంటారని ఆయనకు తెలుసు. అంతేకాకుండా, మద్రాసు వెళ్లిన కొత్తల్లో సిగరెట్లు కాల్చడం, కిళ్లీ వేసుకోవడం వంటి అలవాట్లకు దూరంగా ఉండేవారు. కెరీర్ తొలినాళ్ళలో పారితోషికం విషయంలో కూడా ఆయనకు పెద్దగా పట్టింపు ఉండేది కాదు. నిర్మాతలు ఒక మొత్తం ఇస్తానని చెప్పి, చివరకు రూ.2000 ఇచ్చి సర్దుకోమన్నా, మారు మాట్లాడకుండా తీసుకున్న సందర్భాలు ఆయన జీవితంలో ఎన్నో ఉన్నాయట.ఒకరోజు సత్య చిత్ర సంస్థ నుంచి పిలుపు వచ్చింది. అడవిరాముడు లాంటి విజయవంతమైన చిత్రాన్ని నిర్మించిన పెద్ద సంస్థ కావడంతో, మంచి పాత్ర వస్తుందని ఆశతో వెళ్లారు. అక్కడ సంస్థ అధినేతలలో ఒకరైన సూర్యనారాయణ, హీరో కృష్ణతో కొత్త అల్లుడు అనే చిత్రంలో విలన్ పాత్ర చేయమని చెప్పారు. కైకాల సత్యనారాయణ ప్రధాన విలన్‌గా ఉన్నారని తెలిపారు. అప్పటికే చిరంజీవి ఆరని మంటలు, ఊరికిచ్చిన మాట లాంటి చిత్రాలలో హీరోగా నటిస్తున్నారు. అందుకే విలన్ పత్రాలు వేయడం లేదని చెప్పారట. కానీ సూర్యనారాయణ వదిలిపెట్టలేదు. "మీరు టాలెంట్ ఉన్న ఆర్టిస్ట్, హిందీలో శత్రుఘ్నసిన్హా వంటివారు విలన్ పాత్రలు వేయడం లేదా? పైగా త్వరలోనే మిమ్మల్ని హీరోగా పెట్టి సినిమా చేయాలని మేము అనుకుంటున్నాము," అంటూ నమ్మబలికి ఒప్పించారు. సత్య చిత్ర పెద్ద సంస్థ కావడంతో, రాఘవేంద్ర రావు వంటి దర్శకులతో వారికి పరిచయాలు ఉండటంతో, తాను నో అంటే వారికి చెడుగా చెబుతారేమోనని, అవకాశాలు పోతాయేమోనని చిరంజీవి ఆలోచించరు. త్వరలో హీరోగా సినిమా చేస్తారనే ఆశతో, విలన్ పాత్రకు అంగీకరించారట.కొత్త అల్లుడు చిత్రం పూర్తయింది. ఆ తర్వాత మళ్లీ హీరో కృష్ణతో కొత్తపేట రౌడీ చిత్రాన్ని సత్యనారాయణ, సూర్యనారాయణ ప్రారంభించారు. అందులో గెస్ట్ పాత్ర చేయమని చిరంజీవిని అడిగారు. హీరోగా సినిమా చేస్తానని హామీ ఇచ్చి ఇప్పుడు గెస్ట్ పాత్ర వేయమంటారేమిటని చిరంజీవి మనసులో అనుకున్నారట. కానీ సూర్యనారాయణను గట్టిగా ప్రశ్నించలేదట. సూర్యనారాయణ మళ్లీ కొత్తపేట రౌడీలో పాజిటివ్ రోల్ అని, ఒక పాట కూడా ఉంటుందని, ఇది చేయమని, ఆ తర్వాత ఆయన హీరోగా చేయబోయే చిత్రానికి కథ సిద్ధమైందని, వచ్చే ఏడాది క్వీన్ ఎలిజబెత్ సొంత షిప్ బొంబాయి వస్తుందని, దానిలో షూటింగ్ చేయాలని ఇలా కొత్త ఆశలు చూపించి గెస్ట్ రోల్ చేయించారట.చిరంజీవి ఇలా విలన్, గెస్ట్ రోల్స్ చేయడం, ఆయనను హీరోగా పెట్టి సినిమాలు తీస్తున్న ఇతర నిర్మాతల నుంచి విమర్శలు వచ్చాయి. "మిమ్మల్ని హీరోగా మీరేమో విలన్, గెస్ట్ రోల్స్ చేస్తున్నారు, ఇది మా సినిమాలకు దెబ్బ కదా" అని వారు అనేవారట. వారికి నచ్చజెప్పి చిరంజీవి కొత్తపేట రౌడీ చిత్రంలో నటించారట. అయితే, సూర్యనారాయణ చెప్పిన కబుర్లన్నీ అబద్ధమని ఆ సినిమా విడుదలయ్యాక తెలిసింది. ఆయన మోసానికి చిరంజీవి బాధపడ్డారు. ఆపై చిరంజీవి క్రమక్రమంగా మంచి పేరు తెచ్చుకోవడమే కాకుండా.. బ్లాక్ బస్టర్ హిట్స్ అందుకుని.. ఇప్పుడు టాలీవుడ్‌కు పెద్దన్నయ్యగా మారిన సంగతి మనకు తెలిసిందే

## చందమామ వచ్చేసిందిరోయ్ అందంలో తగ్గేదేలే అంటున్న కాజల్



హీరోయిన్ కాజల్ అగర్వాల్ కు ఉన్న క్రేజ్ గురించి తెలిసిందే. లక్ష్మీ కళ్యాణం సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన ఈ ముద్దుగుమ్మ.. ఆ తర్వాత తెలుగులో వరుస సినిమాల్లో నటించి స్టార్ డమ్ సంపాదించుకుంది. కెరీర్ ఫాంలో ఉన్నప్పుడే స్నేహితుడిని పెళ్లి చేసుకుని సినిమాలకు దూరమయ్యింది. చాలా కాలం తర్వాత ఇప్పుడు సోషల్ మీడియాలో ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోస్ తెగ వైరలవుతున్నాయి.టాలీవుడ్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. దక్షిణాదిలో టాప్ హీరోయిన్లలలో ఒకరిగా మారిన కాజల్..కెరీర్ ఫాంలో ఉన్నప్పుడే తన స్నేహితుడు గౌతమ్ కిచ్లూని పెళ్లి చేసుకుని సినిమాలకు దూరంగా ఉంది. ఈ దంపతులకు నీల్ కిచ్లూ అనే బాబు ఉన్నారు. టాలీవుడ్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. దక్షిణాదిలో టాప్ హీరోయిన్లలలో ఒకరిగా మారిన కాజల్..కెరీర్ ఫాంలో ఉన్నప్పుడే తన స్నేహితుడు గౌతమ్ కిచ్లూని పెళ్లి చేసుకుని సినిమాలకు దూరంగా ఉంది. ఈ దంపతులకు నీల్ కిచ్లూ అనే బాబు ఉన్నారు.పెళ్లి తర్వాత సినిమాలకు దూరంగా ఉంటున్న కాజల్.. సోషల్ మీడియాలో మాత్రం అందాల గత్తరలేపుతుంది. చాలా కాలం తర్వాత గ్లామర్ లుక్స్ లో ఫోటోస్ షేర్ చేసింది. నాలుగు పదుల వయసులోనూ ఏమాత్రం తగ్గని అందంతో కట్టిపడేస్తుంది కాజల్. తాజాగా ఆమె షేర్ చేసిన ఫోటోస్ ఆకట్టుకుంటున్నాయి. పెళ్లి తర్వాత సినిమాలకు దూరంగా ఉంటున్న కాజల్.. సోషల్ మీడియాలో మాత్రం అందాల గత్తరలేపుతుంది. చాలా కాలం తర్వాత గ్లామర్ లుక్స్ లో ఫోటోస్ షేర్ చేసింది. నాలుగు పదుల వయసులోనూ ఏమాత్రం తగ్గని అందంతో కట్టిపడేస్తుంది కాజల్. తాజాగా ఆమె షేర్ చేసిన ఫోటోస్ ఆకట్టుకుంటున్నాయి.లక్ష్మీ కళ్యాణం సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన కాజల్.. తొలి చిత్రంతోనే నటిగా ప్రశంసలు అందుకుంది. ఆ తర్వాత చందమామ మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. తెలుగులో ప్రభాస్, ఎన్టీఆర్, రామ్ చరణ్, నాగ చైతన్య వంటి స్టార్ హీరోలతో ఎన్నో హిట్స్ చేసింది ఈ అమ్మడు. లక్ష్మీ కళ్యాణం సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన కాజల్.. తొలి చిత్రంతోనే నటిగా ప్రశంసలు అందుకుంది. ఆ తర్వాత చందమామ మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. తెలుగులో ప్రభాస్, ఎన్టీఆర్, రామ్ చరణ్, నాగ చైతన్య వంటి స్టార్ హీరోలతో ఎన్నో హిట్స్ చేసింది ఈ అమ్మడు. తెలుగుతోపాటు తమిళంలోనూ వరుస హిట్స్ అందుకున్న ఈ అమ్మడు.. ఇప్పుడు సరైన ఆఫర్ కోసం ఎదురుచూస్తుంది. ప్రస్తుతం కాజల్ వయసు 40 సంవత్సరాలు. ఇప్పటికీ ఏమాత్రం తగ్గని అందంతో కట్టిపడేస్తుంది ఈ వయ్యారి. కాజల్ ఒక్క సినిమాకు రూ.2 కోట్లు తీసుకుంటుందని సమాచారం.తెలుగుతోపాటు తమిళంలోనూ వరుస హిట్స్ అందుకున్న ఈ అమ్మడు.. ఇప్పుడు సరైన ఆఫర్ కోసం ఎదురుచూస్తుంది. ప్రస్తుతం కాజల్ వయసు 40 సంవత్సరాలు. ఇప్పటికీ ఏమాత్రం తగ్గని అందంతో కట్టిపడేస్తుంది ఈ వయ్యారి. కాజల్ ఒక్క సినిమాకు రూ.2 కోట్లు తీసుకుంటుందని సమాచారం.నివేదికల ప్రకారం కాజల్ ఆస్తులు దాదాపు రూ.80 కోట్ల వరకు ఉన్నట్లు సమాచారం. అలాగే ఆమె సినిమాలతోపాటు యాడ్స్, బ్రాండ్ ప్రమోషన్స్ ద్వారా భారీగానే సంపాదిస్తుందని టాక్. ఇప్పుడు ఆమె సంవత్సరానికి రూ. 6 కోట్లు తీసుకుంటుందని అంచనా.నివేదికల ప్రకారం కాజల్ ఆస్తులు దాదాపు రూ.80 కోట్ల వరకు ఉన్నట్లు సమాచారం. అలాగే ఆమె సినిమాలతోపాటు యాడ్స్, బ్రాండ్ ప్రమోషన్స్ ద్వారా భారీగానే సంపాదిస్తుందని టాక్. ఇప్పుడు ఆమె సంవత్సరానికి రూ. 6 కోట్లు తీసుకుంటుందని అంచనా.

## హాస్యబ్రహ్మకు పుట్టినరోజు శుభాకాంక్షలు






తెలుగు సినిమా పేరు చెబితే ప్రపంచానికి ముందుగా గుర్తొచ్చే ముఖం ఆయనది. ఆయన తెరపై కనిపిస్తే చాలు, ఒక్క డైలాగ్ కూడా చెప్పకుండానే థియేటర్లు నవ్వులతో దద్దరిల్లిపోతాయి. ఆయన ముఖంలోని హావభావాలు చూసి పరవశించని సినీ ప్రేమికుడు ఉండడు. వెయ్యికి పైగా సినిమాల్లో నటించి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో తన పేరును సువర్ణాక్షరాలతో లిఖించుకున్న ఘనత ఆయనది. నవ్వు అనేది ఒక మందు అయితే, ఆ మందును తెలుగు ప్రజలకు కొన్ని దశాబ్దాలుగా ఉచితంగా పంపిణీ చేస్తున్న గొప్ప వైద్యుడు ఆయన. నేటి తరం సోషల్ మీడియా ప్రపంచంలో మీమ్స్ అనేవి ఆయన లేనిదే ఊపిరి పోసుకోలేవు. ఈరోజు(ఫిబ్రవరి 1) పుట్టినరోజు జరుపుకుంటున్న ఆ హాస్య బ్రహ్మ బ్రహ్మానందం ప్రస్థానం గురించి, ఆయన మన జీవితాల్లో నింపిన నవ్వుల గురించి ఆసక్తికర విశేషాలు తెలుసుకుందాం..గుంటూరు జిల్లాలోని సత్తెనపల్లిలో ఒక సామాన్య కుటుంబంలో జన్మించిన బ్రహ్మానందం.. వృత్తిరీత్యా తెలుగు అధ్యాపకుడిగా పనిచేశారు. అయితే ఆయనలో ఉన్న కళాకారుడు ఆయనను వెండితెర వైపు నడిపించింది. జంధ్యాల దర్శకత్వంలో వచ్చిన సినిమాల ద్వారా తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన ఆయన, అతి తక్కువ కాలంలోనే టాలీవుడ్‌లో ఒక అనివార్యమైన నటుడిగా ఎదిగారు. బ్రహ్మానందం లేని సినిమా ఊహించుకోవడం కూడా ఒకప్పుడు కష్టంగా ఉండేది. చిన్న పిల్లల నుంచి ముసలి వారి వరకు ప్రతి ఒక్కరూ ఆయన కామెడీకి ఫ్యాన్సే.గిన్నిస్ రికార్డ్స్.ఒక నటుడిగా బ్రహ్మానందం సాధించిన విజయాలు సామాన్యమైనవి కావు. ఒకే భాషలో అత్యధిక సినిమాల్లో నటించిన నటుడిగా ఆయన గిన్నిస్ రికార్డును సొంతం చేసుకున్నారు. తెలుగు చిత్ర పరిశ్రమకు ఆయన అందించిన సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం 2009లో ఆయనను 'పద్మశ్రీ' పురస్కారంతో సత్కరించింది. ఐదు నంది అవార్డులు, ఆరు ఫిల్మ్ ఫేర్ అవార్డులతో పాటు ఎన్నో పురస్కారాలు ఆయనను వరించాయి. కేవలం హాస్యం మాత్రమే కాకుండా, గుండె బరువు ఎక్కించే ఎమోషనల్ పాత్రల్లో కూడా ఆయన తన నటనతో మెప్పించారు.మీమ్స్ రారాజు.ప్రస్తుత డిజిటల్ యుగంలో బ్రహ్మానందం క్రేజ్ మరో స్థాయికి చేరుకుంది. ఫేస్ బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్ ఏదైనా సరే.. ఒక ఎమోషన్‌ను వ్యక్తం చేయాలంటే బ్రహ్మానందం మీమ్ ఉండాల్సిందే. ఆయన చేసిన ప్రతి పాత్ర, ప్రతి ఎక్స్‌ప్రెషన్ ఈ రోజు మీమ్స్ రూపంలో మనల్ని నిత్యం పలకరిస్తూనే ఉన్నాయి. గూగుల్‌లో 'తెలుగు కామెడీ' అని వెతికితే వచ్చే మొదటి ఫోటో ఆయనదే కావడం విశేషం. ఎంతమంది కొత్త కమెడియన్లు వచ్చినా బ్రహ్మానందం స్థానం ఎప్పటికీ పదిలం.తగ్గని ఉత్సాహం.వయసు పెరుగుతున్నా బ్రహ్మానందం తనలోని ఉత్సాహాన్ని కోల్పోలేదు. కేవలం నటనకే పరిమితం కాకుండా అద్భుతమైన చిత్రలేఖనంతో కూడా ఆయన అందరినీ ఆశ్చర్యపరుస్తుంటారు. కరోనా సమయంలో ఆయన గీసిన పెన్సిల్ స్కెచ్‌లు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయ్యాయి. ఆధ్యాత్మిక చింతనతో పాటు పుస్తక పఠనంపై కూడా ఆయనకు మక్కువ ఎక్కువ. ఇటీవల వచ్చిన సినిమాల్లో కూడా తనదైన ముద్ర వేస్తూ నేటి తరం ప్రేక్షకులను కూడా అలరిస్తున్నారు. నవ్వడం ఒక భోగం, నవ్వించడం ఒక యోగం, నవ్వలేకపోవడం ఒక రోగం అని పెద్దలు చెబుతుంటారు. ఆ యోగాన్ని అందిపుచ్చుకుని కోట్లాది మందిని నవ్విస్తున్న బ్రహ్మానందానికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం మన బాధ్యత. ఆయన మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని, మరెన్నో పాత్రలతో మనల్ని అలరించాలని కోరుకుందాం.

## క్లింకారకు ప్రమోషన్ మీ అన్నయ్య వెయిటింగ్

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ మరోసారి తండ్రైన సంగతి తెలిసిందే. ఆయన భార్య ఉపాసన శనివారం పండంటి కవలలకు జన్మనిచ్చింది. రామ్ చరణ్, ఉపాసన దంపతులకు బాబు, పాప జన్మించారని.. తమ ఇంట్లో ఆనందం డబుల్ అయ్యిందంటూ మెగాస్టార్ చిరంజీవి ట్విట్టర్ వేదికగా ప్రకటించారు. దీంతో మెగా ఫ్యామిలీతోపాటు ఫ్?యన్స్ సైతం సంతోషంలో మునిగిపోయారు. చిరంజీవి, రామ్ చరణ్ దంపతులకు అభిమానులు, సినీప్రముఖులు విషెస్ తెలుపుతున్నారు. ఈ క్రమంలోనే హీరో రామ్ చరణ్ దంపతులకు మెగా కోడలు.. వరుణ్ తేజ్ సతీమణి లావణ్య త్రిపాఠి అభినందనులు తెలియజేశారు. ట్వీన్స్ కు జన్మనిచ్చిన ఉపాసనకు కంగ్రాట్స్ తెలిపారు."హాయ్ చిట్టి కవలలు.. ఈ ప్రపంచంలోకి మీకు స్వాగతం.. ఇప్పటికే మిమ్మల్నీ అందరూ ప్రేమిస్తున్నారు. క్లింకారకు ఇప్పుడు అఫీషియల్ గా అక్కగా ప్రమోషన్ వచ్చింది. మీతోపాటు పెరిగేందుకు.. అల్లరి చేసేందుకు మీ అన్నయ్య వాయువ్ ఎదురుచూస్తున్నాడు" అంటూ పోస్ట్ చేసింది. ప్రస్తుతం లావణ్య చేసిన పోస్ట్ నెట్టింట వైరలవుతుంది. లావణ్య త్రిపాఠి, హీరో వరుణ్ తేజ్ కొన్నాళ్లు ప్రేమలో ఉండి పెద్దల సమక్షంలో పెళ్లి చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ దంపతులకు గతేడాది బాబు జన్మించగా.. వాయువ్ అని నామకరణం చేశారు.మరోవైపు రామ్ చరణ్, ఉపాసన దంపతులకు చిరు పెద్ద కుమార్తె సుష్మిత కొణిదెల శుభాకాంక్షలు తెలిపారు. 2026 సంవత్సరం ప్రారంభం నుంచే తమ కుటుంబానికి ఆనందాన్ని తెచ్చిందని.. చరణ్, ఉపాసనలు తనను మరోసారి అత్తయ్యను చేశారని అన్నారు. ఈసారి తమ ఆనందం రెట్టింపుగా ఉందని సుష్మిత తెలిపారు.





## ఆ ఒక్క సినిమాలో చేసిన పాత్ర వల్లే సినిమాలకు దూరమయ్యా



టాలీవుడ్ నటి రాశి తన వృత్తి పట్ల అంకితభావాన్ని, అభిమానులతో తనకున్న అనుబంధంపై ఇటీవల ఇంటర్వ్యూలో కీలక విషయాలను పంచుకున్నారు. తన దృష్టిలో మేకప్ వేసుకున్న తర్వాత కెమెరా ముందు నిలబడినప్పుడు రాశి అనే వ్యక్తి కనపడకూడదు. కేవలం తాను పోషించే పాత్ర మాత్రమే కనిపించాలని ఆమె పేర్కొన్నారు. ఇది తన వృత్తికి తాను ఇచ్చే గౌరవమని, కళామతల్లిని పూజించడమే కళాకారులందరి లక్ష్యమని ఆమె తెలిపారు. తాను విలన్ పాత్ర పోషించినప్పుడు.. ఒక 40 ఏళ్ల అభిమానికి జ్వరం వచ్చిందని, ఇది తనకు ఆ తర్వాత తెలిసిందని ఆమె అన్నారు. తన వల్ల ఎవరైనా నవ్వాలి, సంతోషంగా ఉండాలి తప్ప, తన పాత్ర కారణంగా ఒక వ్యక్తి జ్వరంతో బాధపడటం తనను ఎంతగానో కలచివేసిందని రాశి వివరించారు. ఈ సంఘటన తర్వాత, విలన్ పాత్రలతో పాటు సినిమాల నుంచి పక్కకు తప్పుకోవాలని తాను నిర్ణయించుకున్నానని తెలిపింది.తనను కలవాలని ఆశించిన ఇద్దరు మహిళా అభిమానులతో జరిగిన మీటింగ్ గురించి ఆమె పంచుకున్నారు. డైరెక్షన్ డిపార్ట్‌మెంట్‌లోని ఒక స్నేహితుడు ఈ విషయాన్ని తనకు చెప్పాడని, తాను లంచ్‌కి వెళుతున్న ఒక చిన్న ఫంక్షన్‌కి వారిని రమ్మని చెప్పానని రాశి తెలిపారు. ఆ అభిమానులు కారులో రాగా, వారిలో 50 ఏళ్లు పైబడిన ఒక వృద్ధురాలు తనను చూడగానే వణికిపోయి, కన్నీళ్లు పెట్టుకుందని ఆమె వివరించారు. ఆ అభిమాని 'స్నేహితులు' సినిమా నుంచి తనను చూడాలని ఎదురుచూస్తున్న చెన్నైకి చెందిన గైనకాలజిస్ట్ అని రాశి అన్నారు. తన పట్ల అభిమానులకున్న ఈ ప్రేమను చూసి తాను కంగారుపడ్డానని, వారిని కూర్చోబెట్టి మంచి నీళ్లు ఇచ్చానని ఆమె తెలిపారు. ఆ అభిమాని ఆనందంతో ఫోటో తీయడానికి తెచ్చిన ఫోన్ సైతం వణుకుతూ పట్టుకుందని ఆమె పేర్కొన్నారు. ఆ అభిమాని ఒక శారీని బహుమతిగా తెచ్చారని, అభిమానులకు వృత్తి అడ్డు రాదని, వారి భావోద్వేగాలు నిజమైనవని ఈ ఘటనలు నిరూపించాయని రాశి అన్నారు.


Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,

Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com